అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 16-08-2024
సంపుటి : 10 | సంచిక : 178 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

ఎంపాక్స్ పంజా

అంతర్జాతీయ ఆరోగ్య ముప్పుగా ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

జెనీవా : ఎంపాక్స్‌ను ప్రజారోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి (పీహెచ్ఈఐసీ)గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) బుధవారం ప్రకటించింది. ఈ కేసులు ఎక్కువగా వున్న ఆఫ్రికా నుంచి ఇతర దేశాలకు ఈ వ్యాధి విస్తరించే అవకాశం వుందని హెచ్చరించింది. గతేడాది కన్నా ఈ ఏడాది ఎంపాక్స్ కేసులు ఎక్కువయ్యాయని, ఇప్పటికే 14వేలకు పైగా కేసులు నమోదు కాగా, 524మంది మరణించారని డబ్ల్యూహెచ్ఓ డేటా తెలిపింది.



అధిక వడ్డీలకు అప్పులు తేం భారాలేయం

తక్కువ వడ్డీకే రుణాలకు ప్రపంచ బ్యాంకు సానుకూలం

రాష్ట్ర ప్రయోజనాల కోసం పొరుగు రాష్ట్రాలు, కేంద్రంతో సఖ్యత

స్వేచ్ఛను పునరుద్ధరిస్తాం..ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం

చెప్పుడు మాటల్ని యువత వినొద్దు..భవిష్యత్తును చెడగొట్టుకోవద్దు :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తక్కువ వడ్డీకే రుణాలు పొందే విషయంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థకు పునర్జీవనం కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తేబోమనీ, రాష్ట్ర ప్రజలపై అధిక భారాలు మోపబోమని భరోసానిచ్చారు. రాష్ట్రంలో పదేండ్లుగా కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తొలి ప్రాధాన్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తమ ఏడో గ్యారంటీ అని మరోమారు నొక్కిచెప్పారు. ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నదనే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. సికింద్రాబాద్‌లోని సైనిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడ సైన్‌బుక్కులో సంతకం చేశారు. గోల్కొండ కోట నుంచి ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకున్నారు. నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాల్లో పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా ఎదగడానికి వేసిన బలమైన పునాదులు, ప్రాజెక్టుల నిర్మాణం వల్లనే మన దేశం నేడు మెరుగైన స్థితిలో ఉందని కొనియాడారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఆర్థిక విప్లవాన్ని తీసుకువచ్చి భారత దేశ ముఖచిత్రాన్నే మార్చేశారని ప్రశంసించారు.

సోనియమ్మ మాటిచ్చింది..నిలబెట్టుకున్నది..

ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ఇస్తామన్న హామీని సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని సీఎం చెప్పారు. మహాత్మా గాంధీ దృష్టిలో స్వాతంత్ర్యం అంటే రాజకీయ విమోచనమే కాదనీ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనం సాధించడమేనని గుర్తుచేశారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందినప్పుడే మనం సాధించిన స్వాతంత్ర్యానికి, మహనీయుల త్యాగాలకి అర్థం ఉంటుందనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో డిసెంబర్ 3,2023 నుంచి స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ప్రజలు పొందారని చెప్పారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా... 3లో

దేశానికి లౌకిక పౌరస్మృతి అవసరం

ఇప్పుడున్న మతతత్వ పౌరస్మృతి వివక్షను ప్రదర్శిస్తోంది

జమిలీ ఎన్నికలకు రాజకీయ సమాజం మద్దతివ్వాలి

అవినీతిపై యుద్ధం చేస్తున్నా

బంగ్లాదేశ్ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి

స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు వంటి వివాదాస్పద అంశాలను ప్రస్తావించారు. చాలాసార్లు పౌరస్మృతి గురించి సుప్రీంకోర్టు ప్రస్తావించిందని చెప్పిన మోడీ ప్రస్తుతం ఉన్న సివిల్ కోడ్ మతపరమైనదని, అది వివక్ష ప్రదర్శిస్తోందని చెప్పారు. దేశంలో విస్తృత చర్చ జరగడం ద్వారా మతం ఆధారంగా మన సమాజాన్ని చీల్చే సివిల్‌కోడ్‌ను వ్యతిరేకించాలని మోడీ చెప్పుకొచ్చారు. అయితే యూసీసీని 21వ లా కమిషన్ వ్యతిరేకించిందన్న వాస్తవాన్ని విస్మరించారు. తరచూ ఎన్నికలు వస్తే దేశంలో స్తబ్దత ఏర్పడుతుందని అంటూ జమిలి ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల రక్షణపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని, మన దేశంలో ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న దాష్టీకాలను మాత్రం ప్రస్తావించలేదు. మోడీ తన ప్రసంగంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గతంలో ప్రజలు తమ అవసరాల కోసం పాలకుల ముందు సాగిలపడాల్సి వచ్చేదని గుర్తు చేశారు. రాచరికపు కబంధ హస్తాల నుండి రాజకీయాలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యమని చెప్పారు. అవినీతిపై నిజాయితీతో పోరాటం చేస్తానని ప్రకటించారు.

ప్రతిపక్షనేత రాహుల్‌కు అవమానం

10లో..

ప్రొటోకాల్ ప్రకారం దక్కని చోటు

క్యాబినెట్‌మంత్రికి సమానమైన ర్యాంక్ ఉన్నా బేఖాతర్



రాష్ట్రంలో బీజేపీకి 8 సీట్లిస్తే..

2లో..

బడ్జెట్‌లో మనకిచ్చింది..గాడిద గుడ్డే :

వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





మత విభజనతో మళ్లీ చీకటి యుగం

అప్రమత్తంగా లేకుంటే అంధకారమే

ప్రకృతి విపత్తులపై కచ్చితమైన అంచనాకు బలమైన యంత్రాంగం అవసరం :కేరళ సీఎం విజయన్



తిరువనంతపురం : ప్రకృతి విపత్తులపై ఖచ్చితమైన అంచనాకు దేశంలో బలమైన యంత్రంగా అవసరమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. గురువారం ఇక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విజయన్ ప్రసంగిస్తూ ప్రకృత్తి విపత్తులను కచ్చితంగా అంచనా వేయడంలో దేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. శాస్త్రీయ పరిజ్ఞానం, ఆవిష్కరణల్లో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ మానవ జీవితాలు, ఆస్తులను రక్షించడంలో కీలకమైన ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా అంచనా వేయడానికి భారత్ కష్టపడుతుందని విజయన్ అన్నారు. 21వ శతాబ్దంలో కూడా ప్రకృతి విపత్తుల గురించి కచ్చితమైన హెచ్చరికలు అందించే పటిష్టమైన యంత్రాంగం దేశంలో లేదని పినరయి విజయన్ తెలిపారు. సాధారణ హెచ్చరికల కంటే కచ్చితమైన అంచనాలతో మాత్రమే విపత్తులను సమర్థవంతంగా నిరోధించవచ్చునని ప్రపంచ అనుభవం తెలిపిందని చెప్పారు. కొండచరియలు విరిపడ్డంతో వయనాడ్‌లో జరిగిన కనీవిని ఎరుగని విధ్వంసం నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే, మత విభజన అనే ఆయుధంతో దేశాన్ని మళ్లీ చీకటి యుగంలోకి దేశాన్ని నెట్టడానికి కొన్ని వర్గాలు ప్రయత్నం చేస్తున్నాయని విజయన్ విమర్శించారు. ఇలాంటి యత్నాలతో లౌకికవాదానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.'అక్షరాస్యత, విద్య, ఆరోగ్యం, తయారీ, పరిశ్రమలు వంటి రంగాల్లో రాణిస్తూ దేశం కొత్త యుగంలోకి మారుతున్న సమయంలోనూ కుల, మత విభజనతో దేశాన్ని తిరిగి చీకటి కాలంలోకి నెట్టడానికి వివిధ వర్గాలు ప్రయత్నిస్తు న్నాయి. వీటితో మన లౌకికవాదానికి ప్రమాదం, కాబట్టి జాగ్రత్తగా స్పందించాల్సిన అవసరం ...11లో

గాజాలో 40వేలు దాటిన మృతులు

లెక్కకు రాని మరణాలెన్నో



గాజా : గాజాలో గత పది మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య 40వేలు దాటిందని పాలస్తీనా ఆరోగ్య శాఖాధికారులు గురువారం వెల్లడించారు. గత 24గంటల్లో ఇజ్రాయిల్ మిలటరీ 40మంది పాలస్తీనియన్లను హతమార్చిందని, మరో 107మంది గాయపడ్డారని, దీనితో మృతుల సంఖ్య 40,005కి చేరిందని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్య 92,401కి చేరిందన్నారు. గతేడాది అక్టోబరు 7న మొదలైన ఈ మారణహోమంలో ఇంకా అనేకమంది బాధితులు శిధిలాల గుట్టల్లో చిక్కుకుపోయారని, అంబులెన్సులు, పౌర రక్షణ బలగాలు అక్కడకు వెళ్లే వీలు కూడా లేకుండా పోయిందని, అటువంటి మరణాల సంఖ్య లెక్కల్లోనే లేదని ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. గత ఐదున్నర మాసాల్లోనే మృతుల సంఖ్య 30వేల నుండి 40వేలకు పెరిగిందన్నారు. గత నెల రోజులుగా ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున ముమ్మర దాడులు కొనసాగిస్తోంది. ఆస్పత్రులపై వరుసగా దాడులు చేస్తూ వచ్చిన మిలటరీ తాజాగా ఇటీవలి వారాల్లో శరణార్థులు తలదాచుకున్న పాఠశాలలను లక్ష్యంగా చేసుకుంది. తీవ్రవాదులను నిర్మూలించి, తీవ్రవాద మౌలిక సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేసేవరకు తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ నయవంచన

రూ.లక్ష మాఫీకే రూ.17 వేల కోట్లు ఖర్చు

రూ.17,900 కోట్లతో రూ.2 లక్షల మాఫీ ఎలా సాధ్యం :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ దగా, నయవంచనకు పాల్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో రూ.లక్ష రుణమాఫీకే రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ రూ.17,900 కోట్లతోనే ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం రెట్టింపు అయినప్పుడు లబ్దిదారుల సంఖ్య పెరగాల్సిందిపోయి తగ్గడం కాంగ్రెస్ మోసపూరిత విధానానికి నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. ముమ్మాటికి రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపించారు. వరికి బోనస్ పథకంలానే.. రుణమాఫీ కూడా బోగస్ అని విమర్శించారు. చారాణ రుణమాఫీకి బారాణా ప్రచారమని తెలిపారు. డిసెంబర్ తొమ్మిదిన ఏకకాలంలో మొత్తం రుణం మాఫీ చేస్తామన్నారనీ, తీరా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటాక, కోటి ఆంక్షలు, శతకోటి షరతులతో లక్షలాది మంది రైతులను నిండా ముంచేశారని పేర్కొన్నారు. రుణమాఫీ తీరుతో 'కాంగ్రెస్ అంటేనే మొండిచెయ్యి'అని మరోసారి రుజువుచేశారని...11లో

స్కిల్ యూనివర్సిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ...11లో

కోల్‌కతాలో నిరసనల హోరు

ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో ఆగంతకుల విధ్వంసం

దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ప్రదర్శనలు

11లో..



కుండపోత

351 ప్రాంతాల్లో వర్షపాతం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల భారీ వర్షం

వచ్చే రెండ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

11లో..



ప్రజాస్వామ్యమా..నీవెక్కడ?



గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారాన్ని తీవ్రంగా చేపడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజుకు ముందు ఇంటింటా జాతీయ పతాకాన్ని రెపరెపలాడించాలని ఆయన దేశ పౌరులను కోరుతున్నారు. స్వాతంత్రోద్యమం గురించి నేటి తరానికి సరిగా తెలవకపోవడంతో వారిలో జాతీయతాభావాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రధాని చెబుతారు. స్వాతంత్రోద్యమం నుండి ఆవిర్భవించిన స్వేచ్ఛ, సోదరాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలకు జాతీయ పతాకం చిహ్నంగా నిలుస్తుంది. దేశభక్తి అనేది రాజ్యాంగ నైతికతలోనే ఇమిడి ఉంది. ఈ విలువలు లేనప్పుడు త్రివర్ణ పతాకానికి గుర్తింపే ఉండదు. వాటికి కట్టుబడకుండా జాతీయ పతాకంతో వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటే అవుతుంది. ఓ ఉద్దేశం కానీ, చట్టబద్ధత కానీ లేని రాజకీయ తమాషాగా నిలిచిపోతుంది.

స్వేచ్ఛ లేని సంబురాల వల్ల ప్రయోజనం ఏముంది?



న్యూఢిల్లీ : స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రతీక మన త్రివర్ణ పతాకం .. పౌరులకు అవసరమైన స్వేచ్ఛ ఇవ్వాలన్న కృతనిశ్చయం లేకుండా ఆ పతాకంపై ప్రేమ కురిపించడంలో అర్థమేముంది? జాతీయ జెండా అనేది ప్రభుత్వ అధికారానికి చిహ్నం కాదు.అది దేశానికి ప్రతీక. అది ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న అధికారాన్ని చూపుతుంది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలో, ప్రభుత్వమో కాదు. అది ప్రజల హక్కులు, స్వేచ్ఛకు సంబంధించింది. 77 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజల స్వేచ్ఛకు సంకెళ్లు పడలేదా? వాస్తవాలను హుందాగా గుర్తించనప్పుడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అర్థవంతం కావు. మరి వాస్తవాలను గుర్తించేందుకు మోడీ సిద్ధంగా ఉన్నారా? దేశభక్తి అనేది యాంత్రిక ప్రక్రియ కాదు. స్వేచ్ఛ అనేది పౌరులకు ప్రత్యేకమైనదని చెప్పడంలో సందేహమే లేదు. వేరే మతానికి చెందిన బాలికను ప్రేమించిన యువకుడు ఎందుకు భయపడాలి? కొన్ని సమూహాలపై లవ్ జిహాద్ ముద్ర వేసే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు? ఆహార అలవాట్ల ఆధారంగా తనపై దాడి చేస్తారని ఏ పౌరుడైనా ఎందుకు భయపడాలి? మనం ఏ దుస్తులు ధరించాలో ఎవరైనా ఎలా నిర్దేశించగలరు? ఏదైనా ధార్మిక కార్యక్రమానికి నాయకుడు హాజరు కాకపోతే అతనిపై హిందూ వ్యతిరేకి అని ఎలా ముద్ర వేస్తారు? ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడం, విమర్శించడం ...11లో



ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే

దుష్ప్రచారంతో హిందూ సమాజంలో భయాన్ని నింపారు

దేశంలో మైనారిటీలపై దాడులు జరిగితే ఆందోళన లేదా?

మోడీ హయాంలో ముస్లింలపై దాష్టీకాలు పెరిగాయి :

ఎండగట్టిన హ్యూమన్ రైట్స్ వాచ్

11లో..

ఎస్‌బిఐలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కోటిలోని లోకల్ హెడ్ ఆఫీసులో హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ జెండావిష్కరణ చేశారు. అనంతరం బ్యాంక్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఎంతో మంది త్యాగమూర్తులు తమ జీవితాలను అంకితం చేసి మనకు స్వాతంత్య్రం తెచ్చిపెట్టారన్నారు. ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమంలో ఎస్‌బిఐ కీలక పాత్ర పోశిస్తోందన్నారు.

తాము ఆర్థిక సేవలను మాత్రమే కాకుండా కోట్లాది మంది జీవితాల్లో సాధికారతను తీసుకువస్తున్నామని.. దేశ నిర్మాణంలో సామాజిక బాధ్యతలను నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎస్‌బిఐ రూ.61,077 కోట్ల నికర లాభాలను సాధించిందన్నారు. క్రితం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనూ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించిందన్నారు. ఈ వేడుకల్లో ఎస్‌బిఐ ఉన్నతాధికారులు ప్రకాష్ చంద్ర, రవి కుమార్ వర్మ, ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ రష్మి సిన్హా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. బ్యాంక్ జోనల్ ఆఫీసులో నిర్వహించిన ఈ వేడుకల్లో జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ జెండా ఆవిష్కరణ చేశారు. దేశానికి, ప్రజలకు సేవలందించడంలో సిబ్బంది అంకితభావంతో పని చేయాలని దారాసింగ్ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా, మాజీ అధికారులు జి రామక్రిష్ణన్, డి బాపన్న, ఆర్ గోవింద్, డిఎస్ రాజేంద్ర కుమార్, ఎస్ లక్ష్మన్ రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గోళ్ల ఝాన్సీ అంత్యక్రియలు

- నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్ నివాళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కమ్యూనిస్టు నాయకులు, ప్రజాశక్తి మాజీ జనరల్ మేనేజర్ గోళ్ల రాధాకృష్ణమూర్తి (జీఆర్‌కె) సతీమణి గోళ్ల ఝాన్సీ (91) అంత్యక్రియలు గురువారం హైదరాబాద్‌లోని పంజాగుట్ట శ్మశాన వాటికలో ముగిశాయి. సోమాజీగూడలో ఉండే వారి కుమారుడు భాస్కర్ ఇంటి వద్ద ఆమె భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్, జనరల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, ప్రజాశక్తి సీజీఎం ఎం అచ్యుతరావు తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. మంగళవారం ఆమె మరణించిన సంగతి తెలిసిందే.

తెలంగాణ మహిళలపై కేటీఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- నీ సంస్కారం ఇదేనా? అంటూ మంత్రి సీతక్క ఫైర్
- క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. మహిళల పట్ల మీ సంస్కారం ఇదేనా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే బస్సుల్లో మహిళలు కుట్లు, అల్లికలే కాదు, బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చు అని కేటీఆర్.. మహిళల పట్ల అత్యంత దారుణంగా మాట్లాడారంటూ మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఈ విషయమై విలేకరులతో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళల పట్ల మీ గౌరవం, మీ తండ్రి మీకు నేర్పిన పాఠం ఇదేనా అని ప్రశ్నించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి పథకాల ఆలోచన మీకు రానందుకు సిగ్గుపడాల్సింది పోయి.. మహిళలను నిందించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త ఆలోచనలతో తమ ప్రభుత్వం చేస్తుంటే తమపై తప్పుడు ప్రచారం చేస్తూ, ఆర్టీసీలో ప్రయాణాలు చేసేవాళ్లు తప్పుడు పనులు చేస్తున్నారన్నట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దారుణమన్నారు. శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృథా చేయకుండా ఏదో పనిచేసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. పదేండ్లుగా హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది కాబట్టే ఇలాంటి దారుణమైన వ్యాఖ్యలు చేశారని అన్నారు. వెంటనే తెలంగాణ మహిళా లోకానికి కేటీఆర్, బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు.

మాది ప్రజలు మెచ్చే పాలన : జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పాలన ప్రజలు మెచ్చే విధంగా ఉందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ప్రశంసించారు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలను సవరిస్తామనీ, అందుకు కారకులైన వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు. ప్రజాపాలన కొనసాగుతుంటే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో.. బీజేపీకి 8 సీట్లిస్తే.. బడ్జెట్‌లో మనకిచ్చింది గాడిద గుడ్డే

- తెలంగాణలో ఆ పార్టీకి జాగాలేదు.. బీఆర్ఎస్ బతుకు బస్టాండే..!

- ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేశాం..
- హరీశ్‌రావ్.. రాజీనామా చేయ్.. లేదంటే ముక్కునేలకు రాయ్
- 2026 ఆగస్టు 15 నాటికి 'సీతారామ ఎత్తిపోతల పథకం' పూర్తి : వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఎనిమిది సీట్లు ఇస్తే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఆ పార్టీకి జాగా లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా ఇచ్చినా అయ్యా కొడుకులు (కేసీఆర్, కేటీఆర్), బావ బామ్మర్దులకు (హరీశ్‌రావు, కేటీఆర్) బుద్ధి రాలేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, హరీశ్‌రావు రాజీనామా చేయాలని, లేదంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాయ్ అని సవాల్ విసిరారు. రెండేండ్లలో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు వేల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. రూ.2లక్షల పంట రుణమాఫీ సందర్భంగా వైరాలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకం, నిరుద్యోగ యువతకు 30వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించామన్నారు.

సోనియమ్మ, రాహుల్‌గాంధీల మాట నిలుపుతున్నాం...

కాంగ్రెస్ పోరాట ఫలితంగానే ఈరోజు స్వేచ్ఛావాయువులు పీల్చుతున్నామని సీఎం చెప్పారు. వరంగల్ గడ్డమీదుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది నెలల్లోనే రూ.2లక్షల రుణమాఫీ కింద 45 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థులు బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చామని, అన్నట్టుగానే ఇక్కడి నుంచే రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎంతమంది అడ్డుపడ్డా, కాళ్లల్లో కట్టెబెట్టాలని చూసినా ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క పట్టు వదలని విక్రమార్కునిలా జులై 18 నుంచి ఆగస్టు 15 మధ్య కేవలం 27 రోజుల వ్యవధిలో ఈ పని పూర్తి చేశారని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ మాట నిలుపుతూ ఆరు గ్యారంటీలను అమలు చేసే పూచీ తనదన్నారు. ఇప్పటికే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఏడాదిలోపు 65 లక్షల పోస్టులు భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు.

హరీశ్‌రావు రాజీనామా చేయ్..!

"ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానన్నావ్.. ఇక మీదట పోటీ చేయనన్న హరీశ్‌రావు రాజీనామా చేయ్.." అని ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. మామలాగా సిగ్గులేనోడివైతే ఏట్లె దూకి చావ్.. లేదంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కునేలకు రాయమన్నారు. రాజీనామా చేస్తే సిద్దిపేటలో ఎట్ల గెలుస్తావో చూస్తామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బావబామ్మర్దులకు ఏమీ తెలియలేదని, ఆనాడు మిర్చి రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్‌దని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించినట్టుగానే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పునఃప్రారంభిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు.

కృష్ణా రాకపోతే గోదావరి జలాల కోసం ప్రయత్నం

కృష్ణా నది నుంచి సాగర్‌కు నీరు రాకపోతే గోదావరి జలాల ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ప్రయత్నంతోనే సీతారామ ఎత్తిపోతల పథకం చేపట్టామన్నారు. రూ.8వేల కోట్లు ఖర్చుపెట్టి బీఆర్ఎస్ ఈ పథకాన్ని పూర్తి చేయలేకపోయిందని తెలిపారు. 2026 ఆగస్టు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. మున్నేరు నదిపై గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరు వృథాగా పోతున్న దృష్ట్యా సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు 15 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో కొరవి వీరభద్రుని పేరుతో రిజర్వాయర్ నిర్మించే అంశమై పరిశీలిస్తున్నామన్నారు. దీని ద్వారా పాలేరు, వైరా, డోర్నకల్ నియోజకవర్గాలకు నీళ్లందుతాయని తెలిపారు.

సీతారామపై చర్చిద్దామా..?: ఉపముఖ్యమంత్రి భట్టి సవాల్

సీతారామ ప్రాజెక్టుపై కేసీఆర్, హరీశ్‌రావు చర్చకు సిద్ధమా? అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్ విసిరారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఇందిరా, రాజీవ్‌సాగర్ పేర్లతో ఈ ప్రాజెక్టుకు బీజం పడిందన్నారు. అప్పట్లోనే ఈ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్ల వరకు ఖర్చు చేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టు పేరు మార్చి రూ.23వేల కోట్లు కేటాయించి.. రూ.8వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటరీ, మెయిన్ కెనాల్స్ తీయలేదని, సుమారు రూ.22 వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా నీళ్లను ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మీ మానసపుత్రికలైన ప్రాజెక్టులు అవినీతిమయమని, తమవి నీళ్లిచ్చే ప్రాజెక్టులని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఈ సభలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఎమ్మెల్యేలు రాగమయి, జారే ఆదినారాయణ, రామచంద్రనాయక్, పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, చేనేత, హస్తకళల చైర్మెన్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బతుకు బస్టాండేనని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు గుండుసున్నా చుట్టారని, 17 చోట్ల డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోనూ బీఆర్ఎస్‌కు గుండుసున్నానేనని అన్నారు. బీజేపీని బొందపెట్టేది సమస్య కాదని, బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో విసిరేసే బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం రూ.2 లక్షల రుణమాఫీ చెక్కును ఆవిష్కరించి, బ్యాంకు ఖాతాల్లో నిధుల జమకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

ప్రాజెక్టుల పేరుతో ఆర్థిక విధ్వంసం

- దోపిడీ బయటపడుతుందనే డీపీఆర్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం వెల్లడించలేదు
- డీపీఆర్‌లు ఇవ్వకపోవడం వల్లే కేంద్రం ప్రాజెక్టులకు అనుమతివ్వలేదు..
- రాజీవ్, ఇందిరాసాగర్ ఎలా మారాయి.. అంచనాలు ఎలా పెరిగాయి?
- చిల్లర మాటలు మాట్లాడే కేసీఆర్, హరీశ్‌రావును పట్టించుకోం..
- సీతారామ ఎత్తిపోతల పథకం పంప్-2 ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- పంప్ హౌస్ ఫేస్ 1, 3లను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ములకలపల్లి/ అశ్వాపురం

ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ కుటుంబం ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంపుహౌస్-2ను సీఎం రేవంత్‌రెడ్డి, అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు సమీపంలో నిర్మించిన పంప్ హౌస్ ఫేస్ 1ను మంత్రి కోమటిరెడ్డి, పంపు హౌస్ 3ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం ప్రారంభించారు. అనంతరం పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి నీళ్లు వదిలారు. కాలువలో ఉరకలేస్తున్న గోదారికి పూజలు నిర్వహించారు. అనంతరం పూసుగూడెర్ల సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్-2 వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పదేండ్ల పాటు సాగునీటి ప్రాజెక్టులపై రూ.1.81 లక్షలు ఖర్చు చేసి ఇప్పుడు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు దీక్షలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీశ్‌రావు బోగస్ మాటలు చెబుతున్నారన్నారు. ప్రాజెక్టుల రీ డిజైనింగ్ పేరుతో రూ.వేల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. రాజీవ్, ఇందిరాసాగర్‌లు సీతారామ ప్రాజెక్టుగా ఎలా మారి, అంచనాలు పెరిగాయని ప్రశ్నించారు. సంపాదనే తప్ప సాగునీళ్లివ్వాలనే ఆలోచన కేసీఆర్, హరీశ్‌కు ఏనాడూ లేదన్నారు. సాగునీటి విషయంలో కేసీఆర్ అసమర్థతను ప్రధాని మోడీకి వివరించామని తెలిపారు. డీపీఆర్ (డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు)లు ఇవ్వకపోవడం వల్లనే కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అనుమతి నిరాకరించినట్టు చెప్పారు. దోపిడీ బయటపడుతుందనే కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లపాటు డీపీఆర్‌లు ఇవ్వలేదన్నారు. కృష్ణా జలాలు రాకపోయినా గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయొచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పబట్టే సీతారామ పనులు చేపట్టామన్నారు.

రూ.4వేల కోట్లతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌సాగర్‌ను చేపట్టిందని తెలిపారు. ముంపు మండలాలు ఏడు ఆంధ్రాకు పోవడంతో ఇందిరాసాగర్ కూడా ఆ రాష్ట్రానికి బదలాయించబడిందన్నారు. సీతారామ ప్రాజెక్టులోని 90శాతం పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందంటున్న హరీశ్‌రావు ఇందుకోసం ఎంత ఖర్చు చేశారో కూడా చెప్పాలని ప్రశ్నించారు. రూ.1500 కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును రూ.18వేల కోట్లకు పెంచారని, ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు ఖర్చు చేసి 90శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. నాటి ప్రభుత్వం క్రమపద్ధతిలో పనులు పూర్తి చేయలేదన్నారు. పంపులు, మోటార్లు తెప్పించి కమీషన్లు మెక్కారని ఆరోపించారు. నాలుగేండ్లుగా మోటార్లు ఇక్కడే పడి ఉన్నాయన్నారు. సమీక్ష చేసి, కరెంట్ కనెక్షన్ ఇప్పించి మోటార్లు ఆన్ చేశామన్నారు. ఆరు నెలలు కష్టపడి పంపులు పనిచేసేలా కృషి చేశామన్నారు.

మా శ్రమను తక్కువ చేసేందుకే హరీశ్‌రావు స్వార్థపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతి రెండువారాలకు ఒకసారి రివ్యూ చేసి ప్రాజెక్టు నిర్మాణంలో శ్రద్ధ చూపారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల శాఖలో 273 మంది ఏఈలకు పదోన్నతి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర నీటిపారుదల,ఆయకట్టు అభివృద్ధి శాఖలో 273 అసిస్టెంట్ ఇంజినీర్ల(ఏఈ)కు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఏఈఈ)లుగా పదోన్నతి కల్పిస్తూ సర్కారు ఆదేశాలు ఇచ్చింది.

ఈమేరకు ఆ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఆరేండ్ల సర్వీసు పూర్తయిన ఏఈలకు కోర్టు ఆదేశాల మేరకు పదోన్నతి కల్పించారు. కోర్టు తుదితీర్పు వచ్చేవరకు ఈ పదోన్నతులు అమల్లో ఉంటాయి. తీర్పు భిన్నంగా వస్తే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పదోన్నతులను రద్దు చేస్తామని ఈఎన్సీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) నేతల అరెస్టు

- సీతారామ నీరు భద్రాద్రి జిల్లాకూ ఇవ్వాలని డిమాండ్
- ఇక్కడి నుంచి నీరు తీసుకెళ్తూ విస్మరించడంపై నిరసన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీతారామ ఎత్తిపోతల పథకం సాగునీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇచ్చిన తర్వాతే మిగిలిన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) నేతలు గురువారం నిరసన తెలిపారు. ములకలపల్లి మండలం పూసుగూడెం పంపుహౌస్ వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎదుట నిరసన తెలపడంతో సీపీఐ(ఎం) నేతలతో పాటు తెలంగాణ రైతుసంఘం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, న్యూడెమోక్రసీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

జూలూరుపాడు మండలం నుంచి గోదావరి నీరు తరలిస్తూ ఇక్కడి రైతాంగాన్ని విస్మరించడంపై ఆ మండల రైతులు సైతం నిరసన తెలిపారు. మండలంలో భూ నిర్వాసిత రైతులకు కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని పాల్వంచ, జూలూరుపాడు తదితర పోలీసుస్టేషన్‌లకు తరలించారు.

అరెస్టయిన వారిలో తెలంగాణ రైతుసంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ప్రగతిశీల రైతుసంఘం నాయకులు రాంబాబు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావు, కిశోర్, యాసా నరేశ్, జగదీశ్, కనకరత్నం తదితరులు ఉన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి మంత్రులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నల్లగొండలోని పరేడ్‌గ్రౌండ్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



భువనగిరిలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



ఖమ్మం పరేడ్ గ్రౌండ్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ...వాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సంగారెడ్డి పోలీస్ మైదానంలో మంత్రి దామోదర్ రాజనర్సింహులు



మహబూబ్ నగర్‌లో ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి



హన్మకొండ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో దేవాదాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ



ములుగు జిల్లా కేంద్రం తంగేడు మైదానంలో మంత్రి సీతక్క



కరీంనగర్ జిల్లా కేంద్రం పోలీసు కవాతు మైదానంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



మానేర్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

మత్స్యకారుల సంబరాలు

నవతెలంగాణ-వేములవాడ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మత్స్యకారులు వినూత్నంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి గ్రామ మత్స్య కారులు సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి (మిడ్ మానేర్) జలాశయంలో పాత అనుపురం గ్రామం వద్ద నీటిలో జెండాను ఎగురవేశారు. అక్కడే జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆ వీడియోను సోషల్ మీడియా లో పోస్ట్ చేయగా.. వైరల్ అవుతోంది.





బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



అరణ్య భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్

అది దేశభక్తి గురించి చెప్పటం విడ్డూరం

గద్దెమీదున్నది స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం లేని పార్టీ

- పంద్రాగస్టు వేడుకల్లో నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్
- నాటి స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం : బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి
- జాతీయ పతాకాన్ని ఎగరేసిన సీజీఎం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ స్వాతంత్ర్యోద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ ఇప్పుడు మూడోసారి గద్దెనెక్కి కూర్చున్నదని నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ వ్యాఖ్యానించారు. అలాంటి పార్టీ దేశభక్తి గురించి చెప్పటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సీజీఎం పి.ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుధాభాస్కర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యోద్యమ కాలంలో బ్రిటీష్ దొరలకు సాగిలబడిన ఆర్‌ఎస్‌ఎస్ వారసులు ఇప్పుడు... 'హర్ ఘర్ తిరంగా జెండా...' అంటూ దేశ ప్రజలకు పిలుపునిస్తున్నారని విమర్శించారు. చరిత్రను వక్రీకరించటం వారికే చెల్లుతుందని దుయ్యబట్టారు. జాతీయ జెండా అయిన త్రివర్ణ పతాకాన్ని సైతం మార్చాలన్న ఆలోచన కూడా వారికుందని అన్నారు. ఇలాంటి అంశాలన్నింటినీ మేధావులు, అభ్యుదయవాదులు నిశితంగా పరిశీలించాలని కోరారు. తద్వారా ప్రజల దైనిందిన జీవిత సమస్యలనుంచి దృష్టిమరల్చే పాలకుల ఎత్తుగడలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఆనందాచారి మాట్లాడుతూ... ప్రజలను రకరకాల భ్రమలకు గురి చేసి, అనేక మాయోపాయాలతో బీజేపీ మూడోసారి అధికారం లోకి వచ్చిందని చెప్పారు. అయితే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు దాన్ని తిరస్కరించారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతున్న ప్రస్తుత తరుణంలో నాటి స్వాతంత్ర్య స్ఫూర్తితో వాటిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నవతెలంగాణ మేనేజర్లు, బోర్డు సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిఖార్సైన ప్రజల పత్రిక

'నవతెలంగాణ'ను సందర్శించిన సీఎం సీపీఆర్వో అయోధ్యరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య ప్రజాసంబంధాల అధికారి (సీపీఆర్వో) బోరెడ్డి అయోధ్యరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు, జర్నలిస్టులు 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ, రాజకీయ, సమాకాలీన అంశాలపై చర్చించారు. పత్రికారంగంలో వస్తున్న మార్పులను అందరితో పరస్పరం పంచుకున్నారు. నవతెలంగాణ నిఖార్సయిన ప్రజల పత్రిక అని వ్యాఖ్యానించారు. అయోధ్యరెడ్డి ప్రభుత్వ ప్రాధమ్యాలను వివరించారు. రుణమాఫీతోపాటు ఇతర సర్కారు పథకాలు, సీఎం రేవంత్‌రెడ్డి విజన్‌పై కీలకంగా మాట్లాడారు. ప్రభుత్వ గ్యారంటీలు అన్నీ దశలవారీగా అమలవుతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యాలయంలోని అన్ని సెక్షన్లను కలియతిరిగారు. ఇందులో పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ పి. ప్రభాకర్, ఫీచర్స్ ఎడిటర్ కె.ఆనందాచారి, జనరల్ మేనేజర్లు ఎం. వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు జి.వేణు మాధవరావు, కెఎన్ హరి, బి.బసవపున్నయ్య, ఎస్‌కె సలీమ, మోహనకృష్ణ, బ్యూరో చీఫ్ బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. అయోధ్యరెడ్డిని శాలువా, బొకేతో వారు సన్మానించారు.

బీజేపీ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- మఖ్దూంభవన్‌లో జాతీయ జెండావిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. దాన్ని రూపుమాపేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను సమీక్షిస్తామంటూ ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నారని గుర్తు చేశారు. దాని ద్వారా న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్‌లో ప్రభుత్వ జోక్యం ఉండేలా మార్పులు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఫలితంగా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రమాదం వస్తే ఏమౌతుందనే విషయాన్ని పొరుగున బంగ్లాదేశ్‌ను చూశామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాలను లెక్క చేయకుండా ఏక పక్షంగా పరిపాలన జరిగిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర లేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదనీ, అనేక మంది పోరాటయోధులను కోల్పోయిందని వివరించారు.

ప్రజల బతుకులు మారడం లేదు : చాడ

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల బతుకులు మారడం లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఆ ఫలాలు ప్రజలకు అందలేదన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపడుతున్న పాలకులు రాజ్యాంగ విలువలను పాతరేస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయనీ, ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని, రాజద్రోహం కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను, సమైక్యతను, రాజ్యాంగాన్ని, కులాలు, మతాలకు అతీతంగా ఉన్న లౌకిక వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, పశ్య పద్మ, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, కలకొండ కాంతయ్య, పల్లె నరసింహ, కె శ్రీనివాస్, కన్నం లక్ష్మీనారాయణ, ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీలకు అప్పులు తేం.. భారాలేయం



(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించుకున్నామనీ, రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చుకున్నామని తెలిపారు.

ఆర్థిక అవరోధాలున్నా 'అభయహస్తం' మాట తప్పం

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చేనాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమైందని సీఎం చెప్పారు. పదేండ్లలో రాష్ట్ర అప్పు రూ.75,577 కోట్ల నుంచి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరిందనీ, దీనిపై అసెంబ్లీలో శ్వేతపత్రం కూడా విడుదల చేశామని సీఎం గుర్తుచేశారు. రాష్ట్ర అప్పులను రీ స్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నామని చెప్పారు. ఆర్థిక అవరోధాలున్నా అభయహస్తం హామీలన్నింటినీ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే ఆరింటిలో రెండు గ్యారెంటీలను ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.2,619 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో మరో 163 చికిత్సలను చేర్చామని చెప్పారు. వైద్యచికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని గుర్తుచేశారు. అవయవ మార్పిడి సహా ఆధునిక చికిత్సలను దాని పరిధిలోకి తీసుకొచ్చామని చెప్పారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వాస్పత్రులను ఆధునీకరించి, విస్తృత వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. త్వరలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు గల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీ చేసే విధానాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు రూ.500కే సబ్సిడీ కింద 85 లక్షల 17 వేల 407 సిలిండర్లకు గాను 242 కోట్ల రూపాయలు చెల్లించి లబ్దిదారులకు మేలు చేశామని చెప్పారు. అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లులు తగ్గించామనీ, ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని వివరించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4,50,000 ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మరోమారు చెప్పారు.

అన్నదాతలను రుణ విముక్తులను చేస్తాం.. త్వరలోనే రైతు భరోసా ప్రారంభిస్తాం

తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికే తొలి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం మరోమారు స్పష్టం చేశారు. అందులో భాగంగానే బడ్జెట్‌లో రూ.72,659 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. వానాకాలం పటలకు 11.85 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేశామనీ, మరో 10.65 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు రంధ్రాన్వేషణ చేయడాన్ని తప్పుబట్టారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా ఇబ్బందులొచ్చి మాఫీ కాని రైతులకు న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రూ.31 వేల కోట్లు వెచ్చించి అన్నదాతలకు రుణ విముక్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన రైతులకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అయితే, గత ప్రభుత్వం అనర్హులకు, సాగులో లేని భూమి యజమానులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కూడా లబ్ది చేసిందని విమర్శించారు. రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలను తమ ప్రభుత్వం రూపొందిస్తోందనీ, త్వరలో ఆ పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ.500 రూపాయల బోనస్ ఇస్తున్నామనీ, 33 రకాల వరిధాన్యాలను గుర్తించామని తెలిపారు. ఫసల్‌బీమా యోజన పథకంలో చేరుతామన్నారు.

ధరణి సమస్యలకు పరిష్కారం...

రైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందని సీఎం చెప్పారు. దానివల్ల రైతులకు ఎంతో నష్టం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త సమగ్ర చట్టం తీసుకు రావాలని భావిస్తున్నామని చెప్పారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

సమాజాన్ని పట్టిపీడిస్తున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారి పట్ల సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాట వినపడకూడదని, కనపడకూడదని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామనీ, డ్రగ్స్ నియంత్రణ, నివారణకు జీరో టాలరెన్స్ పద్ధతిని అనుసరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ మాదక ద్రవ్య నిరోధక సంస్థ (టీ-న్యాబ్)ను బలోపేతం చేశామన్నారు. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సత్వర సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా 1930 నెంబర్‌తో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు.

ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణ

తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా, తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటేందుకు కృషి చేస్తున్నామని సీఎం చెప్పారు. అమెరికా పర్యటనలో తాను, శ్రీధర్‌బాబు అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యామనీ, తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించామని తెలిపారు. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశామన్నారు. బేగరి కంచె వద్ద శంకుస్థాపన చేసుకున్న ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ, తదితర ఆలోచనలను వారితో పంచుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.40 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో 19 అగ్రశ్రేణి కంపెనీలతో రూ.31,532 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని వివరించారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు భవిష్యత్‌లో తెలంగాణ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ విస్తరించిన పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించామనీ, దాని పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులు కబ్జాలకు గురికాకుండా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పని చేస్తుందని వివరించారు. సర్కారు ఆస్తుల పరిరక్షణతోపాటు విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సేవలను కూడా అందించే బాధ్యత హైడ్రాపై పెట్టామన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామన్నారు. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్‌లో చేయాలని సంకల్పించి ముందుకెళుతున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామనీ, 65 ప్రభుత్వ ఐటీఐలను టాటా సంస్థ సహకారంతో నైపుణ్య కేంద్రాలుగా మారుస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని మరోమారు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక మార్పు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ యూనివర్సిటీకి మహింద్రా గ్రూప్ అధినేత ఆనంద్ మహీంద్రాను చైర్మెన్‌గా నియమించామని తెలిపారు.

జీవితాలను బలి చేసుకోవద్దు..పెద్దన్నలా అండగా ఉంటా..

చెప్పుడు మాటలు విని జీవితాలను బలి చేసుకోవద్దనీ, భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని తెలంగాణ యువతకు సీఎం హితబోధ చేశారు. ఇప్పటికే పదేండ్లుగా ఎంతో విలువైన సమయాన్ని నష్టపోయిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో ఉద్యోగ నియామక వయోపరిమితిని కూడా 44 ఏండ్ల నుంచి 46 ఏండ్లకు పెంచామని చెప్పారు. రాష్ట్రంలోని యువతకు పెద్దన్నగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 30 వేలమందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి గ్రూప్-1 నిర్వహించామనీ, గ్రూప్స్ నియామకాలకు సంబంధించిన చిక్కుముళ్లను పరిష్కరించామని వివరించారు. డీఎస్సీని విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేశామన్నారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన తెలంగాణ యువతకు లక్ష రూపాయల వంతున ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించామని ప్రకటించారు.

ఇందిరా జీవిత బీమా పథకం అమలు

ఇందిరా జీవిత బీమా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తున్నామనీ, స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు 10 లక్షల ప్రమాద జీవిత బీమా వర్తింపజేస్తున్నామని సీఎం వివరించారు. వారిని వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇందిరా మహిళా శక్తి పథకానికి రూపకల్పన చేశామన్నారు. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం ద్వారా మహిళలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రుణబీమా పథకం కింద సభ్యురాలు ఎవరైనా మరణించినప్పుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు మాఫీచేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

విభజన సమస్యలు పరిష్కారం దిశగా..

రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆస్తుల విభజనకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు గత దశాబ్దకాలంగా ఏవిధమైన ప్రయత్నాలూ జరగక పోవడం పట్ల సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా లెక్కలు కూడా తేలాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమనీ, ఈ నేపథ్యంలోనే ఇరుగుపొరుగు రాష్ట్రాలతో, కేంద్రంతో స్నేహపూర్వకంగా, సఖ్యతతో ఉంటామని చెప్పారు. ఏపీ సీఎం జరిపిన చర్చలు త్వరలో సానుకూల ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

స్వాతంత్ర్యం ఒక పక్షి వంటిది. ఎగరగలిగితేనే స్వేచ్ఛ లేకపోతే బానిసత్వమే -మహాత్మాగాంధీ


శుక్రవారం 16 ఆగస్టు 2024
www.navatelangana.com

సంపాదకీయం

వెనెజులా ప్రభుత్వ కూల్చివేత కుట్ర!

గత నెలలో జరిగిన వెనెజులా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నికల నిపుణుల పేరుతో ఇచ్చిన నివేదికను మదురో సర్కార్ తిరస్కరించింది. అమెరికా కనుసన్నల్లో తమ ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చేసిన కుట్రగా విదేశాంగశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. తమ ఎన్నికల కమిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినట్లు విమర్శించింది. ఐరాస బృందం పర్యటన సమయంలో నివేదిక ఎలా తయారు చేయాలి, దానిలో ఏం రాయాలో కూడా అమెరికా అధికారులతో నిరంతరం సంప్రదించినట్లు స్పష్టం చేసింది. మదురో మీద పోటీ చేసి గెలిచినట్లు ప్రకటించుకున్న ఎడ్మండ్ గోన్‌సాలెజ్‌ను దేశ అధ్యక్షుడిగా గుర్తించినట్లు అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఉన్నాయి. అమెరికా ఆదీనంలో నడిచే దేశాలు అది పాడిన పాటనే పాడుతున్నాయి. పాడిందే పాడరా అన్నట్టుగా వెనెజులాలో మానవ హక్కులు లేవన్నది వాటిలో ఒకటి. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ ముందు హాజరై తమ ప్రకటనలను నమోదు చేయ టంతో పాటు తమ దగ్గర ఉన్న రికార్డుల్ని అందజేశారు. కేవలం ఒక్క గోన్‌సాలెజ్ మాత్రమే సుప్రీంకోర్టు ఆదేశా లను ఖాతరు చేయ కుండా తన ఆరోపణ లను రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలను సమర్పించటంలో విఫలమయ్యాడు.

> దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా, ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం, తరువాత ఫలితాలు భిన్నంగా రావడంతో అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.



మంగళవారం నాడు ప్రారంభమైన వెనెజులా పార్లమెంటు సమావేశాల్లో ఫాసిస్టు వ్యతిరేక జాతీయ కమిషన్ ఏర్పాటుతో పాటు సైబర్ ఫాసిజం గురించి కూడా చర్చించనుంది. సామాజిక సంస్థల నెట్‌వర్క్ పేరుతో ఉన్నవారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కుట్రలు పన్నుతున్నారు. వీటి నియంత్రణ గురించి కూడా పార్లమెంటు చట్టాలను రూపొందించేందుకు తలపెట్టింది. ఈ నెలాఖరులో ప్రభుత్వ కూల్చివేత కుట్రలో భాగంగా హింసాత్మక ఘటనలను సృష్టించేందుకు విదేశీ సంస్థలతో కలసి దేశంలోని మిత వాద శక్తులు కుట్ర పన్నినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆ కుట్రలో భాగస్వాములైన వారిని పట్టుకునేందుకు దేశమంతటా గాలింపు చర్యలను చేపట్టింది. స్వచ్ఛంద సంస్థల ముసుగులో ఉన్నవారిని అదుపు చేసేందుకు కూడా పార్లమెంటులో చట్టసవరణకు సిద్ధమైంది. దేశంలో తలెత్తిన పరిస్థితి కారణంగా గతంలో పార్లమెంటు సమావేశాలకు ప్రకటించిన విరామాన్ని కూడా రద్దు చేసి అనేక చట్టాలను ఆమోదించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా, ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం, తరువాత ఫలితాలు భిన్నంగా రావడంతో అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.

జనం ఎక్కడికక్కడ జాగరూకులై ప్రభుత్వ వ్యతిరేకులు పన్నుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని మదురో కోరాడు. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు ఒక సాధనంగా ఉన్న 'ఎక్స్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, వాట్సాప్ సేవల నుంచి వైదొల గాలని దేశ పౌరులను కోరాడు. సైబర్ ఫాసిస్టు శక్తులు జూలై 28 నుంచి కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు 25 సంస్థల కార్యకలాపాలను దెబ్బతీసే దాడులు జరిపాయని, అనేక సేవలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వం ప్రకటించింది.

అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షల కారణంగా ఎగుమతి చేసేందుకు పెద్ద మొత్తంలో చమురు నిల్వలు ఉన్నప్పటికీ వెనెజులా వాటిని విక్రయించలేకపోతున్నది. దీంతో ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులను ఆదుకొనేందుకు సంక్షేమ చర్యలతో ముందుకు పోతున్నది. అన్ని విధాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే అభిప్రాయాన్ని జనంలో కలిగించేందుకు అమెరికా చేస్తున్న కుట్రలను మదురో ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నాడు. ఇప్పుడు కూడా అన్ని అవాంతరాలను ఎదుర్కొంటారని భావిస్తున్నారు.

పెట్టుబడులు

ఇద్దరు మిత్రులు ఒక వ్యాపారాన్ని ప్రారంభిద్దామనుకున్నారు. అయితే అందులో ఒకరు ధనవంతుడు, కాగా ఇంకో మిత్రుడు పెద్దగా లేనివాడు. అయితే తెలివిమంతుడు. అందుకే 'నీ డబ్బే నువ్వు పెట్టుబడిగా పెట్టు, నా తెలివి, నా శ్రమ నేను పెట్టుబడిగా పెడతాను మన వ్యాపారానికి' అనడంతో ఇద్దరూ వ్యాపారం మొదలు పెట్టారు. కొన్ని సంవత్సరాలు గడిచేసరికి వ్యాపారం బాగా జరిగి ఇద్దరూ బాగా సంపాదించారు. అయినా కలిసే వ్యాపారం చేస్తున్నారు. మీరు పెట్టింది డబ్బు, శ్రమ కాదు, మీ స్నేహమే మిమ్మల్ని ఉన్నతంగా చేసిందని దగ్గరి మిత్రులు అన్నారు. ఇంతవరకూ కథ బాగుంది కాని ఇద్దరి మధ్య అంటే డబ్బు విషయంలో ఆ తేడా ఎందుకు అన్న ప్రశ్న మీకొచ్చిందా?

మా పేరు చెబితే చాలు ఇబ్బడిముబ్బడిగా



పెట్టుబడులు వస్తాయి. ఈసారి వర్షాలు ఎలా కురిశాయో, అలాగే పెట్టుబడుల వరద మేమొస్తే. పెట్టుబడులకు మరోపేరు మేమే, ఇలాంటి డైలాగులు ఈమధ్య సామాన్యమైపోయాయి అన్ని రాష్ట్రాల్లో. 'ఇంతకుముందున్నవారి వల్ల అభివృద్ధి కుంటుబడింది..మేమొచ్చాక పరుగులే పరుగులు' అంటున్నారు. 'నేను పరుగులు తీయడమే కాదు అందరినీ పరుగులు పెట్టిస్తా' అనేవాళ్లూ ఉన్నారు.

సురుకు

అంతగా పరుగులు పెట్టే పనైతే ప్యారిస్ ఒలింపిక్స్‌కన్నా పోయిఉండొచ్చు కదా అన్నామనుకొండి అక్కడి పోటీల్లో "రాజకీయ క్రీడ" లేదుగా అనొచ్చు. అందుకే ఆ ఒలంపిక్ క్రీడల నిర్వాహకులకు తెలుసు ఏయే క్రీడలు ఉండాలో. మూడు వారాలకు ఇంచుమించుగా ఉండే ఆ సంబరాలు మీ రాజకీయ క్రీడలు పెడితే సంవత్సరమన్నా జరపాల్సి ఉంటుంది అనొచ్చు.

అసలు పెట్టుబడులెందుకు వస్తాయి అన్న ప్రశ్న వేసుకునే ముందు మనదగ్గర లేని ఆ పెట్టుబడి సొమ్ము కొందరిదగ్గర మాత్రమే ఎందుకుంది? అన్న ప్రశ్న వస్తే ఇక లోకం సగం అర్థమైనట్లే. మార్క్స్ మహనీయుడు రాసిన దాస్ క్యాపిటల్ పుస్తకం కాని, అందులోని విషయాలను తెలిపే ఇంకొన్ని పుస్తకాలు కాని చదివితే ఆ పెట్టుబడిలో అందరి శ్రమ ఉందని, కాని అది కొందరి దగ్గర మాత్రమే నిలువ ఉంటుందని, ప్రపంచమంతా దాని చుట్టే తిరుగుతుందని తెలుస్తుంది. ఫలానా సందర్భంలో వెనక్కు పోయిన కంపెనీల యజమానులు మళ్లీ మనవైపే చూస్తున్నారు. వాళ్లకు ఏమేం కావాలో అన్నీ కల్పిస్తాం, ఎన్నో ఉద్యోగాలు తెప్పిస్తాం ఈ రాష్ట్రాన్ని సు"భిక్షం" చేస్తాం చూసుకొండి అనే డైలాగులూ వింటున్నాము. ఈ కాలం పెట్టుబడులు కావాలంటే మొదట మనం పెట్టుబడి పెట్టాలి. ఎందరినో కలవాలి, దేశాలు తిరగాలి, పెద్దోళ్లతో అంటే డబ్బున్నోళ్లతో మీటింగులు జరపాలి, వాళ్లతో ఫొటోలు దిగాలి. ఎందుకంటే ఒకవేళ అవి రాకున్నా ప్రయత్నం చేశామని తరువాత చెప్పుకోవచ్చన్నమాట.


యుద్ధాలు జరగడం కొత్తేమీ కాదు. ఆ యుద్ధ సామగ్రి తయారు చేసే దేశాల పెట్టుబడి ఎప్పటికప్పుడు గుడ్లుపెట్టాలి కదా. అందుకే ప్రపంచంలో ఏదో ఒక మూల యుద్ధాలు జరుగుతూనే ఉండాలి వారికి. అలాగే జరుగుతున్నాయి కూడా. ఇప్పుడు ప్రపంచంలోని దేశాలు రెండుగా విడిపోయి మూడో ప్రపంచ సంగ్రామంగా మారే యుద్ధఛాయలు కనిపిస్తున్నాయని కొందరంటున్నారు. ప్రపంచంలో శాంతి కాముకుల సంఖ్య తక్కువేమీ కాదు. కాబట్టి పెద్దగా భయపడాల్సిన పని లేదు. అయితే ఇంతకు ముందు జరిగిన యుద్ధాలెందుకు జరిగాయి అన్న ప్రశ్నకు ప్రపంచ మార్కెట్లను పంచుకోవడంలో వచ్చిన తేడాలవల్లే ఆ యుద్ధాలు జరిగాయని కొందరు చరిత్రకారులు చెబుతున్నారు. మార్కెట్లంటే పెట్టుబడే కదా! దాని చుట్టే ప్రపం చం, ప్రపంచ దేశాలు, ప్రపంచ యుద్ధాలూ ఉప గ్రహాల్లా తిరుగుతుంటాయని అర్థం చేసుకోవాలి.

క్రీడాకారులు కావాలంటే కఠోర శ్రమ, క్రమశిక్షణ, రోజూ శిక్షణ అవసరం. అవే క్రీడలకు పెట్టుబడి. అలాంటి క్రీడల్లో రాజకీయం పెరిగిపోయింది. ఆ క్రీడలు కూడా తమ రాజకీయాలకు పెట్టుబడిగా తయారు చేశారు మరి.

నిజమైన పెట్టుబడి అంటే ప్రజల మనసుల్లో ఉండాలి. ప్రజాసేవలో నిత్యం మునిగి తేలేవాళ్లకు అందులోనే సమయం చాలక తమ కాలమంతా పెట్టుబడిగా పెడతారు. దానికి పెట్టుబడిపైన వచ్చే వడ్డీలాగ ప్రతిఫలం ఆశించరు. అయితే తరువాత వచ్చేవాళ్లు ఆ మంచిపేరుకు మరింత జోడించాలి. అంతలా పనిచేయాలి. ఇక్కడ ప్రజల పాత్రకూడా చాలా ముఖ్యం. నిజమైన త్యాగం చేసే నాయకులను విశ్వసించాలి. గుర్తించడమే కాదు త్యాగమే నిజమైన పెట్టుబడిగా గుర్తించాలి.

- జంధ్యాల రఘుబాబు, 9849753298

బౌద్ధ విగ్రహాల్నే కాదు, బోధి వృక్షాన్ని కూడా కొట్టేశారు!




డాక్టర్ దేవరాజు మహారాజు

బోధి-అంటే జ్ఞానం. బుద్ధుడికి ఏ చెట్టు కింద జ్ఞానోదయమైందో ఆ చెట్టును బోధి వృక్షం-అని అంటున్నాం. బీహార్‌లో గయా జిల్లాలోని బుద్ధగయలో మహాబోధి మందిర పరిసరాల్లో ఒక రావిచెట్టు ఉంది. దాని కింద సాధా రణ శకానికి ముందు 531లో గౌతముడికి జ్ఞానోదయమై బుద్ధుడయ్యాడు. ఈ చెట్టుకు ఆసక్తికరమైన కథ ఉంది. దాన్ని పెళ్లగించి, నాశనం చేయాలని ఎందరు ఎన్నిసార్లు ప్రయత్నించినా అది మళ్లీ మళ్లీ చిగురిస్తూనే వచ్చింది. బౌద్ధాన్ని నాశనం చేయాలని ఎందరు ప్రయత్నించినా, అది ఎలాగైతే విశ్వవ్యాప్తమవుతూ వచ్చిందో...బుద్ధగయలోని బోధివృక్షం కూడా అలాగే పునరుజ్జీవనం పొందుతూ వచ్చింది. ఈ విషయం చాలా విచిత్రంగా కూడా తోస్తుంది, అయితే అది నిజం!

ఈ బోధి వృక్షాన్ని నాశనం చేయాలన్న తొలి ప్రయత్నం సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దంలో జరిగింది. అశోక చక్రవర్తి బౌద్ధమతావలంబి అని అందరికీ తెలుసు. కానీ, అతని రాణులలో చివరిదైన త్రిశ్యరక్షిత దొంగచాటుగా ఆ వృక్షాన్ని నరికేయించింది. అప్పుడు అశోకుడు ఎక్కడో సుదూర ప్రాంతం పర్యటనలో ఉన్నాడు. హడావుడిగా కంగారులో చేసిన ఆ ప్రయత్నం వల్ల చెట్టు మొత్తానికి మొత్తంగా నాశనం కాలేదు. కొద్ది కాలానికే ఆ చెట్టు మొలకలు పైకి లేచి పెరగడం ప్రారంభించాయి. ఒక రకంగా అది రెండోతరం వృక్షం- అయ్యింది. సుమారు 800 ఏండ్లు బతికింది. గాంధార ప్రాంతానికి చెందిన త్రిశ్యరక్షితకు అసూయ ఎక్కువ. అశోకుడు బౌద్ధంపట్ల ఎక్కువ ధ్యాస పెట్టడం ఆమెకు ఇష్టం ఉండేది కాదు. ఓర్వలేనితనంతో కుట్రలు చేయడం ఆమె నైజం. అశోకుడి కుమారుడు గుడ్డివాడు కావడానికి ఈమే కారణం. కుట్రలన్నీ బయటపడి, మొహం చెల్లక, చివరకు ఆత్మహత్య చేసుకుని జీవితం ముగించుకుంది. ఒక రకంగా తన ఆకృత్యాలకు తనే శిక్ష వేసుకుంది.

ఇక రెండోసారి ఆ వృక్షాన్ని నాశనం చేయాలన్న దురాలోచన ఏడవ శతాబ్దం (జ.జు)లో బెంగాల్ రాజు శశాంకకు వచ్చింది. ఇతను బౌద్ధానికి బద్ధ విరోధి. ఆ చెట్టు ప్రాశస్త్యాన్ని భరించలేక పోయాడు. అందుకే అది మళ్లీ పెరగకుండా వ్రేళ్లతో సహా నాశనం చేయాలని ప్రయత్నించాడు. చెట్టు మొదటికే నరికేయించి, వ్రేళ్లను కూడా తగులబెట్టించాడు. అయినా ఈసారి మరో అద్భుతం జరిగింది. కొన్నేళ్ల తర్వాత కాలకుండా ఉండిపోయిన భూమి లోలోపలి పొరల్లోని వ్రేళ్లు మళ్లీ ప్రాణం పోసుకుని మొలకెత్తాయి, మొక్క పైకి లేచింది. దీన్నే మూడవ తరం వృక్షం అని అన్నారు. ఇది సుమారు 1250 ఏండ్లు బతికింది. సాధారణ శకం 1876లో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆ చెట్టు విరిగిపోయి, బాగా నాశనమై పోయింది. భారత దేశ ఆర్కియాలజీ విభాగపు డైరెక్టర్ జనరల్‌గా ఉన్న నాటి బ్రిటీషు అధికారి లార్డ్ అలెగ్జాండర్ కన్నింగ్హామ్ 1880లో శ్రీలంక అనురాధపురం నుంచి బోధి వృక్షపు శాఖను తెప్పించి మళ్లీ అక్కడే బుద్ధగయలో నాటించాడు. ఒక రకంగా ఇప్పుడున్నది నాలుగవ తరం వృక్షం అని చెప్పుకోవచ్చు-బ్రిటీష్ కాలంలో దేశంలోని బుద్ధ స్థావరాలన్నింటినీ తవ్వించి గత చరిత్రను వెలుగులోకి తెచ్చినవాడు కన్నింగ్హామ్.

ఒకప్పుడు బుద్ధ గయాలోని బోధివృక్షం నుండి చిన్న మొలకను తీసుకుపోయి, అక్కడ శ్రీలంకలోని అనురాధ పురంలో నాటించింది అశోక చక్రవర్తి కూతురు- సంఘమిత్రే. ఏండ్లకేండ్లు గడిచిన తర్వాత-మళ్లీ శ్రీలంక-అనురాధపురం నుండే కన్నింగ్హామ్, అదే బోధి వృక్షాన్నుండి మొలక తెప్పించి మళ్లీ ఇక్కడ బుద్ధగయలో నాటించడం విశేషం! ఆ విధంగా ఆ బోధి వృక్షం తనను తాను సంరక్షించుకున్నట్ట య్యింది. సాధారణ శకానికి ముందే శ్రీలంక ఒక బౌద్ధ దేశంగా ప్రసిద్ధి పొందింది. ఇప్పటికీ ప్రపంచస్థాయి బౌద్ధ క్షేత్రాలలో ఇది ముఖ్యమైంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు విదీశాకు మధ్య గల సలామత్‌పూర్ కొండమీద 2012 జ.జులో అప్పటి శ్రీలంక అధ్యక్షుడు మహేంద్ర రాజపక్సే తన వెంటతెచ్చిన బోధి మొక్కను స్వయంగా నాటాడు. ఇప్పుడు అది ఒక వివిఐపి వృక్షం. రాష్ట్ర వ్యవసాయ శాఖ నుండి ఒక వృక్ష శాస్త్రవేత్త వచ్చి చెట్టు ఆరోగ్యం పరీక్షించి వెళతాడు. వృక్ష రక్షణ కోసం ఎల్లప్పుడూ అక్కడ పోలీసు నిఘా ఉంటుంది. ఇది యునెస్కో గుర్తించిన సాంచీ బుద్దిస్ట్ కాంప్లెక్స్‌కు ఐదు కి.మీ. దూరంలో ఉంటుంది. బౌద్ధ దేశం గనక, శీలానికి ప్రాధాన్యత ఇచ్చే దేశం గనక-మొదట శ్రీలంక పేరు శీలాన-శిలోన్ అని ఉండేది. అదే వాడుకలో సిలోన్ అయ్యింది! బౌద్ధానికి 'పంచశీల' రూపొందింది.



1. ప్రాణుల్ని హత్య చేయకుండా ఉండే శీలాన్ని (గుణాన్ని) నేను స్వీకరిస్తున్నాను.
2. దొంగతనం చేయకుండా ఉండే శీలాన్ని స్వీకరిస్తున్నాను.
3. వ్యభిచారం చేయకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.
4. అసత్యమాడకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.
5. మత్తు కలిగించే మదిర, ఇతర మాదక ద్రవ్యాలు సేవించకుండా ఉండగలిగే శీలాన్ని స్వీకరిస్తున్నాను - అని బౌద్ధం స్వీకరించేవారు ప్రతినబూనుతారు. బుద్ధం శరణం గచ్ఛామి- నేను బుద్ధుడి శరణులోకి వెళుతున్నాను. ధ్దమ్మం శరణం గచ్ఛామి- నేను ధర్మం శరణులోకి వెళుతున్నాను. సంఘం శరణం గచ్ఛామి-నేను సంఘం శరణులోకి వెళుతున్నాను-అంటూ తథాగత భగవాన్ అర్హంత్ సమ్యక్ సంబుద్ధకు నమస్కరించు కుంటారు.

వైదిక మతస్థులు తమ ధర్మాన్ని తాము ప్రచారం చేసుకోవచ్చు. కానీ, అది అంత సులభమైన పనిగా అనిపించ లేదు. అప్పటికే ఆసియా దేశాలన్నింటా బౌద్ధం బలంగా నాటుకుపోయింది. దాన్ని నాశనం చేసి, ఆ స్థానాన్ని ఆక్రమించాలన్న కుట్రలో భాగంగానే బౌద్ధ విగ్రహాల్ని, బౌద్ధారామాల్ని పూర్తిగా స్వాధీనం చేసుకుని వాటి రూపు రేఖలు మార్చి, వారి ఇష్ట ప్రకారం కల్పిత దేవీ దేవతల దేవాలయాలుగా ప్రచారం చేశారు. వారి జీవనాధారం వారు చూసుకున్నారు. పాలి, ప్రాకృత భాషల్ని మరుగుపరిచి, సంస్కరిచబడ్డ తమ సంస్కృతానికి ప్రాధాన్యమిచ్చుకున్నారు. పైగా ఆ భాష తమ పురోహిత వర్గంలో మాత్రమే ఉండే విధంగా కట్టుదిట్టం చేసుకున్నారు. బౌద్ధంలోని పదాలు వేరు, వైదిక మతస్థులు మార్చుకున్న అర్థాలు వేరు. ఆ రెండూ ఒకటేనేమో అని చాలామంది పొరబడుతున్నారు. ఉదాహరణకు ధమ్మపదంలోని ధమ్మం వేరు. మూలకాల కలయికతో ఏర్పడే రసాయనిక ధర్మం వేరు. 'ధర్మం చెయ్యి బాబూ!' అని అర్థించడంలోని ధర్మం వేరు. ఆలోచించగల వారికే ఆ తేడా తెలుస్తుంది. బౌద్ధంలో జ్ఞానోదయం పొందిన దివ్యుల్నే-'దేవతలు' అంటారు. వైదికులు ఊహించుకున్న వారిని దేవతలు-అని అంటారు. అక్కడ జ్ఞానంతో పని లేదు. వారి దేవతలకు మహిమలుంటాయని భావిస్తారు.

వైదిక మత విరోధి అయిన బుద్ధుణ్ణి, సాధారణ శకం ఏడవ శతాబ్దం తర్వాత మెల్లెగా వైదికులు తమ దశావతారాల్లో కలుపుకున్నారు. సా.శ. 8వ శతాబ్దంలో శంకరాచార్య తన 'దశావతార స్తోత్రం'లో బుద్ధుణ్ణి యజ్ఞ విరోధిగా వర్ణించారు. విష్ణు సహస్ర నామాల్లో 782-806 మధ్య 24 పేర్లు బుద్ధుడికి సంబం ధించినవే. వీటిలో బుద్ధుణ్ణి అహింసావాదిగా యజ్ఞాల్ని నిరసించిన వాడిగానే చెప్పారు. శ్రీనాథుడి శృంగార నైషధంలో, ముద్దు పళని - రాధికా స్వాంత నంలో; జయదేవుడి అష్టపదుల్లో బుద్ధుడు జీవకారుణ్య మూర్తిగా - యజ్ఞ విరోధిగానే వర్ణించబడ్డాడు. ఇక బ్రాహ్మణుడికి వైదికులు ఇచ్చుకున్న అర్థం వేరు. బౌద్ధం చెప్పిన అర్థం వేరు. జన్మ వల్లనో, గోత్రం వల్లనో, లేక వివిధ రకాల జడలు, పిలకలు ధరించినందువల్లనో ఎవరూ బ్రాహ్మణులు కాదు. సత్యం పలికేవారు, ధర్మాన్ని ఆచరించేవారు, మనో వాక్కాయ కర్మలందు శుచీ, శుభ్రత గలవారు మాత్రమే బ్రాహ్మణులు - అని ధమ్మపథంలోని ఒక గాథ చెపు తుంది. బౌద్ధం ప్రకారం శీల సంపదగలవాడే బ్రాహ్మణుడు, బ్రాహ్మణ 'కులం'లో పుట్టినవారు కాదు. మనుశాస్త్రం లోని-కుల వ్యత్యాసాల్ని-పురుషాధిపత్యాన్ని, శూద్ర కులాల బానిసత్వాన్ని, అస్పృశ్యతను బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించారు.

వజ్రయాన కాలంలో రాజులు బుద్ధుణ్ణి బౌద్ధ భిక్షువుగా కాకుండా, ఆయన యువరాజుగా ఉన్నప్పటి శిల్పాలను చెక్కించారు. ఆయనకు 'అవలోకేతేశ్వర' అని నామకరణం చేశారు. ఆ అవలోకేతేశ్వర విగ్రహాలే చాలా హిందూ దేవీదేవతలుగా మార్పుచెందాయి. బుద్ధుని నైతిక ధర్మాన్ని నాశనం చేయడం కోసం బ్రాహ్మణార్యులు ఉద్దేశ పూర్వకంగా శివుడు, కృష్ణుడు వంటి పాత్రలు సృష్టించి, విటితో అసభ్యకరమైన కథలల్లి బుద్ధుణ్ణి అవమాన పరిచారు విషయం లోతుగా అర్థం చేసుకోవాలంటే, ఎవరికైనా సరే సహనం, సంయమనం అవసరమౌతాయి. ల-రలతో తమిళంలో అసలు మాటలు లేవు. లంక-రావణ వంటి పదాలు ద్రావిడ సంస్కృతిలో లేవు. అవి ఉత్తర భారతదేశం నుండి వచ్చినవి. పుష్యమిత్రుని దృష్టిలో ఉంచుకుని రాముడి పాత్రను సృష్టించారు. అశోకుడి రాజ భవనాన్ని దృష్టిలో ఉంచుకుని రావణుడి భవనానికి రూపకల్పన చేశారు. మౌర్యుల రాజమందిరం అగ్నికి ఆహుతి కావడం, అందుకు సంబంధించి ఆధారాలు దొరకడం వల్ల ఆంజనేయుడి లంకా దహనాన్ని సృష్టించారు. ఇక ఆంజనేయుడు తన తోకతో లంకను తగులబెట్టాడని చెపుతున్నవన్నీ 'బౌద్ధ చైత్యాలు'! మరి ఆంజనేయుడనే కల్పిత పాత్ర బౌద్ధ చైత్యాన్ని తగుల బెట్టడం రామాయణంలో ఎందుకుందీ?- అన్న ప్రశ్నవేసి తీగలాగితే డొంకంతా కదులుతుంది. ఏది ముందూ? ఏది తర్వాత కాలానిదో అక్కడే దొరికిపోతోంది. ఇక తమ మనోభావాలకు దెబ్బలు తగిలించుకుని బొబ్బలు పెట్టేవారిని చూసి మనం జాలిపడాలి. "భగవద్గీతను సాధారణ శకం 150-350 జ.జు మధ్యకాలంలో రచించి ఉంటారు! దీన్ని భారతంలో జొప్పించి కృష్ణునితో చెప్పించారు"-అని ప్రసిద్ధ చరిత్రకారుడు, పరిశోధకుడు డి.డి.కోశాంబి నిర్ధారించారు.

> ఈ దేశం బౌద్ధ దేశంగా ఉన్నందు వల్ల, అహింసా సిద్ధాంతం పాటించడం వల్ల, యుద్ధాలకు వెనకాడి, ఈ దేశ ప్రజలు దేశాన్ని విదేశీ పాలకులకు అప్పగించారని వైదికులు ఒక పుకారు పుట్టించారు. అసలు కారణం అది కాదు ఈదేశంలో మనువాదులు ప్రవేశపెట్టిన వర్ణవ్యవస్థ వల్ల యుద్ధం చేసే అర్హత అందరికీ ఉండేది కాదు.కేవలం క్షత్రి యులకు మాత్రమే ఉండేది. ఒక్కోసారి తగినంత మంది క్షత్రియులు లేక, సైన్యం బలహీనపడేది. అదీగాక, స్వీయ రక్షణ కోసం చేసే యుద్ధాన్ని బుద్ధుడు కాదనలేక, అందువల్ల ఈ విషయంలో తప్పు బుద్ధుడిది బౌద్ధానిదీ కాదు. అంద రికీ సమానమైన అవకాశాలివ్వని వర్ణవ్యవస్థదే- తప్పు-పరిస్థితులు మారి, తర్వాత కాలంలో సైన్యంలో చేరే అవకాశం అందరికీ రావడంతో భారత సైన్యాలు బలపడ్డాయి. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తన రచనల్లో చర్చించారు.

ఈ దేశం బౌద్ధ దేశంగా ఉన్నందు వల్ల, అహింసా సిద్ధాంతం పాటించడం వల్ల, యుద్ధాలకు వెనకాడి, ఈ దేశ ప్రజలు దేశాన్ని విదేశీ పాలకులకు అప్పగించారని వైదికులు ఒక పుకారు పుట్టించారు. అసలు కారణం అది కాదు ఈదేశంలో మనువాదులు ప్రవేశపెట్టిన వర్ణవ్యవస్థ వల్ల యుద్ధం చేసే అర్హత అందరికీ ఉండేది కాదు.కేవలం క్షత్రి యులకు మాత్రమే ఉండేది. ఒక్కోసారి తగినంత మంది క్షత్రియులు లేక, సైన్యం బలహీనపడేది. అదీగాక, స్వీయ రక్షణ కోసం చేసే యుద్ధాన్ని బుద్ధుడు కాదనలేక, అందువల్ల ఈ విషయంలో తప్పు బుద్ధుడిది బౌద్ధానిదీ కాదు. అంద రికీ సమానమైన అవకాశాలివ్వని వర్ణవ్యవస్థదే- తప్పు-పరిస్థితులు మారి, తర్వాత కాలంలో సైన్యంలో చేరే అవకాశం అందరికీ రావడంతో భారత సైన్యాలు బలపడ్డాయి. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తన రచనల్లో చర్చించారు.

-సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త-మెల్బోర్న్ నుంచి

మరో నూతన స్వాతంత్ర్య పోరాటం రావాలి...

"తీరని ప్రాథమిక అవసరాలు, పేదరికం, అసమానతల మధ్య
ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనలేదు" - నెహ్రూ



ఎల్ అరుణ
9705450705

మనం ప్రతినిత్యం ఒక మాట వింటూంటాం "మనది ఘనత వహించిన ప్రజాస్వామ్యం" అని. పాలకవర్గాల అనుకూల కుహనా మేధావులు అలసిపోకుండా ఈ ప్రజాస్వామ్యాన్ని పొగుడుతూనే ఉంటారు. ఇది నిజంగా ప్రజాస్వామ్యమేనా? అని నిశితంగా పరిశీలిస్తే ఇది ధనవంతులు, పెద్దపెద్ద కార్పోరేట్లకే ప్రజాస్వామ్యమని తేలిపోతుంది. ఒక కఠినమైన వాస్తవం ఏమిటంటే, ఎవరి సేద్యంతో ఈ భూమి తడిసి దేశ నిర్మాణమైందో ఆ ప్రజల్నే దోచుకుంటూ, పాలకవర్గాలు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారు. దశాబ్దాలుగా వ్యవస్థీకృతం చేస్తూ వచ్చిన హింసను అహింసగా చెలామణి చేస్తున్నారు. చిన్న పాటి ప్రశ్నను ధిక్కారాన్ని, సంఘాన్ని, సమరాన్ని అసలు అడగటానికి ఒక చోట కలుసుకోవటాన్ని కూడా సహించలేని స్వాతంత్ర్యం మనది. ఉఛ్వాస నిశ్వాసలకు పరిమితులు విధించి భయకంపితం చేసి మానవసారాన్ని నిస్సారం చేసే స్వాతంత్ర్యం మనది. అందుకే మహాశ్వేతాదేవి ఈ ప్రజా స్వామ్యాన్ని 'విధ్వంసస్వామ్యం' అన్నారు. పాలకుల విధ్వంసక విధానాలను ప్రశ్నించేవారికి దేశంలో రక్షణ లేకుండా పోయింది. గోవుకు ఉన్న రక్షణ మనిషి బతుక్కి లేదు. గోవు, జాతీయత, దేశభక్తి, సంస్కృతి పేరుతో రాజకీయాలు నడుస్తున్నాయి. కులం, మతం ఓట్లు రాల్చే సాధనాలుగా మారిపోయాయి. స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలు స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి కోల్పోయాయి. దేశంలో సైన్స్‌పై దాడి జరుగుతోంది.డార్విన్ సిద్ధాంతాన్ని తప్పు పడుతున్నారు. కల్బుర్గీ, గోవింద్ పన్సారే, దభోల్కర్, గౌరి లంకేష్‌లాంటి హేతువాదులు, మేధావులు, జర్నలిస్టులు హత్యలకు గుర అయ్యారు. ప్రశ్నించటమే నేరమైంది. ఎవరైనా మాట్లాడితే వారు దేశ ద్రోహులు, ఉగ్రవాదులని ముద్రవేస్తూ ఏండ్లకొద్దీ జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ఇలాంటి ఉదంతాల పట్ల దర్యాప్తుల్లో పురోగతి లేకపోవటాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ముంబాయి హైకోర్టు ఘాటుగా స్పందించింది. "ఎవరు మాట్లాడ లేని, ఎవరూ స్వేచ్ఛగా సంచరించలేని ఒక విషాదకర దశను దేశం చూస్తున్నదని' న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు, లాకప్‌డెత్‌లు తెంపులేకుండా మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగికదాడులు మనదేశ ప్రతిష్ఠను మసకబారుస్తున్నాయి.

స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేండ్లయినా, ప్రతియేటా మువ్వన్నెల జెండా లెగరేస్తున్న సామాన్యులకు కనీసావసరాలు దక్కని స్థితి. రాజకీయ పార్టీలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు. కాని ప్రజల జీవితాలు మాత్రం మారటం లేదు. సామాన్యుడు బతుకుపోరులో నిత్యం ఓడిపోతూనే ఉన్నాడు. ఇందిరాగాంధీ కాలం నుండి నరేంద్రమోడీ కాలం వరకు ఇదే పరిస్థితి. "గరీబీ హటావో" అన్నా, "సబ్‌కాసాత్..సబ్‌కా వికాస్" అన్నా, అవి ఆకర్షణీయ నినాదాలే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ప్రపంచంలోనే పోషకాహారం లభించని జనాభా భారతదేశం లోనే అధికంగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి తేల్చి చెప్పింది. మన జనాభాలో 14.5శాతం జనాభాకు పోషకాహారం అందడం లేదని, 19కోట్ల మంది ప్రతి రోజూ ఆకలితో నిద్రిస్తున్నారని, ఐదేండ్లలోపు వయస్సున్న మన పిల్లలు 21శాతం మంది తక్కువ బరువుతో,పోషకాహార లోపంతో వ్యాధుల భారిన పడుతున్నారని, కొందరు మరణిస్తున్నారని వ్యవసాయ, ఆహార సంస్థల గణాంకాలు చెబుతున్నాయి.

మోడీ ప్రభుత్వం శివాజీ విగ్రహానికి పెడుతున్న ఖర్చు రూ.3600 కోట్లు కాగా, పిల్లల పోషకాహారం కోసం పెడుతున్న ఖర్చు రూ.126 కోట్లు. అంటే విగ్రహాలకిస్తున్న ప్రాధాన్యత ఈ దేశ భావిపౌరులకు లేదన్నమాట. దేశంలో పట్టణ పేదల బతుకులు నానాటికి దుర్భరమౌతున్నాయి. ప్రభుత్వాలు విద్య, ప్రజారోగ్యం, ఉపాధి రంగాలకు తగిన కేటాయింపులు చేయనందున సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందటం లేదు. ప్రపంచ క్షయవ్యాధి మృతుల్లో భారతదేశం మొదట స్థానంలో ఉంది. ఇవన్నీ చూస్తే 77 ఏండ్ల స్వాతంత్ర్యం భారతదేశం వాస్తవిక చిత్రం ఆవిష్కృతమౌతుంది. వాస్తవం ఇది కాగా ప్రపంచంలో ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందని గొప్పగా చెప్పుకోవటం చూస్తుంటే "ఇంట్లో ఈగల మోత..బయట పల్లకీల మోత" సామెత చందంగా ఉంది.

> మోడీ ప్రభుత్వం శివాజీ విగ్రహానికి పెడుతున్న ఖర్చు రూ.3600 కోట్లు కాగా, పిల్లల పోషకాహారం కోసం పెడుతున్న ఖర్చు రూ.126 కోట్లు. అంటే విగ్రహాలకిస్తున్న ప్రాధాన్యత ఈ దేశ భావిపౌరులకు లేదన్నమాట. దేశంలో పట్టణ పేదల బతుకులు నానాటికి దుర్భరమౌతున్నాయి. ప్రభుత్వాలు విద్య, ప్రజారోగ్యం, ఉపాధి రంగాలకు తగిన కేటాయింపులు చేయనందున సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందటం లేదు. ప్రపంచ క్షయవ్యాధి మృతుల్లో భారతదేశం మొదట స్థానంలో ఉంది. ఇవన్నీ చూస్తే 77 ఏండ్ల స్వాతంత్ర్యం భారతదేశం వాస్తవిక చిత్రం ఆవిష్కృతమౌతుంది. వాస్తవం ఇది కాగా ప్రపంచంలో ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందని గొప్పగా చెప్పుకోవటం చూస్తుంటే "ఇంట్లో ఈగల మోత..బయట పల్లకీల మోత" సామెత చందంగా ఉంది.



నిప్పులు చిమ్ము తూ నింగికి దూసుకెళుతున్న రాకెట్లు వాయువేగంతో పరుగులుపెడుతున్న బుల్లెట్ రైళ్లు, వైఫై హంగులతో మిరు మిట్లు గొలుపుతున్న ఆకాశహర్మ్యాలు ప్రధాని మోడీ, ఆయన పరివారం పలుకుతున్న అభివృద్ధి ప్రగల్భాలు ఉత్తర కుమార ప్రగల్భాలేనని గణాంకాలు, సర్వేలు చూస్తే తెలుస్తోంది.

దేశ వాస్తవ ఆర్థికస్థితి సంక్షోభంలో ఉందని అంతులేని అరాచకం...తిరోగమనంలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థి నేరస్తులకే 'అచ్ఛేదిన్' అని దేశంలో మెజారిటీ ప్రజానీకం మనోగతం కూడా ఇదేనని రిజర్వుబ్యాంకు ఇటీవల నిర్వ హించిన వినియోగదారుల విశ్వాస సర్వే (కాన్ఫిడెన్స్ ఇండెక్స్) లెక్క తేల్చిచెప్పింది. భారతదేశంలో 69శాతం ప్రజానీకం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు 60శాతానికి పైగా ప్రజలు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. 1991నుంచి అమలులోకి వచ్చిన ప్రపంచీకరణ (సరళీకరణ) విధానల వలన వ్యవసాయరంగం క్రమేపి సంక్షోభంలోనికి నెట్టబడుతోంది. లక్షల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశం క్రమంగా ప్రపంచ బ్యాంకు ఐఎంఎఫ్‌ల కబంధ హస్తాలలోకి కూరుకుపోయింది. ఫలితంగా విదేశీ బహుళజాతి సంస్థలు, మరోవైపు దేశీయ కార్పోరేట్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. కౌలుదారులు, వ్యవసాయ కూలీలకు పనులు లేక పస్తులతో పొట్ట చేతపట్టుకొని సొంతూర్లు వదిలి, పట్టణాలకు వలసపోయి అడ్డకూలీలుగా మారి అర్ధాకలితో పట్టణ మురికి వాడల్లో కునారిల్లుతు న్నారు. వాస్తవం ఇలా ఉంటే పాలకులు వృద్ధి అంకెల మాయాజాలంతో గారడీ చేస్తున్నారు. ఇప్పుడు ప్రపంచ కుబేరులు, ఆదానీ, అంబానీ సేవల్లో మునిగిపోయారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆకర్షణీయమైన నినాదాలు రాజేసి ప్రజలదృష్టిని పక్కదారి పట్టిస్తున్నారు.

హిందూ, ముస్లింల మధ్య విద్వేషాల్ని రాజేయటం ద్వారా మోడీ సర్కార్ ఈ ఆర్థిక సంక్షోభ సవాళ్లను పక్కదారి పట్టించాలని చూస్తోంది. కాబట్టి ఈ విద్వేష రాజకీయ కుట్రలను ప్రజలు సమగ్రంగా అర్థం చేసుకోవాలి. ఈ విషయాలన్ని తెరచిచూస్తే ఈ దేశ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు రాలేదనేది వాస్తవం. నిజానికి భారతదేశం పేదదేశం కాదు, కానీ తీరని దారిద్ర్యం అనుభవిస్తున్న పేద ప్రజల దేశం. అపారమైన వనరులు, జీవ నదులు, కష్టించి పనిచేసే ప్రజలు ఉండి కూడా ఈ దేశం ఇంత వెనకబడటానికి ప్రధాన కారణం ప్రజలకు కావలసిన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు ఇక్కడ మొదటి నుండి లేకపోవటం. ప్రజలకు కావలసిన ప్రజా ప్రత్యామ్నాయ రాజకీయాలు అభివృద్ధి కాకపోవడం. ఇప్పటికైనా లౌకికవాదులు, ప్రగతిశీల శక్తులు రైతాంగం, కార్మిక, విద్యార్థి శక్తులను ఒక్కతాటి మీదకు తెచ్చి ప్రజల్ని చైతన్యం చేయాలి. వ్యక్తిగత ఆస్తికి తావులేని నవభారత్‌ను నిర్మించాలి. మనిషిని మనిషి దోచుకోని మరో నూతన స్వాతంత్ర్య పోరాటం వస్తేనే ఇది సాధ్యం.

యనమద్ది సత్యనారాయణకు నున్నా పరామర్శ



నవతెలంగాణ - బోనకల్

పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ యనమద్ది సత్యనారాయణ దంపతులను పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యనమదల విక్రం, చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు పెద్దపోలు కోటేశ్వరరావులు గురువారం పెద్దబీరవల్లి వెళ్లి వారి స్వగృహంలో పరామర్శించారు. ఎనమద్ది సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం నున్నా నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సత్యనారాయణను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని యధావిధిగా కార్యక్రమాలలో పాల్గొనాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పత్తి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నున్నా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గుడ్డురి ఉమ, సిపిఎం శాఖ కార్యదర్శి గుడ్డురి వెంకట నరసయ్య, మాజీ శాఖా కార్యదర్శి పత్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

నవతెలంగాణ-సత్తుపల్లి

ఐద్వా జిల్లా నాయకురాలు జాజిరి జ్యోతి ఆధ్వర్యంలో పట్టణ లేడీఎస్ టైలర్స్ యూనియన్ నాయకురాళ్లు గురువారం కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని పలు వ్యాపార, వాణిజ్య వర్గాలు, ప్రజల నుంచి ఈ విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కేరళలో ప్రకృతి సృష్టించిన విలయ తాండవానికి వేలాది కుటుంబాలు తమ కుటుంబ సభ్యులతో సహా సర్వస్వం కోల్పోయి సాయంకోసం ఎదురు చూస్తున్నారని జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. మానవీయ కోణంతో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి కేరళ బాధితులను ఆదుకోనేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా జ్యోతి దాతలను కోరారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమానికి ముందు సంఘ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను జరిపారు. కార్యక్రమంలో టైలర్ల సంఘ నాయకురాళ్లు చాందిని, మున్నీ, మల్లేశ్వరి, కాంచనమాల, నాగలక్ష్మి, సంధ్య యాసిర్, డీఎస్ చారి, కేశవరావు, రాజు, మాధవరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-సత్తుపల్లి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుక మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి పంచారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మహేశ్ మాట్లాడుతూ సండ్ర జన్మదినం రోజున దుస్తులు పంచడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్కే చాంద్‌పాషా, అద్దంకి అనిల్‌కుమార్, మారుతి సూరిబాబు, నాయకులు నడ్డి ఆనందరావు, అమరవరపు కృష్ణారావు, మేకల నరసింహారావు, నరుకుళ్ల శ్రీను, మల్లూరు అంకమరాజు, అబ్దుల్లా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, కోటా రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు 'బాల' వితరణ



నవతెలంగాణ-సత్తుపల్లి

కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అదే స్కూలులో ఉద్యోగ విరమణ పొందిన బాల నాగేశ్వరరావు (యూటీఎఫ్) ఆ పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రూ. 25వేలు వితరణ చేశారు. దివంగత మన్మధరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేశ్ రూ. మరో 5వేలు ఇదే పాఠశాలకు విరాళంగా ప్రకటించి ఆ మొత్తాలను పాఠశాల హెచ్‌ఎం నక్కా రాజేశ్వరరావుకు అందజేశారు. దాతలిచ్చిన నగదును బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద జమచేసి దాని ద్వారా వచ్చే వడ్డీతో పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దాతల కోరిక మేరకు ప్రోత్సహకాలను అందించడం జరుగుతుందని హెచ్‌ఎం రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏఎల్‌వీ రాంబాబు, సత్యనారాయణ, థెరెసా, మురళీమోహన్, మాధవరావు, సుజాత, రమాకుమారి, రమాదేవి, శేషాచార్యులు, ఏపీసీ ఛైర్మెన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండేళ్లలో 'సీతారామ ఎత్తిపోతల పథకం' పూర్తి

వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రెండేళ్లలో సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు వేల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. రూ.2లక్షల పంట రుణాల మాఫీ సందర్భంగా వైరాలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థులు బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే ఆగష్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చానన్నారు. అన్నట్టుగానే గెలిపించిన నేపథ్యంలో ఇక్కడి నుంచే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 7 లక్షల కోట్లకు పైగా అప్పుల్లో ఉన్నా రైతు సంక్షేమమే లక్ష్యంగా రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. 15న సెలవు దినం అయినందున 16 తేదీ ఉదయం నుండీ రైతుల ఖాతాలలో రెండు లక్షల రూపాయలు జమ అవుతాయని అన్నారు. వైరా గడ్డపై రాజకీయ ఓనమాలు దిద్దుకున్న తాను ఈ గడ్డ పై నుండి చరిత్రాత్మక ప్రకటన చేసే అవకాశం లభించడం తన అదృష్టం అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు భూ సేకరణ చేసి భూ నిర్వాసితులకు మెచ్చే పరిహారం ఇవ్వనున్నట్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తామన్నారు. ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చే సంకల్పంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరా, రాజీవ్‌సాగర్‌లుగా శంఖుస్థాపన చేసారని, తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు పేరు మార్చి వేల కోట్లు ఖర్చు చేసినాగోదావరి నీళ్ళతో ఖమ్మం జిల్లా రైతుల ఆకాంక్ష నెరవేర్చాలన్న తన లక్ష్యం పాక్షికంగానైనా నెరవేరిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలంలో మార్చిలో 600 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఆగస్ట్ 15 నాటికి నీరు విడుదల చేయగలరా, సాధ్యపడుతుందా అన్నప్పుడు చాలెంజ్ గానే స్వీకరించి పని చేశామని, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ప్రాజెక్టు పనులను పరిశీలించారని తుమ్మల అన్నారు అనేక అడ్డంకులు ఉన్నా కృష్ణా - గోదావరి అనుసంధానానికి పూనుకున్నామని తుమ్మల వివరించారు. ప్రాజెక్టు పూర్తి కావటానికి జిల్లా లోని చిన్న, సన్న కారు రైతుల సహకారం అవసరం ఉందన్నారు. 9 సంవత్సరాలలో 8 వేల కోట్లు ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదన్నారు. ప్రాజెక్టు సమగ్ర నిర్మాణానికి భూ సేకరణ, డిస్ట్రిబ్యూషన్‌లు నిర్మించాలని, కొన్ని చోట్ల అండర్ టన్నెల్స్ నిర్మించాల్సి ఉందని, ఏమైనా రెండు సంవత్సరాలలో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి రెండు నదులను అనుసంధానం చేయటం జిల్లా రైతుల సాగు, తాగు నీటి సమస్యలకు పరిష్కారం చూపటమే తమ లక్ష్యం అన్నారు. ప్రాజెక్టులకు, రైతు రుణ మాఫీకి సమయానుకూలంగా నిధులు సమకూర్చిన ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను మంత్రి తుమ్మల అభినందించారు. దేశం కాదు ప్రపంచమే మాకు పోటీ అన్న ముఖ్యమంత్రి సవాల్ మాకు ఎంతో స్ఫూర్తి నిస్తుందని, ఆ స్ఫూర్తితో తమ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి తీరుతామని అన్నారు. ఒక్క ఎకరానికీ నీరివ్వలేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. ఎన్ని కష్టాలు వచ్చినా మేము మీకు అండగా ఉంటాం..మీరు మాకు అండగా ఉండండి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామన్నారు.

వైరా గిరిజన నియోజకవర్గం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డిపైన ఉందని స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, వైరా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ నిర్మించాలని, నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని, వైరా రిజర్వాయర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరిన వెంటనే కేకలతో ప్రజలు మద్దతు తెలిపారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎంఎల్‌ఏ మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎం ఎల్ సి బాలసాని లక్ష్మి నారాయణ, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నల్లమల వెంకటేశ్వరరావు, హస్తకళల సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, స్థానిక నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకానీ జైపాల్ ,శీలం వెంకట నర్సిరెడ్డి,కట్ల రంగారావు, కొప్పురావూ రి సుమంత్, పనితి సైదులు, మచ్చా బుజ్జి, మట్టురి వెంకటేశ్వరరావు, కొల్లి రమేష్, గొల్లపూడి కృష్ణారావు, చప్పిడి వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం...!!



జెండావిష్కరణ చేస్తున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెండ్ర అంజయ్య వినోద, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మెన్ కూసంపూడి మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎగుర వేశారు. వేంసూరు రోడ్డులోని తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా వందన వేడుకలతో పాటు పాత సెంటర్ ఏడీబీ బ్యాంకు, కాకర్లపల్లి రోడ్డు, సిరి జ్యూవెలరీస్, బస్టాండ్ సెంటర్ ఆటో అడ్డాల వద్ద ఆయా ఆటో కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే పలువురు స్వాతంత్ర్య సమర యోధులకు పూలమాలలేసి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ మంద రవిబాబు, ఏఎంసీ ఛైర్మెన్ దోమ ఆనంద్, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, ఉడతనేని అప్పారావు, ఇమ్మనేని ప్రసాద్, గాదె చెన్నకేశవరావు పాల్గొన్నారు.

నిర్మల్ హృదయ్ పాఠశాలలో

ఖమ్మం : నగరంలోని నిర్మల్ హృదయ్ పాఠశాలలోకరస్పాండెంట్ వంగా సాంబశివరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంగా సుధాకర్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.పద్మజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.శ్రావణి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెజొనెన్స్‌లో

ఖమ్మం శ్రీనివాస నగర్‌లో రెజొనెన్స్ పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నీలిమ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూవిజన్ పాఠశాలలో

న్యూ విజన్ పాఠశాలలో ప్రైమరీ ప్రిన్సిపాల్ సిహెచ్.మాధవి జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్‌డి.అబాద్ అలీ పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, సిహెచ్.గోపిచంద్, విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ , ప్రిన్సిపల్ అబాద్ అలీ, జెవి మైఖేల్, సిహెచ్ మాధవి, ఏఓ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో

నేటి విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత హస్పల్ రోడ్డు నందు గల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, పాఠశాలల డిజియం చేతన్ మాథుర్, కోఆర్డినేటర్ క్రిష్టారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డిన్స్, కెవిఆర్, రాజశేఖర్ రెడ్డి, కె.యల్.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ పాఠశాలలో...

నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రవిమారుత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, రవికుమార్, ప్రైమరీ హెచ్‌ఎమ్. మానస, అకడమిక్ ఇంచార్జెస్ ఉమామహేశ్వర రావు, నాగరాజు, జాకీర్, శ్యామల, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఖమ్మం త్రివేణిలో....

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రముఖ హృదయ వైద్యులు నిపుణులు డాక్టర్ సీతారాం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

రెజొనెన్స్ స్కూల్‌లో...

నగరంలోని రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నేలకొండపల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ షేక్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.ఎర్రయ్య, పోలీస్‌స్టేషన్లో ఎస్సై సంతోష్, ఎన్ఎస్పీ కార్యాలయంలో డిఈ ఎస్.మన్మధరావు, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టిఓ ఎన్‌వి కృష్ణారావు, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణ కుమారి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కె.రామారావు, సివిల్ సప్లై కార్యాలయంలో ఆర్ఐ పడిగ లక్ష్మయ్య, వివిధ గ్రామ పంచాయతీలలో ఆయా పంచాయితీల ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శివ, సూపరింటెండెంట్ బండి భాస్కరరావు, ఐకెపి ఎపిఎం అశోకరాణి, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, నేలకొండపల్లి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బోనకల్ : తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లకావత్ రాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కడగండ్ల మధుబాబు, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సర్వశుద్ధి సరిత, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యద్దనపూడి పద్మలత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లింగమనేని నళిని, శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిని రాణి, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పాసంగులపాటి పద్మావతి, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈ దొండేటి ఉమామహేశ్వరరావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని వేముల స్రవంతి, నీటిపారుదుల, ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యాలయంలో డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, మండల పశు వైద్యాలయంలో మండల వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్, బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద, బోనకల్- జగ్గయ్యపేట, బోనకల్ - చొప్పకట్లపాలెం, బోనకల్- ఖమ్మం ఆటో స్టాండ్ లో వద్ద ఎస్సై కడగండ్ల మధుబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమాలలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, వైఎస్ఆర్‌పి నాయకులు షేక్ మౌలాలి, ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

కారేపల్లి : ఎంపీడీవో కార్యాయంలో ఇంచార్జీ ఎంపీడీవో రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సంపత్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎన్. రాజారాం జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. సోసైటీ కార్యాలయంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ జెండా ఆవిష్కరణ చేశారు.

ఆటో వర్కర్స్ యూనియన్ గేటుకారేపల్లి అడ్డా ఆధ్వర్యంలో గురువారం కారేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో తివర్ణ పతాకాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల ఎగరవేశారు.

కల్లూరు : ఆర్డీవో కార్యాలయం ఆర్డీవో రాజేంద్ర గౌడ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎస్కే షాకీర్, పంచాయతీ ప్రత్యేక అధికారి డి.చంద్రశేఖర్, వైద్యాధికారి నవ్యకాంత్, ఎంపీడీవో డి.చంద్రశేఖర్, పశువైద్యాధికారి కే మమత, తహసిల్దార్ పులి సాంబశివుడు, జలవనరుల శాఖ ఎస్సీ ఆనంద్ కుమార్, ఈఈ లక్ష్మణరావు, సబ్ రిజిస్టర్ ఆనంద్, సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏఈ గణేష్, సొసైటీ అధ్యక్షుడు బాబోలు లక్ష్మణరావు, చెన్నూరు సొసైటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, పోచారం సొసైటీ అధ్యక్షుడు పెద్ద అంజయ్య, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ రాణి వారి కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నీరజ దేవి జెండా ఆవిష్కరించారు.

తల్లాడ : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడలో, కుర్రవల్లిలో, అన్నారుగూడెం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. విద్యార్థులకు మిఠాయిలు చాక్లెట్లు పంపిణీ చేశారు.

హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో...

ఖమ్మంరూరల్ : మండలంలోని కరుణగిరి వద్ద గల హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రవిమారుత్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్విజ్, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవిశంకర్ ప్రైమరీ హెచ్‌ఎం మల్లెం ప్రీతి, ప్రైమరీ ఇంచార్జ్ వి.చందన, జై.యకయ్యా, అడ్మిన్ సరస్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంపత్,ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆర్ఐలు ప్రసాద్, క్రాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జలగంనగర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీడీఓ కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మండల నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాదరావు, తాటి వెంకటేశ్వర్లు, ధనియాకుల రామయ్య, గాయత్రీ, రంజాన్, మోరబోయిన పుల్లయ్య, పేరాల వీరబాబు, గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. సీనియర్ నాయకుడు మెరుగు పుల్లయ్య జాతీయజెండాను ఆవిష్కరించారు.

ఖమ్మంకార్పొరేషన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలంలో రైతు వేదిక, ప్రైమరీ స్కూల్, పండితాపురం అంబేద్కర్ సెంటర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో

స్థానిక శ్రీరామ్ నగర్ ప్రాంతంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ మందడపు లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మొహరం నిషా బేగం, ఐద్వా కార్యదర్శి భాగం అజీతా, అధ్యక్షురాలు ఫరీదా, వెంకటలక్ష్మి, రజిత, లక్ష్మి లతా, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి విద్యానికేతన్‌లో...

ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న గీతాంజలి విద్యానికేతన్ స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు టీ పద్మ, పి అరుణ్, టీవీ అప్పారావు పాల్గొన్నారు.

ముదిగొండ : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ముదిగొండ ప్రభుత్వ కార్యాలయాలతోపాటు,ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు,పోలీస్ స్టేషన్, జూనియర్ కళాశాలలో స్వాతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి, ఎస్ఐ గజ్జెల నరేష్, మండల ప్రత్యేక అధికారి ఎన్ విజయలక్ష్మి, ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏవో మందుల రాధ, పిహెచ్సి వైద్యాధికారులు అంకం అరుణాదేవి, కె ధర్మేందర్, పశు వైద్యాధికారులు పి అశోక్, రమేష్ బాబు, ఐకెపి ఎపిఎం సిహెచ్ కల్పన, ఈజీఎస్ ఏపీఓ అడపాల రంగనాయకమ్మ, ముదిగొండ సొసైటీ ఛైర్మన్ తుపాకుల యలగొండస్వామి, వైస్ ఛైర్మన్ బట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



బోనకల్‌లో...



గీతాంజలిలో..



హార్వెస్టులో..



ఐద్వా ఆధ్వర్యంలో



ఖమ్మంరూరల్‌లో..



రెజొనెన్స్‌లో...



న్యూవిజన్‌లో...



జెండావిష్కరణ చేస్తున్న దయాకర్‌రెడ్డి



త్రివేణిలో...



శ్రీ చైతన్య....



సత్తుపల్లిలో...



నిర్మల్ హృదయ్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

ఊరి కోసం గోపాలకృష్ణ సహకారం..

నవతెలంగాణ-వేంసూరు



ఊరి కోసం తన వంతు సహకారం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ. మండల కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం కాలువలు మురికి నిల్వచేరి ఊరు ఊరు అనారోగ్యానికి గురై చికిత్స హాలో పొందుతున్న సమయంలో ముందుకు వచ్చి అన్ని వీధులలో తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో కాలువలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో పారిశుధ్య లోపించటం, ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

'నవతెలంగాణ' కార్యాలయంలో జెండావిష్కరణ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ దినపత్రిక ఖమ్మం ఎడిషన్ కార్యాలయంలో సంస్థ రీజనల్ మేనేజర్ జావిద్ గురువారం జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డెస్క్ ఇంచార్జ్ వీరేష్, సర్కులేషన్, రికవరీ ఇంచార్జ్ ఇరుగు వెంకటేశ్వర్లు, అకౌంటెంట్ శివారెడ్డి, ఏడీవీటీ బాధ్యులు నారాయణ, వీరారెడ్డి, మిషన్ సెక్షన్ ఇన్‌చార్జి భూక్య కృష్ణ, సబ్ ఎడిటర్ ఉపేంద్ర, సిబ్బంది బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకామాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగపర్చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డిప్యూటీ సీయం అన్నారు. అనంతరం జిల్లాలోని ప్రతిభ కనబరిచిన 135 మంది అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

పొంగులేటి క్యాంపు కార్యాలయంలో...

ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.

పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో

తెలంగాణ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ మామునూరు రాజేష్, గౌరవ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి నాగలక్ష్మి, సంఘం మాజీ అధ్యక్షులు నడింపల్లి వేంకటపతి రాజు, మల్లెల రవీంద్ర, ప్రసాద్, డీఏఓ రమేష్ రాజు, సభ్యులు రమణ శేఖర్, రాజ్యలక్ష్మి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

టీజీవో కార్యాలయంలో...

78వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా ఖమ్మం టీజీవో కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ మహిళా ప్రధాన కార్యదర్శి సుధారాణి, కృష్ణవేణి , డాక్టర్ రమేష్, డాక్టర్ హరీష్, పుష్పరాజ్, నవీన్ బాబు, తమ్మిశెట్టి శ్రీనివాస్, మోదుగు వెంకటేశ్వర్లు, ఫణి కుమార్, అంతోటి తిరుపతిరావు, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీ కళాశాల ఆటోస్టాండ్ వద్ద..

ఖమ్మం ఎస్బీఐటి కళాశాల వద్ద ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, ఆటో స్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ రుద్రాక్ష రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో..

ఖమ్మం జిల్లా ఆల్ కార్స్ డ్రైవర్స్ అసోసియేషన్(ఐఎన్టీయుసీ) ఆధ్వర్యంలో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం ప్రారంభం తుంబ్బురు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్.విజయవర్మ, జిల్లా సెక్రెటరీ జీవన్ సాగర్, ఖమ్మం జిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీ.పాపారావు, సహాయ కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాలిముల్ ఇస్లాం మదర్సాలో...

నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పిఏ సయ్యద్ ఇస్మాయిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ మహ్మద్, అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ, ట్రస్ట్ సభ్యులు సయ్యద్ యాకుబ్ పాష, ఖాజా ఖాన్, మగ్బూల్, అధ్యాపక సిబ్బంది, హాఫీజ్లు పాల్గొన్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో....

ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, గోవింద్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రతాప్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సైవెంకటేష్, పెనుబల్లి రైతు వేదిక వద్ద ఏవో ప్రసాదరాజు, అరుణోదయం స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్, లక్ష్య స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్, రమేష్ స్కై స్కూల్ రమేష్‌బాబు, వారి వారి కార్యాలయాలను జాతీయ జెండాను ఎగరవేశారు.

వైరాటౌన్ : వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు వీరమ్మ, పుచ్చకాయల కుమారి, నాగమణి, ప్రమీల, సరస్వతి, మణి, మార్తమ్మ, సౌజన్య, విజయ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను గురువారం ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మన్నే ఉషా శారద, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి సురేందర్, వ్యవసాయశాఖ కార్యాలయం నందు మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి,ఇం దిరా క్రాంతి పథకం కార్యాలయం నందు ఏపీఎం వెంక టేశ్వర్లు, విద్యుత్ కార్యాలయం నందు అసిస్టెంట్ ఇంజ నీర్ అనూష మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జమ లాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు కార్యనిర్వహణ అధికారి జగన్మోహన్‌రావు, మండల వనరుల కేంద్రం వద్ద, గురుకుల జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద ఎస్ఓ బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్, బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి సాకేత్‌రెడ్డి జాతీయ పతాకా న్ని ఎగురవేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పర పతి సంఘాల వద్ద సొసైటీ అధ్యక్షులు, రైతు వేదికల వద్ద విస్తరణ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు, ప్రైవేటు పాఠశాలల వద్ద పాఠశాలల యాజమాన్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశి వరావు, విశ్రాంతి ఉద్యోగుల భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధిర : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మధిరలో గురువారం ఘనంగా నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కార్యాలయం మధిర సిఐ మధు జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాంబాబు, కోర్టు ఆవరణలో జడ్జ్ టీ.కార్తీక్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయాకర్ జెండా ఆవిష్కరించారు. టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ సంధ్య, రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ లక్ష్మీ భార్గవి జెండాను ఎగురవేశారు. మధిరలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పలు పార్టీల కార్యాలయంలోనూ వేడుకలను నిర్వహించారు.


ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో


ఖమ్మం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో...


పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో


టీజీవో కార్యాలయంలో...


ఎస్‌బీఐటీ కళాశాల ఆటోస్టాండ్ వద్ద..


ఆల్ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో...


తాలిముల్ ఇస్లాం మదర్సాలో...


ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో...


పెనుబల్లి


వైరాటౌన్


ఎర్రుపాలెం


మధిర

గ్రామపంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన జొన్నలగడ్డ అశోక్ కుమార్ ఇటీవల జరిగిన బదిలీలలో బదిలీ అయ్యాడు. అదేవిధంగా ఎంపీటీసీ పదవీకాలం పూర్తిచేసుకున్న రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధను బదిలీ అయిన జొన్నలగడ్డ అశోక్ కుమార్‌ను రావినూతల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామస్తులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ గుమస్తా మరీదు పుల్లయ్య ఏఎన్ఎం లు సరోజ, కృష్ణవేణి, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు జోనిబోయిన గురవయ్య మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఎంపీ డబ్ల్యూ వర్కర్లు, మూడావత్ సైదా జొన్నలగడ్డ ధనమూర్తి మాజీ సర్పంచ్ షేక్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ అరెస్టులను ఖండించండి'

నవతెలంగాణ -కూసుమంచి

ఏజెన్సీ మండలాలకు నీరు అందించాలని రోలపాడు చెరువుని రిజర్వాయర్‌గా చేయాలని బయ్యారం చెరువునీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేయాలని తదితర డిమాండ్స్‌తో ముఖ్యమంత్రిని కలవడానికి వెళుతున్న న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు అవునూరి మదన్న తోపాటు తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి తదితరుల అక్రమ అరెస్టు చేశారు. వారిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో న్యూ డెమోక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి అందజేత

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని చిన్న కోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత సంవత్సరం 10వ తరగతి లో 9.5 మార్కులు సాధించిన భవాని చందనకు కట్టా వెంకట నర్సయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ గురువారం పాఠశాల జెండా వందన సందర్భంగా నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సండ్రా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తల్లాడ

మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వీరమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకటలాల్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసఫ్, జోనల్ కమిటీ చైర్మెన్‌లు దిరిశాల దాసురావు, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఇంజన్ కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మర్రి వెంకయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-బోనకల్



క్రమశిక్షణతో నిరంతరం సీపీఐ(ఎం) అభివృద్ధికి విశేషమైన కృషిచేసిన మహనీయుడు మర్రి వెంకయ్య అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నాన్న నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోనే ఆలపాడు గ్రామంలో మర్రి వెంకయ్య దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యనమదల విక్రం, చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. మర్రి వెంకయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మర్రి వెంకయ్య స్థూపానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా అమర జీవులు మర్రి నాగయ్య, మర్రి కోటయ్య, మర్రి చంద్రయ్య, స్తూపాలకు కూడా పూలమాల వేసి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ఆళ్లపాడు గ్రామంలో సీపీఐ(ఎం) అభివృద్ధికి మర్రి వెంకయ్య కుటుంబం ఎనలేని కృషి చేసిందన్నారు. సీపీఐ(ఎం) నాయకులు పారా వెంకటేశ్వరరావుతోపాటు గ్రామంలో మొట్టమొదటగా పార్టీలో చేరారు అన్నారు. పారా వెంకటేశ్వరరావు హత్యకు గురైన భయపడకుండా అనేక ఆటంకాలు ఎదుర్కొంటూ ముందుకు సాగారన్నారు. ఆళ్లపాడులో ఇద్దరు ముగ్గురు తో ప్రారంభమైన సీపీఐ(ఎం) సర్పంచిగా విజయం సాధించే వరకు ఎదిగిందన్నారు. మర్రి వెంకయ్య కుటుంబం నేటికీ పార్టీ జెండాలోనే జీవనం సాగిస్తున్నారన్నారు. కమ్యూనిస్టు అంటేనే కష్టాలని కానీ కొంతమంది ప్రలోభాలకు, పదవులకు, డబ్బులకు లొంగి వెళ్ళిపోతున్నారన్నారు. కానీ మర్రి వెంకయ్య కుటుంబం మాత్రం అటువంటి వాటికి దూరంగా ఉంటూ సీపీఐ(ఎం)ను ప్రాణంగా భావిస్తూ జీవిస్తూ వస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వెంకయ్య చేసిన కృషి కూడా మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిట్టు మోదు నాగేశ్వరరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, కిలారు సురేష్, సీపీఐ(ఎం) నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, సూర్యదేవర హనుమంతరావు, పారా లక్ష్మీనారాయణ, మందా సైదులు, ఏసు, పోగు బాబు, నల్లమల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకేన పవన్, బోళ్ళ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తోట చలపతి తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో జెండా పండుగ

నవతెలంగాణ-కామేపల్లి

మండలంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్, తాళ్ల గూడెం పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయికుమార్, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందనాలు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. వీరితో పాటు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అన్ని కార్యాలయాలతో పాటు పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు.







పలు విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టెండర్ రూట్స్ హెచ్ఎం. ఆసీమ, అకాడమిక్ ఇంచార్జ్ ఉషశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాలలో

బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్లో...

నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి. కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జి.ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్లో...

వైరాటౌన్ : వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎల్ నవీన జ్యోతి జాతీయ జెండాను ఎగుర వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్కూల్ స్థల పరిశీలన

నవతెలంగాణ-బోనకల్



మండల పరిధిలోని లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలోని ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదిత స్థలాన్ని ఆర్కిటెక్ ఇంజనీర్ల బృందం గురువారం పరిశీలించింది. అదేవిధంగా గురుకుల మోడల్ పాఠశాల ప్రతిపాదిత స్థలాన్ని కూడా వారు పరిశీలించారు. లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోనే సర్వేనెంబర్ 220లో 7 ఎకరాల భూమిని రెండు నెలల క్రితం మండల రెవెన్యూ అధికారులు ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 401 లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా గురుకుల మోడల్ పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేసి మండల రెవెన్యూ అధికారులు జిల్లా అధికారులకు నివేదిక పంపించారు. ఆ నివేదిక ప్రకారం ఆర్కిటెక్ ఇంజనీర్ల బృందం ఎస్.మనోజ్, నితిన్ ప్రతిపాదిత రెండు స్థలాలను పరిశీలించారు. తహసీల్దార్ అనిశెట్టి పొన్నం చందర్, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్‌లను వివరాలు అడిగి ఇంజనీర్ల బృందం తెలుసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని ఎంపిక చేసి ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు పంపించారు. రెండు స్థలాలను పరిశీలించిన ఆర్కిటెక్ ఇంజనీర్ల బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రస్తుతం మండలంలో ప్రభుత్వ భూమి లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలోనే ఉందని ఇంజనీర్ల బృందానికి వారు వివరించారు. వారి వెంట మండల సర్వేయర్ కృష్ణమూర్తి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పిఏ రాజేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని పేరువంచ ఉన్నత పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర రవీందర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన కుమారుడు "కీసర సాయి అన్వేష్‌రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్యాడ్స్, పెన్నులు 65 విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీసర రవీందర్‌రెడ్డి, పవన్ కళ్యాణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గాదె కిరణ్, పాశం శ్రీను, ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com



పత్రికా రంగంలో ప్రత్యేక శైలిని చాటిన శ్రీనివాస్

- 5వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పత్రికా రంగంలో విశ్లేషణాత్మక కథనాలు రాసి ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తూ పత్రికా రంగంలో ఒక ప్రత్యేక శైలిని రాళ్ల బండి శ్రీనివాస్ తన సొంతం చేసుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సీనియర్ పాత్రికేయులు రాళ్ల బండి శ్రీనివాస్ ఐదో వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్రరావు భవనం వద్ద శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ... ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లోతుగా అధ్యయనం చేసి శ్రీనివాస్ రాసిన కథనాలతో అధికారులు వెంటనే స్పందించే వారిని గుర్తు చేశారు. శ్రీనివాస్ లేని లోటు ఎవరూ తీర్చలేరని మచ్చ అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పాత్రికేయులు సతీష్ బాబు, సంతోష్ కుమార్, కిరణ్ రెడ్డి, పార్టీ నాయకులు మురళీకృష్ణ, రవి, తదితరులు పాల్గొని శ్రీనివాస చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎస్‌బీఐ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

ఎస్‌బీఐ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు, సేవా కార్యక్రమాలలో ముందుంటారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సెక్రటరీ కే.శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ కొత్తగూడెం యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సిబ్బందితో పాటు వినియోగదారులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రీజినల్ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లాడారు. రక్తదాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎం.సత్యనారాయణ, ఎల్‌డీఎం రాంరెడ్డి, చీఫ్ మేనేజర్లు రమేష్, ఇజాజ్, శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోచంపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

- శాంతినగర్ చెరువు అలుగుకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మణుగూరు

మండలంలోని పగిడేరు పంచాయతీ పరిధిలోని గ్రామం ప్రక్కనే ప్రవహిస్తున్న పోచంపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, వాగు వలన వచ్చే వరదను నివారించి గ్రామాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొడిశాల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పగిడేరు గ్రామంలో స్థానిక సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోచంపల్లి వాగు వలన వరద గ్రామంలో ప్రవహిస్తుందన్నారు. గ్రామంలో చేరిన నీరు ఊరిలోని ఉండడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వస్తున్నాయి అన్నారు. వరద నీరు నిలువ లేకుండా చేయాలని, బ్లీచింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామల్ల లెనిన్ బాబు, సమ్మక్క, కుంజా స్వరూప, రామ తులసి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సలెంట్‌లో ఘనంగా జెండా పండుగ

నవతెలంగాణ-మణుగూరు



పైలెట్ కాలనీ ఎక్సలెంట్ హై స్కూల్ బ్రాంచ్‌లో ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండి ఖాదర్ జాతీయ జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల చేసిన ఉద్యమాల గురించి సవివరంగా వివరించారు. అందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలలో వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు విచిత్ర వేషధారణ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీడీవో, ఏపీవోకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-టేకులపల్లి



78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా టేకులపల్లి ఎంపీడీవో జి.రవీంద్రరావు, ఏపీఓ కాలంగి శ్రీనివాసులు ఉత్తమ అవార్డు పత్రాన్ని గురువారం అందుకున్నట్లు తెలిపారు. ఉత్తమ అవార్డుకు డీఆర్‌డీఏ శాఖ తరపున ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఉత్తమ అవార్డు పత్రం సాధించుటకు మాకు సహకరించిన కార్యాలయ సిబ్బందికి, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మెరిట్ విద్యార్థులకు సీఆర్పీఎఫ్ సైకిళ్లు వితరణ

నవతెలంగాణ-చర్ల



సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ పామేడు పోలీసు స్టేషన్ పరిధి దర్మారం గ్రామంలో స్వాతంత్ర్య వేడుకల దినోత్సవం సందర్భంగా 151 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించి, ధర్మవరంలో చదివే మెరిట్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. దర్మారం గ్రామంలో ఉన్న 151 సీఆర్పీ ఎఫ్ బెటాలియన్ కార్యాలయంలో కమాండెంట్ రాజీవ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దర్మారం, కొండపల్లి, ధారెల్లి ఆశ్రమ పాఠశాలలకు చెందిన ఐదుగురు మెరిట్ విద్యార్థులకు రాజీవ్ కుమార్ చేతులు మీదుగా సైకిళు పంపిణీ చేశారు. మూడు ఆశ్రమ పాఠశాలలకు చెందిన 330 మంది విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

మహాత్ముల త్యాగఫలం స్వాతంత్ర్యం



- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పీఓ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భారత స్వాతంత్ర పోరాటంలో దేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, పండిత్ జవహర్లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం 78వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు విద్యార్థినీ, విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు, అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. తదుపరి విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఐటీడీఏ యూనిట్ అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎంజీసీసీ దావూద్, ఎస్ఓ/ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, హెచ్ఎస్ టీసీ ఉదయ్ కుమార్, డీటీఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంఓ రమణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగఫలమే నేటి స్వతంత్ర్యం : మున్సిపల్ కమిషనర్



మణుగూరు : అమరుల త్యాగఫలమే నేటి స్వతంత్ర్యం అని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (శ్రీ సత్యభాస్కర ఉన్నత పాఠశాల (మణుగూరు) నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ జోస్ నెడుంతుండం, పాఠశాల డైరెక్టర్ శ్రీ ముల్లంగి శివారెడ్డి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమామహేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేసి, మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐసాక్ థామస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు ఆటపాటలతో, నృత్యాలతో, దేశభక్తుల వేషా ధారణలో అందరినీ అలరించారు. విద్యార్థులు పిరమిడ్ వేసి అందరిని అబ్బురపరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీటీపీఎస్‌లో : భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి బీటీపీఎస్ సీఈ బిచ్చన్న పూలు వేసి, జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్లాంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఇంజనీర్లకు, ఫైర్ సిబ్బందికి, కార్మికులకు, జెన్కో కానిస్టేబుల్‌లకు ఆయన ప్రశంసాపత్రాలు అందచేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు సమకూర్చిన రూ.15000 సీఈ చేతుల మీదుగా నిరుపేదలకు అందజేశారు. కార్యక్రమంలో బి.శ్రీనివాస్, పార్వతి, ఎస్ఈలు రమణ మూర్తి, రాం ప్రసాద్, సూర్యనారాయణ, రమేష్ దేవ ప్రసాద్, తిరుపతి, డీఈలు, ఏఈలు, ఇంజనీర్ల సంఘాలు, కార్మిక సంఘాలు, ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

సింగరేణిలో : జీఎం కార్యాలయ ప్రాంగణం, కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ గాంధీజీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. వేదికను అలంకరించిన సభాధ్యక్షులు డీజీఎం(పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.రమేశ్‌కి, గౌరవ అతిథులు దుర్గం సుమతి రామచందర్‌కి, సేవ అధ్యక్షురాలు, మణుగూరు ఏరియా, ఎస్ఓ టు జీఎం డి.శ్యామ్ సుందర్‌కి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం శ్రీ డి.శ్యామ్ సుందర్, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి, రామచందర్, ఏజీఎం(సివిల్), వెంకటేశ్వర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు, సింగరేణి సేవ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఇల్లందు : ఏరియాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ కార్యాల యంలో చైర్మెన్ డివి, జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చంద్రభాను, పోలీస్ స్టేషన్లో సీఐ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తరువాత స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో జీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.

కోర్టు ఆవరణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఇల్లందు కోర్టు ఆవరణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ.ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉమామహేశ్వరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో : టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, చిల్లమల బాబు, కడారి నటరాజ్, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ, ఆవాజ్ ఆధ్వర్యంలో

సీఐటీయూ కార్యాలయం, బిల్డింగ్ అడ్డా, మైనార్టీ కాలేజీ, స్కూల్లలో జరిగిన జెండా ఆవిష్కరణలో సీఐటీయూ, ఆవాజ్ నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు, కామ నాగరాజు, ఎండీ మహమూద్, లక్ష్మణ్ పాసీ, బాబు, కోటేశ్వరరావు, పవన్ భద్రు, వెంకన్న, సత్యనారాయణ కోరి, రాము తదితరులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం : మండలంలోని నర్సాపురం గ్రామంలో గల సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. అనంతరం పాఠశాల భవన నిర్మాణ దాత సూదిరెడ్డి కుటుంబ సభ్యులు సూదిరెడ్డి ప్రదీప్ రెడ్డి, స్వాతి రెడ్డి కుమారులు విహాన్, విరాట్‌ల వితరణతో 2024 పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలను ప్రైజ్ మనీగా అందజేశారు. అదేవిధంగా రావులపల్లి రాంప్రసాద్, రావులపల్లి రవికుమార్ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కొండా ప్రణదీప్, కంప సాటి అవంతిలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహక బహుమతిని వారి మనవడు పృథ్వి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టేకులపల్లి : మండల వ్యాప్తంగా జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నాగ భవాని, ఎంపీడీవో జి.రవీంద్రరావు, సీఐ సురేష్, ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీ కార్యాలయంలో, వాడవాడలా జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయంలో పలువురు మాట్లాడారు.



కరకగూడెం : స్వాతంత్ర దినోత్సవ భాగంగా మండల వ్యాప్తంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. మండల ప్రజ పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ దేవ వర కుమార్, మండల జిల్లా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గడ్డం మంజుల, మండల ఆయుర్వేదం వైద్యశాలలో డాక్టర్ కుమార స్వామి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఘనంగా 78వ పంద్రాగస్టు వేడుకలు

అశ్వారావుపేట : ఆయిల్‌ఫెడ్ కార్యాలయాల్లో 78వ పంద్రాగస్టు వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. అశ్వారావుపేట డివిజనల్ కార్యాలయంలో ఫైనాన్స్ ఎక్జిక్యూటివ్ నాయుడు రాధాక్రిష్ణ, ఆయిల్ ఫాం పరిశ్రమలో మేనేజర్ మంద నాగబాబు, దమ్మపేట మండలం అప్పారావు పేటలో గల పరిశ్రమలో జి.కళ్యాణ్ గౌడ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమాల్లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్, సెక్యూర్టీ స్టాఫ్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వతంత్రను ఆస్వాదించారు.



ఎఫ్‌పీఓ కార్యాలయంలో...

అశ్వారావుపేటలో పామ్ ఆయిల్ ఫెడ్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో పంద్రాగస్ట్ వేడుకలను నిర్వహించారు. ఎఫ్‌పీఓ అధ్యక్షులు ఆళ్ళ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ బాధ్యులు తుమ్మూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, తుమ్మ రాంబాబు, దండు రామరాజు, కలపాల భద్రం, చెన్నారావులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో : తహశీల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేసారు. ఈయన ఇక్కడకు గతేడాది ఆగస్ట్ 15 నే ఇక్కడకు బదిలీ పై రావడం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పినపాక : తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కావ్య, సహకార సంఘం చైర్మెన్ రవి శేఖర్ వర్మ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పతాక ఆవిష్కరణ అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని, ఎందరో మహానుభావుల పోరాట ఫలితం కారణంగా భారతదేశానికి స్వాతంత్రం సాధించినట్లు తెలిపారు.



అశ్వాపురం : రెవెన్యూ, ఎంపీడీవో, విద్యాశాఖ, ఫారెస్ట్, పోలీస్ స్టేషన్, మహిళా సమైక్య, ఎన్ఆర్ఇజీఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఎగరవేశారు. అదేవిధంగా భార జల కర్మాగారంలో జీఎం జగ్గారావు జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె ఎఫెక్ట్..!

- ప్రభుత్వ ఆస్పత్రిలో పడకేసిన పారిశుధ్యం
- ఆస్పత్రికి వైద్యానికి వస్తే కొత్త రోగాలు
- కార్మికుల సమస్యలను పరిష్కరించి, ప్రజారోగ్యాన్ని కాపాడాలి
- సీఐటీయూ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఇప్పటికే పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది లేక ఆపసోపాలు పడుతున్న ప్రభుత్వ వైద్యంపై కార్మికుల సమ్మె మరింత ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల వేతనాలు చెల్లించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ తీరును వ్యతిరేకిస్తూ గత రెండు రోజులు నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. రెండు రోజులకే పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఆసుపత్రి మెడికల్ వ్యర్థాలతో కంపు కొడుతుంది. ఇప్పటికే ఏజెన్సీ వ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యం కోసం వస్తున్న రోగులకు ఆసుపత్రి వ్యర్థాలతో కొత్త రోగాలు అంటుకుంటాయని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం వ్యర్థాలతో దుర్వాసనలు వెదజల్లడంతో పాటు దోమలు స్వైర వ్యవహారం చేస్తున్నడంతో రోగులతో వచ్చిన సహాయకులు సైతం అనారోగ్య



పేషెంట్ చుట్టూ ఉన్న చెత్తా, చెదారం



అస్తవ్యస్థంగా ఉన్న ఆస్పత్రి ఆవరణం

బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రిలో పనిచేస్తే పారిశుధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ తదితర డిపార్ట్మెంట్లలో కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేసే సుమారు 100 మంది పైచిలుకు కార్మికులు ఒకేసారి సమ్మె బాట పట్టడంతో పారిశుధ్య సమస్య తలెత్తింది. కార్మికులు వేతనల కోసం సమ్మెకి దిగిన ప్రతి సందర్భంలో అరకొర వేతనాలు చెల్లించి తాత్కాలికంగా కార్మికులను శాంతింప చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపటం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని మెరుపు సమ్మెలోకి దిగిన కార్మికులు ఈ దఫా కాంట్రాక్టర్ నుండి శాశ్వత పరిష్కారం చూపిస్తే తప్ప సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించి, ప్రజారోగ్యం కాపాడాలి



ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పట్ల కాంట్రాక్టర్ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరి ఫలితంగానే ప్రభుత్వాసుపత్రికి ఈ పరిస్థితి ఏర్పడింది. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ కార్మికుల సమ్మెకు కారణం అయ్యారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి ఇటువంటి పరిస్థితి రావడానికి కార్మికులైన కాంట్రాక్టర్‌పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. కార్మికుల వేతనాల బకాయిల విషయం స్థానిక శాసనసభ్యులకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారితో పాటు డీసీహెచ్ దృష్టికి కూడా తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతోనే ప్రత్యామ్నాయం లేక కార్మికులు సమ్మె బాట పట్టారు. సమస్యలను పరిష్కరించి. సమ్మె విరమింప చేయాలి. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటన్ని మరింతగా ఉధృతం చేస్తాం.

- సీఐటీయూ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి



లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- అలరించిన చిన్నారుల కళారూప ప్రదర్శనలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ముందుగా జాతీయ పతాకాన్ని లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు ఆవిష్కరించి చిన్నారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించగా అనంతరం విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస ప్రసాద్ బాబు మాట్లాడారు. ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించడంతోపాటు వివిధ కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్‌తో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉరకలేసిన గోదావరి జలాలు

- ఇది నా అదృష్టంగా భావిస్తున్న
- పేజ్ వన్ పంప్ హౌస్ ప్రారంభోత్సంలో మంత్రి తుమ్మల

నవతెలంగాణ-అశ్వాపురం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలంలో గల బీజీ కొత్తూరు సమీపంలో నిర్మించిన సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ 1ని గురువారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్‌తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైలాను ప్రారంభించారు. అనంతరం ఫేస్ వన్ పంప్ హౌస్ మోటర్లు స్విచ్ ఆన్ చేసి నీళ్లను వదిలారు. కాలువలో ఉరకలేస్తున్న గంగమ్మ తల్లికి శాస్త్రోక్తకంగా పూజలు జరిపి పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న చోటా ఎత్తిపోతల ప్రాజెక్టు పంపు హౌస్‌ను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. దేశానికి ఎందరో మహనీయుల పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు ఈ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, బీజీ కొత్తూరు అంటే భీముడు పాదం మోపిన గ్రామమని, ఈ గ్రామంలో ఈ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణం చేయడం రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలోని రైతుల కష్టసుఖాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ మంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి సమక్షంలో సీతారామయ్య ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభించడం దీంట్లో జిల్లా మంత్రిగా తనను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టును ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలో 30 వేల కోట్లను రైతుల రుణమాఫీని చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వర్ రెడ్డి, ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, డిఈలు మస్తానావు, శ్రీనివాస్, రమేష్ అశ్వాపురం, మణుగూరు, పినపాక తహసీల్దార్లు స్వర్ణ, రాఘవరెడ్డి, సూర్యనారాయణ, ఎంపీడీవో వరప్రసాద్ నీటిపారుదల ఏఈలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి జన జాగరణ వంటా వార్పు

- రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి ములకపాడు గ్రామంలో గల యలమంచి సీతారామయ్య భవనంలో జన జాగరణ కార్యక్రమంలో భాగంగా ఆటపాట, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు అయినప్పటికీ రైతులు, వ్యవసాయ కార్మికులు బతుకుల్లో మార్పు లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండదని, పండించిన పంటకి రైతే ధర నిర్వహించే విధంగా చట్టాలు తీసుకొని రావాలన్నారు. కార్మికుల చట్టాలు, హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యకాస మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య



అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, బొల్లి సత్యనారాయణ, కాక కృష్ణ, వీర్రాజు, కల్లూరి దేవి, శ్రీను, ధర్మయ్య ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేసిన మాజీ జవాన్

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్ర్యం సాధిస్తే దేశ భద్రత కోసం బోర్డర్ లో ఎంతో నిఘా పెట్టి దేశాన్ని కాపాడుతూ దేశ రక్షణ సేవలో రైటర్ అయిన మాజీ సైనికుడు జూలపల్లి వెంకటేశ్వరావు, వేమల నరేష్‌తో కలసి 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యర్రగుంట ప్రధాన సెంటర్‌లో గల ఆర్‌టీసి బస్ స్టాండ్ దగ్గర జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 78 వ స్వాతంత్ర్య దినోత్సవాని ఓ జవాన్ తో కలసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఎంతో మంది త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం అని స్వాతంత్ర్య అమర వీరుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు హెడ్మాస్టర్ ఆనంద్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించాలి

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భోగినబోయిన

నవతెలంగాణ-చంద్రుగొండ

రావికంపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాన సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెండా పండుగ నిర్వహించారు. రావికంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగినబోయిన కోటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కోటేశ్వరావు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన అమరవీరులను స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడిచి దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలని దేశం కోసం అమరులైన వారు మనకు ఇచ్చిన ధైర్యంతో ముందుకు రావాలని ప్రతి ఒక్క మనిషి సాంప్రదాయాలను పాటిస్తూ నిజాయితీ గా నిబద్ధతతో కూడిన వ్యక్తిగా మెలగాలని మహిళలను గౌరవిస్తూ విద్యార్థుల పట్ల ప్రేమ ఆప్యాయత అనురాగాలను చూపాలని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి

నవ తెలంగాణ- టేకులపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్‌బిఐ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆపశృతి జరిగింది. వివరాలు విలా ఉన్నాయి. టేకులపల్లి ఎస్‌బిఐలో సింగరేణి మండలం జేత్రాం తండాకు చెందిన కేలోత్ నరేష్ బ్యాంకులో ఎఫ్‌ఓఎస్ అవుట్ సోర్స్ ఉద్యోగిగా గత కొద్ది కాలం నుండి పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసేందుకు బ్యాంకు డాబాపైకి జెండా ఇనుప కర్ర తీసుకెళ్తుండగా హైటెన్షన్ 33/11 కె.వి లైన్ వైర్ తగిలి షాక్ కు గురై బాడీ మొత్తం కాలిపోయి కింద పడిపోయాడు. వెంటనే గమనించిన బ్యాంకు మేనేజర్ తన సొంత కారులో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంద్రాగస్ట్ వేడుకలు



నవతెలంగాణ-అశ్వారావుపేట

78వ, పంద్రాగస్ట్ వేడుకలను అశ్వారావుపేటలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అశ్వారావుపేట అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, నార్లపాటి రాములు పాల్గొన్నారు.

అప్పారావు మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటు

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -బూర్గంపాడు

సీపీఐ(ఎం) పట్ల నమ్మకమైన విశ్వాసం కలిగిన కార్యకర్తగా పనిచేస్తున్న సుందరయ్యనగరంకు చెందిన గుండం గట్టు అప్పారావు మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మృతదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుండం గట్టు అప్పారావు పార్టీలో ఎంతో నమ్మకంగా వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, భయ్యా రాము, పార్టీ సభ్యులు పాపినేని చంద్రావు, పాలపాటి వేణు, ఎండి హుస్సేన్, కౌవులూరి నాగమణి, ఇలా సాగరు, రజిని పాల్గొన్నారు.



స్వాతంత్ర్య ఫలాలను హరిస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు

నవతెలంగాణ -చర్ల

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య బానిస సంకెళ్లను తెంచుకొని సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను బ్రాహ్మణీయ బీజేపీ నిరుపేదలకు అందనివ్వట్లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చా రామారావు విమర్శించారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిఎస్ రామయ్య భవన్ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 8వ దశాబ్దంలోకి అడుగేస్తున్న ఈ రోజుల్లో కూడా నిరుపేదలకు సరైన విద్యా వైద్యంతో పాటు మౌలిక సదుపాయాలు ఏవి సరిగా అందటం లేదని ఆయన నిప్పులు చెరిగారు. తొలుత దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుకంటి సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ బందెల చంటి, సరోని పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ఖమ్మం కోర్టు ప్రాంగణంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజాగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నమైనదని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. పరస్పరం సహకారంతో ముందుకు సాగలన్నారు. ఆగస్టు 15న సందర్భంగా న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు న్యాయమూర్తి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వెంపటి అపర్ణ, ఎం. అర్చన, డి. రాంప్రసాద్ రావు, కె.వి.చంద్రశేఖర్ రావు, ఎం.కల్పన, కాసరగడ్డ దీప, బిక్కం రజని, ఏపూరి బిందుప్రియా, రాళ్ళబండి శాంతిలత, వినుకొండ మాధవి న్యాయమూర్తులతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గంతో పాటు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు బారిగా హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రవాస భారతీయుడి ఉదారత....

నవతెలంగాణ - అశ్వారావుపేట

సొంత లాభం కొంత మానుకుని
పొరుగు వానికి తోడుపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్

అన్న గురజాడ హిత వాక్యాన్ని సార్థకత చేస్తూ స్థానిక బాల్య స్నేహితునితో కలిసి ప్రవాస భారతీయుడు ఒకరు తాను పదోతరగతి వరకు చదివిన పాఠశాలకు కంప్యూటర్ ఒకటి వితరణ చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లా అమరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990 - 1991లో పదో తరగతి బ్యాచ్ కు చెందిన రామ చక్రధర్ రావు గంజి (ఉప్పేరు), రవీంద్రనాథ్ వల్లాల (రాజీవ్ నగర్)లు బాల్యం స్నేహితులు. ఇందులో చక్రధర్ ప్రస్తుతం అమెరికాలో ప్రైవేట్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. రవీంద్ర గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో ప్రభుత్వ ఉద్యోగి గా స్థిరపడ్డారు. వీరు ఇరువురు తాము చదివిన పాఠశాలకు ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని అనుకుని ఆ పాఠశాలకు కంప్యూటర్ అత్యవసరం ఉందని తెలియడంతో రూ.20 వేలు వ్యయంలో కంప్యూటర్ కొనుగోలు చేసి ప్రధానోపాధ్యాయులు ఎం.వి.సత్య నారాయణకు రవీంద్రనాథ్ తల్లిదండ్రులు రాధాక్రిష్ణ మూర్తి దంపతులచే అప్పగించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటలైజేషన్ యుగం అయినందున ఈ కంప్యూటర్ పాఠశాలకు ఎంతో ప్రయోజనం కరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేసారు. పాఠశాల సిబ్బంది పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కొత్త గనులతోనే భవిష్యత్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో సింగరేణి చైర్మెన్ ఎన్.బలరామ్



నవతెలంగాణ -కొత్తగూడెం

సింగరేణిలో పాత బొగ్గు గనులు మూతపడుతున్న కొద్ది కొత్త గనుల కోసం అన్వేషణ చేస్తున్నామని, నూ తన బొగ్గు గనుల అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తన్నట్లు చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ తెలిపారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. అనంతరం చైర్మెన్ ఎన్.బలరాం మాట్లాడుతూ మన దేశం అనేక మంది పోరాట యోధులు, త్యాగ ధనులు చేసిన అవిశ్రాంత ఉద్యమాల ఫలితంగా విముక్తి పొందిందని తెలిపారు. దేశభక్తులు చేసిన పోరాటం వల్లనే నేడు మనం ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ముందుకు పోతున్నాము. 78 సంవత్సరాల కాలంలో మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతోంది. భారత్ నేడు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ఐదు అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలుస్తోందని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని యువశక్తి యువ మేధోశక్తి మనదేశంలో ఉందన్నారు. మన దేశ విద్యుత్ అవసరాల కోసం మనం ఏటా సుమారు 1000 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాం, కానీ దేశానికి అవసరమైన థర్మల్ విద్యుత్తుకు ఇది సరిపోవడం లేదు, కాబట్టి ఇతర దేశాల నుంచి ప్రతి ఏడాది దాదాపు 180-200 మిలియన్ టన్నుల బొగ్గును దిగుమతి చేసుకుంటున్నాము. మన సింగరేణి సంస్థ 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించింది. అలాగే ఈ ఏడాది మన సింగరేణి సంస్థ 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిని సాధించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది. మార్కెట్లో మన ఏకఛత్రాధిపత్యం నడిచే పరిస్థితి లేదు, నేడు దేశ బొగ్గు అవసరాల కోసం అనేక ప్రభుత్వ ప్రయివేటు కంపెనీల వారు కూడా బొగ్గు బ్లాకులను చేపట్టి మనతో పాటు పోటీ మార్కెట్లో నిలబడుతున్నారు. మన ప్రస్తుత పని విధానం మారాలి. షిఫ్ట్ కి ఉన్న ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన సంస్థలో పాత గనులు మూత పడుతుండగా, కొత్త గనులకోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ఏడాది మనం నాలుగు ప్రాజెక్టులను ప్రారంభించుకోవాల్సి ఉంది. వీటిలో ఒకటి ఒడిశా రాష్ట్రంలో నైనీ బ్లాక్ అన్ని సానుకూలంగా జరిగితే, మరో మూడు నెలల్లో నైనీ బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. ఈ ఏడాది కనీసం మిలియన్ టన్నుల బొగ్గును అక్కడ నుంచి ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. కొత్తగూడెంలోని వీకే ఓపెన్ కాస్ట్ గని, ఇల్లెందులోని రొంపేడు ఓపెన్ కాస్ట్ గని, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓపెన్ కాస్ట్ గనులను ఈ ఏడాది ప్రారంభించ బోతున్నామని తెలిపారు. ఇక కార్మికులకు సంక్షేమ కార్యక్రమాల విషయాల్లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమం లో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్ (ఆపరేషన్స్) అండ్ (పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి, కన్వీనర్ పి.సామ్యూల్ సుధాకర్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉత్తమ కార్మికులు పాల్గొన్నారు.

సమ్మె కార్మికుల జెండావిష్కరణ

నాలుగు నెలలుగా ఖాళీ కడుపుతో ఉన్న ఆస్పత్రి కార్మికులు : ఎంబీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఏరియా హాస్పిటల్ కార్మికులు మూడో రోజు సమ్మెలో భాగంగా శిబిరంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికులు అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నరసారెడ్డి ఎగురవేశారు. అనంతరం ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న సుమారు వందమంది కాంట్రాక్ట్ కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఖాళీ కడుపులతో అర్థాకలితో జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు.ఈ క్రమంలో వారికి ఏ మార్గము లేక అనివార్య పరిస్థితులలో సమ్మెకు దిగారని చెప్పారు. కానీ ప్రభుత్వంగాని, అధికారులు గానీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి కొనసాగించటం లేదని ఇది చాలా విచారించ దగిన విషయం అన్నారు. ఇది సరైన విధానం కాదని, వారికి ఇచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడం వల్ల వారు వీధులపాలు కావలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా స్వాతంత్ర్య దినోత్సవం చేసుకోవడమే కాకుండా అందరికీ స్వాతంత్ర్యం వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీపీఐ నాయకులు సాధన పల్లి సతీష్, సీఐటీయూ నాయకులు నాగరాజు, లక్ష్మణ్, అప్పారి రాము, సీపీఐ నాయకులు కృష్ణయ్య, కార్మిక సంఘం నాయకులు, రమాదేవి, రమణమ్మ నాగరాజు, నిర్మల, కుమారి, గీత, నరసింహారావు, భాస్కర్, రమేష్, వరలక్ష్మి, మెహబూబ్, కార్మికులందరూ పాల్గొన్నారు.



మువ్వన్నెల జెండా రెపరెపలు



మండల వ్యాప్తంగా జెండా పండుగ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ అధికారిక లాంఛనాల ప్రకారం గౌరవ వందనం స్వీకరించి మువ్వన్నెల జెండా ఎగురువేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ సునందనరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై గణేష్, మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం హేమంతిని, రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి కమల, దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ నవ్య శ్రీ, పర్ణశాల, దుమ్ముగూడెం, నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు రేణుక రెడ్డి, పుల్లారెడ్డి, సుభాష్, దుమ్ముగూడెం పిఏసిఎస్ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు కిలిమి ఎల్లారెడ్డిలు మువ్వన్నెల జెండా ఎగురవేయగా ఆయా బ్యాంకు కార్యాలయాల్లో బ్యాంకు మేనేజర్లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, గిరిజన వసతి గృహాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు, పశు వైద్య కేంద్రాలలో వైద్య సిబ్బంది, పర్ణశాల రామాలయంలో ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్‌లు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి (సత్యాలు), కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్, దుమ్ముగూడెం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సేవా డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి జెండా ఎగురవేసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. లక్ష్మీ నగరం గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన భారతదేశ చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో గత ఏడాది పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్ల వెంకటేశ్వర్లు పారితోషిక బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య వేడుకలను ఉద్దేశించి తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి తెల్లం సీతమ్మ, గిర్దావర్లు లక్ష్మయ్య, కల్లూరు వెంకటేశ్వర్లు, ఏవో నవీన్ కుమార్, ఈజీఎస్ ఏపీఓ సుకన్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పతకావిష్కరణ



చంద్రుగొండ : మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులచే జెండావిష్కరణ జరిగింది.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- బూర్గంపాడు

మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల బాగంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి, మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయతీ నందు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జములారెడ్డి, సొసైటీ కార్యాలయం నందు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ స్వామి, ఐసిడిఎస్ కార్యా లయం నందు సీడీపీవో ప్రమీలా, ఏఎంసీ కార్యాలయం నందు గ్రేడ్ త్రీ ఇన్చార్జ్ దుగ్గిరాల నిర్మల, ఐకేపీ కార్యాల యంలో ఏపీఎం నాగార్జున, సారపాక పశువైద్యశాల నందు పశువైద్యులు బాలకృష్ణ, బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు, మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏఈవో జెవిడి ప్రసాద్, మోరంపల్లి బంజర్ రైతు వేదిక నందు మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి భవాని, గ్రామ పంచాయితీలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నందు ఘనంగా జాతీయ జెండాను ఎగుర వేసి ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

మండల కేంద్రంలోని న్యూసెంచరీ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్ లైక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల నందు జాతీయ సమైక్యత నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. విద్యార్థుల వేశాధరణ ఆకట్టుకుంది. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి జాతీయ జెండాను బూర్గంపాడు సెంటర్ నందు ఎగర వేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బూర్గంపాడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీ ల్దార్ ముజాహిద్ జాతీయ జెండాను ఎగురవేశారు. నాగినే నిప్రోలు రెడ్డిపాలెంలోని శాంతి విద్యా నికేతన్ స్కూల్లో కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రుగొండ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గానుగపాడు గ్రామానికి చెందిన మేడరాజుల నరసింహారావు సరస్వతి విగ్రహాన్ని పాఠశాలలో ప్రతిష్ఠించారు. దీనిని ప్రధానోపాధ్యాయుడు సూర్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎంతో మంది దాతలు సహకరిస్తున్నారు.

ఆపద్బాంధవుడు దేవా

- సమస్యలు ఎక్కడ ఉంటే తాను అక్కడే
- ప్రశంసించని వారు ఉండని వ్యక్తి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది



నవతెలంగాణ -దుమ్ముగూడెం

ఆ యువకుడు కుల మత భేదాలు దరిచేరనీయని దయా హృదయం.... సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడే తాను అంటూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ దయా హృదయం చాటే వ్యక్తిత్వం ఆయన సొంతం... అయన చేస్తున్న సేవలను ప్రశంసించిన వారు ఉండరు. అంటే అతియో శక్తి లేదు. ఆ యువకుడు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ సోషల్ మీడియా చైర్మెన్ గా పనిచేసి రాష్ట్రస్థాయిలో తనదైన ముద్ర వేసుకుని ప్రజాసేవే పరమావధిగా విస్తృత సేవలు అందిస్తున్నాడు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కనుబుద్ధి దేవా జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ చైర్మన్. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూనే ఎవరికైనా ఆపద వస్తే చాలు తన కష్టంలా భావించి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడు. విపత్తులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎంతోమందికి తనకు పరిచయం ఉన్న వ్యక్తులతో ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడంతోపాటు, వైద్య సేవలు అందిస్తుంటాడు. ఇటీవల అధిక వర్షాలతో ముంపుకు గురైన సంగ్యం గ్రామాన్ని అధికారులతో సందర్శించి వారికి అండగా నిలిచారు. దీంతోపాటు చిన్న బండిరేవు గ్రామానికి గణప సత్యం అనే నిరుపేదకు గూడు కట్టించేందుకు ముందుకు వచ్చారు. తాజాగా చర్ల మండలం గన్నవరం కాలనీకి చెందిన వెట్టి కృష్ణ డెంగ్యూ ఫీవర్ తో గురువారం ఉదయం భద్రాచలం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి నందు జాయిన్ అయ్యాడు. జ్వరం అధికం అవ్వడంతో ప్లేట్లెట్స్ 19 వేలకు చేరుకోవడంతో అత్యవసరంగా ప్లేట్లెట్స్ ఎక్కించాలని వైద్యులు సూచించారు. వెంటనే వారి బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న దేవా స్పందించి బ్లడ్ బ్యాంక్ నందు బి పాజిటివ్ గ్రూప్ రక్తదానం చేసి ఆయన దయా హృదయం చాటుకున్నారు. ఏది ఏమైనా యువకుడిగా దేవా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారని చెప్పవచ్చు.



పట్టణంలో పలుచోట్ల జెండా పండుగ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణంలో పలుచోట్ల 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జెండా ఆవిష్కరణ చేశారు. సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ నందు ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ భద్రాచలం ప్రెసిడెంట్ దారా బాలాజీ రావు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హవీలా, సిపిడిసి సెక్రటరీ డాక్టర్ భూసి రెడ్డి శంకర్ రెడ్డి, మెంబర్స్ ధనేశ్వర రావు, శంకర్రావు, పూర్వ విద్యార్థుల ప్రెసిడెంట్ డాక్టర్ కామేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గిరి ప్రసాద్, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భద్రాచలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టి నీడు రామలింగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీతారామరెడ్డి, ట్రెజరర్ రమేష్, క్లబ్ నెంబర్ సూర్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ లైన్ జగదీష్, దేశప్ప, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన రోటరీ క్లబ్ భద్రాచలం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణంలోని స్థానిక సెయింట్ పాల్స్ స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ ఎప్పుడూ పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నం చేస్తుందన్నారు. దానిలో భాగంగా మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రోగ్రాం చైర్మెన్ పాస్ట్ ప్రెసిడెంట్ అబ్రహం, సెక్రటరీ విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు, రఫీ, మధు, అజయ్ కుమార్, వసంతరావు, సభ్యులు చలపతి, వైస్ ప్రెసిడెంట్ అజీమ్ పాషా, శేషుకుమార్, కొత్త రామకృష్ణ, భద్రం, సీతా రామరాజు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మగ తెలుగు దినపత్రిక
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

మోడీ నిరంకుశ పాలన నశించాలి : ఐద్వా



నవతెలంగాణ-కొత్తగూడెం

మోడీ నిరంకుశ పాలన నశించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి అన్నారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కొత్తగూడెం టౌన్ 10వ మహాసభ రామ టాకీస్ ఏరియాలోని మంచికంటి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మహాసభ అప్పికట్ల జయ శ్రీ, అన్నవరపు ఇందిరా అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జెండా విష్కరణ చేసి మహాసభలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో మహిళలకు మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. బీజేపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, మూడు నెలల పాప నుండి 60 ఏండ్ల వృద్ధురాలు వరకూ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో అత్యంత క్రూరంగా మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసినా మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నారులపై దారుణాలు, దేశ సంపద మొత్తం అంబానీ, ఆధానీలకి దారపోస్తూ దేశంలో రోజు రోజుకు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ఉన్నారన్నారు. పదవ పట్టణ మహాసభ అట్టాసంగా జరిపి, నూతన కమిటీని ఎన్నుకోబోతున్నామని తెలిపారు. అనంతరం ఈ మూడు సంవత్సరాల కాలంలో ఐద్వా పనితీరుపై కార్యదర్శి నివేదిక సందకూరి లక్ష్మి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు జనుమాల మహేశ్వరి, అన్నవరపు పద్మ, శ్యామల రమ, నందిపాటి రజిత, సువర్ణ, నాగ దుర్గ, మీనా, రుబీనా, రామ కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపురం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జండా ఆవిష్కరించి, అనంతరం మాట్లాడారు. ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పిల్లలు చక్కటి విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మిడ్డేమీల్స్‌తో పాటు దాతల సహకారంతో పుస్తకాలు, వాటర్ బాటిల్స్, పెన్నులు అందిస్తునట్టు తెలిపారు. స్కూల్‌లో పిల్లలకు కావసిన అన్నీ సౌకర్యాలు దాతల సహకారంతో కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైన బడిఈడు పిల్లలు ఉంటే పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మెన్ టి.అంజమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, విజయ్, రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



నవతెలంగాణ-బోనకల్

78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోనే వివిధ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభా విద్యార్థులకు దాతలు నగద బహుమతులను గురువారం అందజేశారు. చిరునోముల ఉన్నత పాఠశాలలోనే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనపరచిన ఐదుగురు విద్యార్థులకు 1989 సంవత్సరపు 10వ తరగతి బ్యాచ్ 500 రూపాయల చొప్పున ప్రకటించిన నగదు బహుమతిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తెనపల్లి దుర్గాప్రసాద్ అందజేశారు.

ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలలో....

మండల పరిధిలోని ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత వాసిరెడ్డి మోహన్ రావు 2023-24 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, గత విద్యా సంవత్సరంలో అటెండెన్స్ లో ఫస్ట్, సెకండ్ స్థానంలో ఉన్న విద్యార్థులకు బ్యాగులు వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. వీటిని టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పిల్లలమర్రి వెంకట అప్పారావు విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనకండ్ల భాగ్యలక్ష్మి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ పాఠశాలకు ఐదువేలు ఆర్థిక సాయం

బోనకల్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలకు హేమలత ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయల నగదును బోనకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ పాషా గురువారం అందజేశారు. విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించడం, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపటానికి ఈ నగద అందజేస్తున్నట్లు పాషా తెలిపారు.

కలకోట ఉన్నత పాఠశాలలో...

మండల పరిధిలోని కలకోట ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత తహసిల్దార్ మారేపల్లి వెంకటకృష్ణయ్య గత విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగవ స్థానాలను సాధించిన ఎం పూజిత, షేక్ హుజఫా, పి కార్తీక్, వై సుధ లకు ఘనంగా సన్మానం చేసి మేమెంటో లు అందజేశారు. అదేవిధంగా పాఠశాల కు విలువైన మైక్ సెట్ ను వారి నాన్న మారేపల్లి రామయ్య జ్ఞాపకర్థం అందజేశారు. దాత కలకోట పంతులమ్మ గా పిలువబడే సత్యవతి పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన మొగిలిపువ్వు పూజిత కు రూ. 5000 ల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారెల్లి సునీల్ కుమార్, సాల్మన్ రాజు, శ్రీనివాస్ రావు, ఎంవి. కోటేశ్వరరావు, సుధాకర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చెవుల మహేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నవతెలంగాణ-ఖమ్మం

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఖమ్మం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించగా, మలబార్ గోల్డ్ డైమండ్ సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ , డాక్టర్ చంద్రశేఖర్, చైర్మెన్ డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రాణాలు కాపాడేందుకు రక్తం చాలా అవసరమని రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు.

ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పురస్కారాలు

నవతెలంగాణ-ఖమ్మం

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్పీడిసిఎల్ కంపెనీ పరిధిలో ఉత్తమమైన సేవలందించిన ఉద్యోగులకు వరంగల్ సిఎండి చేతుల మీదుగా పురస్కారాలు అందించారు. ఉత్తమ సేవలు పొందిన అధికారులు వైరా డివిజన్ ఆఫీస్ జెఏవో సిహెచ్. ప్రభాకర్‌రావు, కొత్తలింగాల సెక్షన్ ఏఈ ఎన్. శ్రీనివాసులు, ఎంఆర్టీ డివిజన్ ఫోర్‌మెన్ ఎం.శ్రీనివాసరావు, ఎర్రుపాలెం సెక్షన్ జెఎల్‌ఎం వంశీ వీరుకి సీఎండీ చేతుల మీదుగా సేవ పురస్కారం అందుకున్న సందర్భంగా ఖమ్మం సర్కిల్ తరపున సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.సురేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

బెస్ట్ కేర్‌గా కట్టకూరి ఉపేందర్‌కు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ గ్రామానికి చెందిన కట్టకూరి ఉపేందర్ ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో మాత శిశు విభాగంలో రోగులకు విశిష్ట సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. ఉపేందర్ విధులను గుర్తించి బెస్ట్ కేర్‌గా ఎంపిక చేసి గురువారం జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్‌ఎంఓ అభినందిస్తూ ఉత్తమ ప్రశంసపత్రాన్ని ఉపేందర్‌కు అందజేశారు. ఆస్పత్రిలో బెస్ట్ కేర్‌గా ఎంపికై, ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న కట్టకూరి ఉపేందర్‌ను, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులతోపాటు, ముదిగొండకు చెందిన శ్రేయోభిలాషులు, గ్రామస్తులు, పలువురు ఉపేందర్‌ను, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయురాలకు వీడ్కోలు సన్మానం

ఎర్రుపాలెం : ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై బదిలీ అయిన ఉపాధ్యాయురాలును గ్రామస్తులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండెం సత్యనారాయణరెడ్డి, సామినేని గిరిధర్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు కొమ్మురు గోపాలరావు, కొల్లు శ్రీనివాసరావు, చెరుకుపల్లి జగన్నాధరావు, పగడాల రామారావు, గుజ్జర్లపూడి రామారావు, షేక్ నాగుల్ మీరా, పెండ్లి నారాయణరావు, గ్యార కొండలరావు, గుజ్జర్ల పూడి రామారావు, గ్యార అమర్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని బుడ్డగూడెం ప్రాథమిక పాఠశాల నందు మదర్ ఎన్జీవో వ్యవ స్థాపకులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రైబల్ విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీ, విద్యార్థులకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ ట్రైబల్ పాఠశాల అభివద్ధికి తోడ్పాటుగా మదర్ ఎన్జీవో ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వర్, రవి, గ్రామస్తులు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ బేబీ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'సీతారామ' పంపుహౌస్ ప్రారంభించుకోవడం శుభపరిణామం

- ప్రాజెక్టుల రీడిజైన్ వల్ల కోట్లు సంపాదించుకోవచ్చన్నదే కేసీఆర్, హరీష్ ఆలోచన
- పూసుగూడెం పంపుహౌస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



నవతెలంగాణ-ములకలపల్లి

ఉమ్మడి జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌ను ప్రారంభించుకోవడం శుభపరిణామమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద పంపుహౌస్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఫ్లోరైడ్ ప్రభావిత నల్గొండ జిల్లాలో చాలా ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయి, జిల్లాకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తిచేయాలని వచ్చామన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి సాగునీటి ప్రాజెక్టులపై లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు దీక్షలు చేస్తున్నారన్నారు. సీఎంగా మంత్రిగా హరీష్ రావు ఉన్నప్పటికీ పార్టీ ఎమ్మెల్యేలు నీళ్ల కావాలని అడగలేదన్నారు. కేసీఆర్ ఆయన అల్లుడు బోగస్ మాటలు చెబుతున్నారనే ఆ ఎమ్మెల్యేలకు తెలుసునన్నారు. చిత్తం శివుడిపై భక్తి చెప్పులపై ఉన్నట్లు కేసీఆర్, హరీష్ రావులు ప్రాజెక్టుల రీడిజైన్ వల్ల వేల కోట్లు సంపాదించుకోవచ్చన్నదే వారి ఆలోచన అన్నారు. సాగునీళ్లు ఇవ్వాలన్న ఆలోచన కేసీఆర్, హరీష్ రావుకు లేదన్నారు. కేసీఆర్ చెల్లని రూపాయలని అన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను ఇస్తే కృష్ణా జలాలపై ఆధారపడే అవసరం ఉండదని తుమ్మల చెప్పారన్నారు. మంత్రి ఉత్తమ్ ప్రతి రెండువారాలకు ఒకసారి సమీక్ష చేసి శ్రద్ధ చూపారన్నారు. సాగునీటి వినియోగంలో కేసీఆర్ అసమర్థతను ప్రధాని మోడీకి వివరించామని, నేనూ ఉత్తమ్ కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రిని స్వయంగా కలిశామన్నారు. నాయకులతో పాటు రైతులు కూడా ప్రాజెక్టు పూర్తికోసం ముందుకు వచ్చారన్నారు.

రైతాంగానికి అండగా నిలవాలన్నదే లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర రైతాంగానికి ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో తుమ్మల పాల్గన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాటాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య జీవితం అన్నారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచాలనే నినాదంతో ఈ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తోంది అన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియచేయడానికి చాలా సంతోష పడుతున్నానన్నారు. జిల్లాలో 2023-24 యాసంగి కాలానికి ఒక లక్షా 77 వేల 646 మంది రైతులకు 268 కోట్ల 16 లక్షల 88 వేలు రైతుభరోసా పథకంలో భాగంగా నిధులను నేరుగా రైతుల ఖాతాలో జమ చేశామని, 2024-25 వానాకాలం రైతు భరోసా పథకంపై ఇంకా మార్గదర్శకాలు రావాల్సి ఉందాన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరప్రదాయిని, ఒకసారి పెట్టుబడి పెడితే 30 సంవత్సరాల వరకు పంట తీసుకునే ఏకైక పంట పామాయిల్ అన్నారు. పామాయిల్, కోకో సాగులో రాష్ట్రంలో మన జిల్లా ప్రథమస్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలో 65 వేల 687 ఎకరాలలో పామాయిల్ పంట సాగవుతున్నది అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంతో గోదావరి జలాల సద్వినియోగంతో రెండు పంటలకు పుష్కలంగా సాగు నీరందించేందుకు రూ.13 వేల 58 కోట్లతో సీతారామ ఎత్తిపోతల పథకం చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అశ్వారావు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా అధికారులు పాల్గన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణకు ఉండాలి...

- శ్రీ విద్య సంస్థల యాజమాన్యం



నవతెలంగాణ -కొత్తగూడెం

చదువుతో పాటు క్రమ శిక్షణకు ఉండాలని శ్రీ విద్య సంస్థల చైర్మెన్ వెంకట చౌదరీ, సిఈవో చైతన్య కృష్ణ అన్నారు. కొత్తగూడెం శ్రీవిద్య విద్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాజ్య లక్ష్మీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరు కాగా, విద్యా సంస్థల చైర్మన్ మేదర మెట్ల చౌదరీ , సిఈవో చైతన్య కృష్ణ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా ఏర్పాటు చేసిన సువిశాలమైన క్రీడా ప్రాంగనం లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రాజ్య లక్ష్మీ మాట్లాడుతూ విద్య భ్యాసనతో పాటు క్రీడకున్న ప్రాధాన్యతను, దాని వల్ల కలిగే శారీరక, మానసిక ఉల్లాసం గురించి వివరించారు. ఇంత మంచి క్రీడా ప్రాంగనాన్ని ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం చైర్మన్ వెంకట చౌదరీ, సిఈవో చైతన్య కృష్ణ మాట్లాడుతూ చదువుతో పాటు క్రమ శిక్షణకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని అన్ని విభాగాలలో శ్రీవిద్య విద్యార్థులు ప్రత్యేకతను కలిగి ఉండాలని తల్లిదండ్రులు తమ బాధ్యతగా సహకరించాలని కోరారు. ప్రిన్సిపల్ ఎన్. నిరుపమ స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను, రేపటి బావి తరమైన పౌరులుగా ఉన్న విద్యార్థులు అదే స్ఫూర్తిని కొనసాగించవల్సిందిగా కోరారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యర్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు.

సాయి ఎక్స్‌లెంట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జూలూరుపాడు

మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవాలు నిర్వహించగా ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ పేద పిల్లలకు అదే విధంగా అన్ని రకాల వర్గాలకు అన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నిర్వహించి ఇక్కడ మంచి విజయం అందించడం జరుగుతుందన్నారు. నవోదయ గురుకులంలో అత్యంత ఫలితాలు సాధించి సాయి ఎక్సలెంట్ అనేది మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సరళమైన పద్ధతి ద్వారా విద్యార్థులకు నేర్పిస్తూ సీట్లు సాధించుట నవోదయ గురుకుల సీట్లు సాధిస్తూ పేద విద్యార్థులకు వెన్నెముకల నడిపిస్తూ మంచి విద్యాబుద్ధులు క్రమశిక్షణ అదే విధంగా ఉన్నత విలువలను పెంపొందించి ముందుకు సాగుతూ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు, డైరెక్టర్ హుస్సేన్, శివకుమారి, స్కూల్ ఇన్చార్జ్ సరిత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, ఆర్‌ఎంపీ డాక్టర్ ప్రవళిక పాల్గొన్నారు.

కార్మికుల స్వేచ్ఛపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దూరంగా...చెత్త కుప్పలకు దగ్గరగా
- పంద్రా ఆగస్టు నాడు కార్మికులతో చెత్త ఎత్తిచ్చిన అధికారులు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎండా, వాన, చలి అంటూ కాలంతో సంబంధం లేకుండా తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా పాల్గొనే అదృష్టం లేకుండా భద్రాచలం పంచాయతీ అధికారులు చర్యలకు పాల్పడ్డారు. స్వతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్ర దినోత్సవం అని మహనీయులు చెప్పిన మాటలను ఉపన్యాసాలకే పరిమితం చేస్తూ పంద్రాగస్టు నాడు కూడా పంచాయతీ కార్మికులతో చెత్త ఎత్తి వారి నిరంకుశత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పంద్రాగస్టు నాడు కూడా కార్మికులతో చాకిరీ చేయించిన భద్రాచలం గ్రామపంచాయతీ అధికారుల తీరు ఇప్పుడు వివాదంగా మారింది. గురువారం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కానీ భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు మాత్రం సెలవు ఇవ్వక పోగా కనీసం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా ఆహ్వానించకుండా విధులలో ఉండాలని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో నిత్యాయ స్థితిలో ఉన్న పంచాయతీ కార్మికులు జెండా పండుగకు దూరంగా మురికి చెత్త కుప్పలకు దగ్గరగా విధులు నిర్వహించారు.

స్వతంత్ర్య దినోత్సవం నాడు కూడా పనిచేయడం దుర్మార్గం

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



కార్మికుల హక్కులు చట్టాలను కాలరాయటమే కాకుండా భారతదేశ పౌరులకు అందుతున్న కనీస స్వేచ్ఛను కూడా భద్రాచలం పంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులకు ఇవ్వకపోవడం దారుణం. స్వాతంత్ర దినోత్సవ నాడు పంచాయతీ కార్మికులతో పనిచేయిస్తున్నారంటే కార్మికుల పట్ల అధికారుల వైఖరి స్పష్టమవుతుంది. ఇటువంటి దుశ్చర్యలకు పాలుపడ్డ అధికారులపై కలెక్టర్‌చ ఐటీడీఏ పీఓ వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో భద్రాచలం పంచాయతీ అధికారులపై కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-ములకలపల్లి

భద్రాద్రి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి, రైతాంగ, కార్మిక, మహిళా సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు వెళుతుండగా పాల్వంచ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు నిమ్మల రాంబాబులను ములకలపల్లి మండలం పూసుగూడెం పరిధిలో పోలీసులు అరెస్టు చేసి పాల్వంచ స్టేషన్కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి జిల్లాలో అన్ని మండలాల పంట పొలాలకు సంపూర్ణంగా అందించిన తర్వాతే ఇతర జిల్లాలకు తరలించాలన్నారు.

పోలీసు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు జిల్లా రైతాంగానికి అందించిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌరీ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక నాయకులను పోలీసులు అడ్డగించి అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. పోలీసుల అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా రైతాంగానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీ, న్యూ డెమోక్రసీ నాయకులు నాగేశ్వరావు, మాస్ లైన్ నాయకులు కిషోర్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రవికుమార్, గౌరి నాగేశ్వరావు, నిమ్మల మధు, సామిని, రాంబాబు, నరేష్, వెంకటేశ్వర్లు వున్నారు.

జూలూరుపాడు : గోదావరి జలాలు జిల్లాకు, మండలానికి కేటాయించాలని, ఎటువంటి పిల్ల కాలువలు తీయకుండా సీతారామ ప్రాజెక్టు ప్రారంభాన్ని సీఎం ప్రారంభించడం దుర్మార్గమని, ఈ ప్రాంత రైతుల సమస్యలను గోదావరి జలాల దోపిడీని సీఎం దృష్టికి తీసుకువెళ్లడానికి వెళుతున్న రైతు సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఏన్కూర్ కాలువకు వెళ్లే సీతారామ కాలువ దగ్గర నిరసన తెలియజేశారు. జూలూరుపాడు మండల హెడ్ క్వార్టర్‌లో రాస్తారోకోతో నిరసన తెలియజేస్తున్న సీపీఐ(ఎం) నాయకత్వాన్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో యాసా నరేష్, జగదీష్ కనకరత్నం, వలమల చంద్రావు, బానోత్ ఇస్రా, గార్లపాటి వెంకటి, లాకౌట్ శ్రీను, ఎస్.కె మౌలాలి, బొల్లి లక్ష్మయ్య, అభిమిత్ర, మల్లయ్య, బిచ్చు, తంబాలకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వల్లాపురం ఆదర్శ రైతు రాణాప్రతాప్‌కు అరుదైన గౌరవం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీ నుండి ప్రత్యేక ఆహ్వానం



నవతెలంగాణ-వైరా

మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు తుమ్మల రాణాప్రతాప్‌కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీ పీఎంఓ కార్యాలయం నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఆ మేరకు రాణా ప్రతాప్ తన సతీమణితో సహ ఢిల్లీ ఎర్ర కోటకు చేరుకున్నారు. మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన రాణా ప్రతాప్ రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ జిల్లా, రాష్ట్ర వ్యవసాయ శాస్త్ర వేత్తల దృష్టిని ఆకర్షించటమే గాక ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న రాణా ప్రతాప్ వ్యవసాయంలో అనేక ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా రసాయన ఎరువులు క్రిమి సంహారక మందులు లేని సాంప్రదాయ పంటలు పండిస్తున్నారు. గత సంవత్సరం పురాతన వరి బ్లాక్ అండ్ రెడ్ రైస్ వంగడాల పరిరక్షణకు నడుం బిగించి 15 రకాల దేశీయ వరి వంగడాలను సేద్యం చేశాడు. మరో 15 రకాల దేశీయ వరి వంగడాలను పండించి ప్రత్యేక వరి విత్తన బ్యాంక్ ఏర్పాటు చేయటమే లక్ష్యంగా కృషి చేస్తున్నాడు.

ఏఈ శ్రీనివాసులుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-కామేపల్లి

78వ స్వతంత్ర్య దినోత్సవము సందర్భంగా తెలంగాణా రాష్ట్ర విద్యుత్ సంస్థలో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతులతో "ఉత్తమ ఉద్యోగి "గా అవార్డును కొత్త లింగాల విద్యుత్ ఏఈ ఎస్.శ్రీనివాసులు అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్త లింగాల విద్యుత్ ఉద్యోగులు, మండల ప్రజలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేసారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

కల్లూరు : మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, మాజీ జెడ్పిటిసి కట్టా ఆజయెకుమార్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ ఆర్థిక సాయం

ముదిగొండ :మండలపరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపురంలో స్వాతంత్ర వేడుకల్లో భాగంగా, పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పాఠశాల నుండి మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలు మరికంటి శ్వేతమణి, రేగళ్ళ లావణ్యలకు, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి వితరణగా గురువారం రూ 5 వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమలాపురం మాజీ సర్పంచ్ వల్లూరి భద్రారెడ్డి ముందుకు వచ్చి, వచ్చే సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాల నుంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు తప్పకుండా తన వంతు సహాయ సహకార అందిస్తానని చెప్పారు.

జ్వరంతో బాలుడు మృతి

నవతెలంగాణ-బోనకల్

బోనకల్ గ్రామానికి చెందిన గద్దల రాజశేఖర్, కృప సౌమ్య దంపతులకు ఆరు నెలల 13 రోజుల రిక్కీ అనే బాలుడు ఉన్నాడు. గత మూడు రోజులుగా రిక్కీకి వైరల్ జ్వరం వచ్చింది. దీంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ



నవతెలంగాణ-నేలకొండపల్లి

కేరళ రాష్ట్రంలోని వాయనాడు ప్రాంతంలో ప్రకృతి బీభత్సంతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాల సహాయార్థం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కేవీ.రామిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల వాయునాడు ప్రాంతంలో ప్రకృతి ప్రళయంలో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు అనేక మందికి తీవ్ర గాయాలై కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భీకర తుఫాన్ వరదలకు నిరాశ్రయులైన వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, యలమద్ది లెనిన్, మన్నెలింగారావు, మన్నె యశ్వంత్ కుమార్, సామల మల్లికార్జునరావు, నాగవెల్లి తిరపయ్య, బొడ్డు అంజనేయులు పాల్గొన్నారు.



చివరి భూములకు సాగునీరందించాలి

- కాలువల్లో పూడిక తీయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- మిర్యాలగూడ

కాలువలు, కుంటల్లో పూడిక తీసి ఆయకట్టు చివరి భూములకు నీరందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మూడు సీజన్లలో పంటలకు సాగునీరు లేకపోవడంతో కాలువలు, కుంటలు కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయాయని చెప్పారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామ శివారులో ఉన్న ములకల కాలువ మేజర్ కాలువలను ఆయన పరిశీలించారు. రైతులు సొంత డబ్బులతో కాలువ పూడికతీత పనులు చేసుకుంటున్నారని అన్నారు. గత ఏడాది వర్షాలు లేని కారణంగా సాగునీరు లేక పంటలు సాగవ్వలేదన్నారు. రెండు సంవత్సరాల పాటు నీళ్ల రాని కారణంగా కాలువల్లో కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రస్తుతం సాగునీరు విడుదల చేసినప్పటికీ కాలువల్లో వ్యర్థాలు ఉండటం వల్ల నీరు కిందికి వెళ్లడం లేదని, ఫలితంగా టెలాండ్ భూములకు నీరు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయాలని, ఇరువైపులా లైనింగ్ పనులు పూర్తి చేయాలని రైతులు ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సాగునీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని, ఇప్పుడు ఎడమ కాలువకు నీటి విడుదల చేసి 15 రోజులు గడిచినా పూడిక వల్ల కింది పొలాలకు నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాలువలను పూడిక తీయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సిఈ నాగేశ్వరరావు, ఈఈ లక్ష్మణ్ నాయక్‌కు సమస్యను వివరించారు. వారు స్పందిస్తూ.. తక్షణమే కాలువల పూడిక తీస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రెముడాల పరుశురాములు, రవి నాయక్, నాయకులు గోవింద్ రెడ్డి ఉన్నారు.



కోదాడలో నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల

- ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను గురువారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు. నవతెలంగాణ దినపత్రిక పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల జిల్లా బ్రాంచ్ ఇన్‌చార్జి గద్దపాటి రఘువరన్, నవతెలంగాణ యాడ్స్ ఇన్‌చార్జి పురుషోత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పుస్తకాన్ని బహూకరించారు. పబ్లిక్ క్లబ్ కమిటీ వారు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని సన్మానించారు. ముందుగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ చైర్మెన్ పట్టాభిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో చేస్తామని చెప్పారు. హైదరాబాద్ టు విజయవాడ బుల్లెట్ ట్రైన్ ఏర్పాటుకు మంత్రి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ముత్యాలు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, ప్రముఖ న్యాయవాది పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు, బాలసాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పబ్లిక్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ, భద్రారెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి

- బ్యాంకు ఉద్యోగికి విద్యుద్ఘాతం

నవతెలంగాణ- టేకులపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్‌బీఐ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి జరిగింది. సింగరేణి మండలం జేత్రాం తండాకు చెందిన కేలోత్ నరేష్ బ్యాంకులో ఎఫ్ఓఎస్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసేందుకు బ్యాంకు డాబాపైకి జెండా ఇనుప కర్ర తీసుకెళ్తుండగా హైటెన్షన్ 33/11 కె.వి లైన్ వైర్ తగిలి విద్యుద్ఘాతానికి గురయ్యారు. దీంతో శరీరం మొత్తం కాలిపోయి కింద పడిపోయాడు. గమనించిన బ్యాంకు మేనేజర్ కారులో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లారు.

దేశానికి లౌకిక పౌరస్మృతి అవసరం

న్యూఢిల్లీ : 'యూసీసీపై సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో చర్చించింది. ఇప్పుడు ఉన్నది మతతత్వ పౌరస్మృతి. అది వివక్షను ప్రదర్శిస్తుంది. ఈ అంశంపై దేశంలో విస్తృత చర్చ జరగాలని నేను భావిస్తున్నాను. మతం ప్రాతిపదికన దేశాన్ని విభజించే చట్టాలకు ఆధునిక సమాజంలో స్థానం లేదని కూడా నేను అనుకుంటున్నాను' అని మోడీ తన ప్రసంగంలో చెప్పారు. గత 75 సంవత్సరాలుగా దేశ ప్రజలు మతతత్వ పౌరస్మృతి నీడన గడిపారని, ఇప్పుడు లౌకిక పౌరస్మృతి అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. అప్పుడు మాత్రమే మత ప్రాతిపదికన చోటుచేసుకునే వివక్ష నుండి మనం బయటపడతామని చెబుతూ దేశంలోని సాధారణ పౌరుల అభిప్రాయం కూడా ఇదేనని అన్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. ఉమ్మడి పౌరస్మృతిని అందించడం కంటే వివక్షాపూరితంగా ఉన్న చట్టాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎక్కువగా ఉన్నదని 21వ లా కమిషన్ తన సంప్రదింపుల పత్రంలో తెలిపింది. ప్రస్తుత దశలో యూసీసీ అవసరం లేదని, అది వాంఛనీయం కాదని కూడా లా కమిషన్ స్పష్టం చేసింది. దీనిపై మోడీ ఏమీ వ్యాఖ్యానించలేదు. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకొచ్చాయి. బీజేపీ పాలనలో ఉన్న ఉత్తరాఖండ్‌లో దాని అమలుపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయన్న విషయాన్నీ ఆయన దాట వేశాడు.



అంతా ఎన్నికల రాజకీయం

ప్రధాని తన ప్రసంగంలో మరో వివాదాస్పద అంశాన్ని కూడా ప్రస్తావించారు. అదే ఒకే దేశం...ఒకే ఎన్నిక. ఇటీవలి కాలంలో బీజేపీ తరచుగా ఈ పల్లవిని అందుకుంటోంది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక ఆలోచనకు మద్దతు ఇవ్వాల్సిందిగా ఈ ఎర్రకోట నుండి రాజకీయ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీని వెనుక జాతి యావత్తూ నిలబడడం చాలా ముఖ్యం. తరచుగా ఎన్నికలు వస్తే దేశంలో స్తబ్దత ఏర్పడుతుంది. ఇవాళ ప్రతి పథకం, ప్రతి కార్యక్రమం ఎన్నికల చక్రాలతో ప్రభావితం అవుతున్నట్లు కన్పిస్తోంది. ప్రతి చర్యకు రాజకీయ రంగు పులుముతున్నారు' అని మోడీ చెప్పారు.

బంగ్లాదేశ్ పరిణామాలపై ఆందోళన

ఒక పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై భారత్ ఆందోళన చెందుతోందని ప్రధాని తెలిపారు. ఆ దేశంలో హిందూ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన మోడీ మన దేశంలోని మైనారిటీలు...ముఖ్యంగా ముస్లిం సమాజంపై జరుగుతున్న దాడులపై మాత్రం మౌనం వహించారు. మన దేశంలో మైనారిటీల పరిస్థితిపై ఇటీవలి కాలంలో ఇతర దేశాలు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

అయ్యా, అప్పా సంస్కృతి లేదు

అవినీతిపై పోరుకు కట్టుబడి ఉన్నామని కూడా ప్రధాని తన ప్రసంగంలో స్పష్టం చేశారు. 'నేను అవినీతిపై యుద్ధం ప్రకటించాను. ఇందుకు నా పేరు ప్రతిష్టలు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నాకు తెలుసు. అయితే ఈ దేశం కంటే నా పేరు ప్రతిష్టలు పెద్దవేమీ కావు. అవినీతితో నా పోరు నిజాయితీతో కొనసాగుతుంది. అవినీతి అంటే భయపడే వాతావరణాన్ని సృష్టించాలని నేను కోరుకుంటున్నాను' అని చెప్పారు. గతంలో దేశంలో 'మై-బాప్ సంస్కృతి' ఉండేదని, ప్రజలు తమ అవసరాల కోసం ప్రభుత్వాన్ని ప్రాథేయపడాల్సి వచ్చేదని అన్నారు. అయితే ఇప్పుడలా లేదని తెలిపారు. 'అవినీతిని బహిరంగంగా కీర్తించే వారు ఉండేవారు. ప్రజలు అవినీతిని అంగీకరించేలా నిరంతరం ప్రయత్నాలు జరిగాయి' అని చెప్పారు.

రాచరికం నుండి రాజకీయాలకు విముక్తి

పశ్చిమ బెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై పాశవికంగా అత్యాచారం చేసి, హత్య చేసిన ఉదంతాన్ని మోడీ ప్రస్తావిస్తూ ఈ ఘటనపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహాన్ని తాను అర్థం చేసుకున్నానని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. రాజకీయ సంబంధాలు లేని లక్ష మంది యువతను ఎన్నికల రాజకీయాలలోకి తీసుకొని రావాలని యోచిస్తున్నా నని అంటూ రాచరికపు కబంధ హస్తాల నుండి రాజకీయాలకు విముక్తి కల్పించడమే దీని ఉద్దేశమని చెప్పుకొచ్చారు. ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాటల్లో మోడీ రికార్డు

మాటల్లో ప్రధాని మోడీ రికార్డు సృష్టించారు. ఎర్రకోటపై దేశ ప్రజలనుద్దేశించి ప్రధాని మోడీ ఏకంగా 98 నిమిషాల పాటు మాట్లాడి రికార్డు నమోదు చేసుకున్నారు. దీంతో ఆయన పేరిటే ఉన్న మునుపటి 94 నిమిషాల రికార్డును ఆయన బద్దలు కొట్టారు. 2014 - 65 నిమిషాలు, 2015 - 85 నిమిషాలు, 2016 - 94 నిమిషాలు, 2017 - 56 నిమిషాలు, 2018 - 83 నిమిషాలు, 2019 - 92 నిమిషాలు, 2020 - 86 నిమిషాలు, 2021 - 88 నిమిషాలు, 2022 - 83 నిమిషాలు, 2023 - 90 నిమిషాలు మాట్లాడారు. ప్రధాని మోడీ కంటే ముందు 1947లో జవహర్‌లాల్ నెహ్రూ 72 నిమిషాలు, 1997లో ఐకె గుజ్రాల్ 71 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు.

ఇక తక్కువ సమయం ప్రసంగాల విషయానికి వస్తే జవహర్ లాల్ నెహ్రూ 1954, 1966లలో 14 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇక మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఎర్రకోట నుంచి తక్కువ సమయం మాత్రమే ప్రసంగించారు. మన్మోహన్ సింగ్ 2012లో 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. 2002, 2003లో నాటి ప్రధాని వాజ్‌పేయి 25 నిమిషాలు, 30 నిమిషాల కంటే తక్కువ సమయం ప్రసంగాలు చేశారు. 2004-2014 మధ్యకాలంలో ఎర్రకోటపై పది సార్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మన్మోహన్ సింగ్‌ను ప్రధాని మోడీ అధిగమించారు. ప్రధాని మోడీ 11 సార్లు జెండాను ఎగురవేసి ఎక్కువ సార్లు జెండా ఆవిష్కరించిన ప్రధానుల్లో మూడో స్థానంలో నిలిచారు. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరా గాంధీ 16 సార్లు జెండా ఎగురవేసి మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.

ప్రతిపక్షనేత రాహుల్‌కు అవమానం

ఎర్రకోటపై జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దశాబ్దకాలం తరువాత తొలిసారిగా ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అయితే ఈ వేడుకల్లో ఆయనకు అవమానం ఎదురైంది. ఆయన సీటును కేంద్రం చివరి వరుసలో ఏర్పాటు చేసింది. రాహుల్ కూడా చివరి వరుసలో ఒలింపిక్ పతాక విజేతలతో కలిసి కూర్చున్నారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ తెల్లటి కుర్తా-పైజామా ధరించి వేడుకకు హాజరయ్యారు. ఇండియా హాకీ జట్టు ఫార్వర్డ్ ప్లేయర్ గుర్జంత్ సింగ్ పక్కన కూర్చున్నారు. ముందు వరుసలలో మను భాకర్, సరబ్ జోత్ సింగ్ వంటి ఒలింపిక్ పతాక విజేతలు ఉన్నారు. ఒలింపిక్ కాంస్య విజేత హాకీ జట్టు సభ్యులు, దాని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పిఆర్ శ్రీజేష్ కూడా రాహుల్ గాంధీ కంటే ముందు వరుసలో కూర్చున్నారు. అయితే ప్రొటోకాల్ ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష నేతకు, క్యాబినెట్ మంత్రికి సమానమైన ర్యాంక్ ఉన్నవారికి ఎల్లప్పుడూ ముందు వరుసలో సీటు కేటాయిస్తూ ఉంటారు. ముందు వరుసలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, శివరాజ్ సింగ్ చౌహాన్, అమిత్ షా, ఎస్ జైశంకర్ ఉన్నారు.

దీంతో ప్రస్తుతం రాహుల్ గాంధీ సీటింగ్ ఏర్పాటు విషయమై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ శ్రేణులు తమ నేతను అవమానించారంటూ మండిపడుతున్నాయి. ఒలింపిక్ పతాక విజేతలకు ముందు వరుసలు కేటాయించడంతో కాంగ్రెస్ ఎంపీని వెనక్కి మార్చాల్సి వచ్చిందని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మార్చాల్సి వస్తే కేంద్ర మంత్రులకు కూడా వెనకనే సీటు కేటాయించి, ఒలింపిక్ విజేతలకు మరింత గౌరవం ఇవ్వొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రొటోకాల్ ప్రకారం లోక్‌సభ ప్రతిపక్ష నేతకు మొదటి వరుసలో సీటు ఇవ్వడం సాధారణంగా జరుగుతుంది. వాజ్‌పేయి హయాంలోనూ ఆ తరువాత బీజేపీ హయాంలోనూ.. అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న సోనియా గాంధీకి ఎప్పుడూ మొదటి వరుసలోనే సీటు కేటాయించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బీజేపీకి చెందిన ప్రతిపక్షనేతకు ముందు వరుసలో కేంద్ర మంత్రులతో సమానంగా సీటు కేటాయించేవారు. ఇప్పుడు మాత్రం ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సీటును చివరి వరుసలో ఏర్పాటు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రుణమాఫీపై మాటతప్పిన సీఎం రేవంత్

- బీఆర్ఎస్ హయాంలో 35 లక్షల మందికి రూ.లక్ష మాఫీ
- రూ.2 లక్షల మాఫీలో 22 లక్షల మంది రైతులేనా?
- కాంగ్రెస్ రుణమాఫీ అంతా అబద్ధమని తేలిపోయింది
- మీరు దగా చేస్తే రాజీనామా ఎవరు చేయాలి : ముఖ్యమంత్రికి హరీశ్‌రావు ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆయన ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టుగా ప్రవర్తించడం లేదనీ, ఇదే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ తొమ్మిదిన రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తామన్నారని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మరో నాటానికి తెరలేపారని పేర్కొన్నారు. ఆగస్టు 15 వరకు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామంటూ ఊదరగొట్టారని గుర్తు చేశారు. రూ.తొమ్మిది వేల కోట్లు కోత పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష రుణమాఫీ 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మందే ఉంటారా?, రూ.17,869 కోట్లు ఖర్చవుతుందా?అని ప్రశ్నించారు. రుణమాఫీ అంతా అబద్ధమని తేలిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ దగా చేసిందన్నది తేలిపోయాక రాజీనామా ఎవరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గానీ, తెలంగాణ చరిత్రలో గానీ ఇంతగా దిగజారిన సీఎం ఇంకెవరూ లేరని తెలిపారు.

అబద్ధం కూడా సిగ్గుపడి మూసీ నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేలా రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉందని పేర్కొన్నారు. ఆయన రైతు ద్రోహానికి మాత్రమే కాకుండా దైవ ద్రోహానికి పాల్పడ్డారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పునకు దైవ ద్రోహానికి తెలంగాణ మీద ఆగ్రహించొద్దని ముక్కోటి దేవుళ్లకు మొక్కుతున్నానని తెలిపారు. ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పారో, అక్కడికి త్వరలో తానే స్వయంగా వెళ్లి రేవంత్‌రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దంటూ ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి, పది మందికి గాయాలు
- మృతుల్లో రెండు నెలల బాబు
- శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ వద్ద ఘటన

నవతెలంగాణ-శంషాబాద్



ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. 10మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో రెండు నెలల బాబు ఉన్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. శంషాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ కె.నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ కుటుంబం తుఫాన్ వాహనంలో యాదగిరిగుట్టకు వెళ్లి తిరుగు ప్రయాణమైంది. శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ వద్దకు రాగానే బాలెనో వాహనం అతివేగంగా వచ్చి డస్టర్ కారును ఢీకొట్టి, దాన్ని తప్పించబోయి తుఫాన్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దాంతో తుఫాన్ వాహనంలోని డ్రైవర్ తాజ్(40), మహిళ వరాలు (43) అక్కడికక్కడే మృతిచెందారు. తుఫాన్ వాహనంలో ఉన్న మరో పది మందికిపైగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగ్రాతులను ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో రెండు నెలల బాబును ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారు, గాయపడిన వారంతా ఒకే కుటుంబం. విషయం తెలుసుకున్న ఏసీపీ కేఎస్‌రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పని చేద్దాం

- ఉన్నత లక్ష్యంతో భావి భారతాన్ని నిర్మిద్దాం : సీఎం సీపీఆర్ఓ అయోధ్యరెడ్డి
- స్త్రీ పురుష సమానత్వంపై అవగాహన అవసరం : ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్ వినయ్‌కుమార్
- బాలోత్సవ యూ ట్యూబ్ చానల్ ఆవిష్కరణలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డ్రగ్స్‌కు బానిసలై యువత తమ విలువైన జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని సీఎం సీపీఆర్ఓ బి అయోధ్యరెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవ కమిటీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'స్వాతంత్ర్య దినోత్సవం-సాంస్కృతిక వేడుకలు' నిర్వహించారు. ఈ సందర్భంగా బాలోత్సవ యూ ట్యూబ్ చానల్‌ను ఎస్ వినయ్‌కుమార్‌తో కలిసి అయోధ్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత పెరిగిందన్నారు. ఉన్నత లక్ష్యంతో భావి భారతాన్ని నిర్మించాలనీ, అందులో తెలంగాణ రాష్ట్రం కృషి విడదీయనిదిగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు. డ్రగ్స్ మహమ్మారితో తమ శక్తి యుక్తులను యువత నిర్వీర్యం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సర్కార్ వైపు నుంచి కృషి జరుగుతున్నదనీ, అందుకు విద్యార్థి, యువకులు



ముందుండాలని కోరారు. రాష్ట్రంలో పదేండ్ల విధ్వంసం తర్వాత దాన్ని సరిచేసే పనిలో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని గుర్తు చేశారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న బాలోత్సవ కమిటీ కృషిని ఈ సందర్భంగా అభినందించారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బాలోత్సవ యూట్యూబ్ చానల్ ద్వారా పలు చైతన్యయుత కార్యక్రమాలతోపాటు స్త్రీ, పురుష సమానత్వాన్ని యువతలో పెంపొందించే కార్యక్రమాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చొక్కాపు వెంకటరమణ, టి టెన్ సీఈఓ సుందర్ శ్రీనివాస్,తెలంగాణ బాలోత్సవ కార్యదర్శి ఎస్ సోమయ్య, ఉపాధ్యక్షులు కె సుజావతి, బుచ్చిరెడ్డి, మమత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



రెండు క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీరు విడుదల

- శ్రీశైలం జలాశయం నుంచి 63,123 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఎన్ఎస్‌పీ అధికారులు రెండు క్రస్ట్ గేట్లను ఐదడుగుల మేర ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 63,123 క్యూసెక్కుల వరద వస్తోంది. గురువారం ఉదయం 6 గంటలకు రెండు గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. ఆ తర్వాత వరద ప్రవాహం పెరగటంతో 7గంటలకు మరో 2 గేట్లు ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఉదయం 10 గంటలకు మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తం 6 గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాయంత్రం 6గంటలకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో నాలుగు గేట్లను మూసేసి.. రెండు గేట్ల ద్వారానే నీటి విడుదల కొనసాగిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 590 అడుగుల వద్ద నీరు నిల్వ వుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 7518 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 63,125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

అభివృద్ధిలో అగ్రగామి ఖమ్మం

- ఇందిరమ్మ గ్రామ సభల ద్వారా పథకాల అమలు
- 1.58 లక్షల మంది మహిళల ఉచిత బస్సు ప్రయాణం
- రూ.10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపుతో 15,307 మందికి లబ్ధి
- 2.32 లక్షల మందికి రూ.500 గ్యాస్ పథకం
- 2.36 లక్షల మందికి జీరో కరెంటు బిల్లులు
- రెండు విడతల్లో రూ.520 కోట్ల రుణమాఫీ
- స్వాతంత్ర్య దినోత్సవంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఇందిరమ్మ గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. ఆరు గ్యారెంటీల ద్వారా జిల్లాలో లక్షలాది మంది ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఆయన గురువారం త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్ కలిసి పోలీసు గౌరవవందనం స్వీకరించారు. అనంతరం సందేశం ఇచ్చారు. జలాపురం కేశవరావు, హీరాలాల్ మోరియా, గెల్లా కేశవరావు వంటి యోధులు స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించారన్నారు. ఆ త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.

ఇందిరమ్మ గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇందిరమ్మ గ్రామసభల నిర్వహణ చేపట్టామన్నారు. వాటి ద్వారా వివిధ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 1.58 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. జీరో టిక్కెట్ ద్వారా మహిళలకు రూ.6,737.39 లక్షలు మిగిలాయన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం ద్వారా జిల్లాలో 15,307 మంది పేదలు చికిత్సలు చేయించుకున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారు. రూ.500 వంట గ్యాస్ పథకం ద్వారా 2.32 లక్షల మందికి రూ.1119 లక్షల విలువైన సబ్సిడీతో 3.94 లక్షల సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వినియోగదారులు 2.36 లక్షల మందికి రూ.40.49 కోట్లు ఆదా అయినట్లు చెప్పారు. రెండు విడతల్లో రూ.1.50 లోపు రుణాలు జిల్లాలో 91,799 మందికి రూ.520.77 కోట్లు మాఫీ అయినట్లు తెలిపారు.

శాఖల పరంగా వృద్ధి..

జిల్లాలో సుదీర్ఘకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 66 మంది పీజీ హెచ్‌ఎంలుగా , 101 మంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మొత్తం 1095 మందికి పదోన్నతులు లభించినట్లు తెలిపారు. 780 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారన్నారు. 5.17 లక్షల పాఠ్యపుస్తకాలు, 3.82 లక్షల నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. 955 పాఠశాలల్లో అభివృద్ధి రూ.12.59 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనం కోసం రఘునాథపాలెం మండలం బల్లేపల్లిలో 40 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. సీతారామ ఎత్తిపోతల పథకం కింద రూ.77.05 కోట్లతో 8.69 కి.మీ మేర రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించినట్లు తెలిపారు. 3,33,967 మంది రైతులకు రూ.363.35 కోట్ల పంట పెట్టుబడి అందించామన్నారు. ధరణి పోర్టల్‌లో చేర్పులు మార్పుల కోసం ఆగష్టు 2 నుంచి 23 వరకు సలహాలు, సూచనలు ఆహ్వానించినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి నిష్క్రమించగా.. ఉత్తమ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను కలెక్టర్ ప్రదానం చేశారు. అయా పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. వివిధ శాఖల జిల్లా అధికారులకు కలెక్టర్, సీపీ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. వివిధ శాఖల శకటాలు, స్టాల్స్‌ను ప్రదర్శనకు ఉంచారు. పలువురు వాటిని తిలకించారు.

జిడ్డు మరకలకు చెక్

వంటగదిని శుభ్రంగా ఉంచుకోవడం మహిళలకు పెద్ద టాస్కే. ఎంత శుభ్రంగా ఉంచుకున్నా మళ్లీ అలాగే ఉంటుంది. వంట సమయంలో గోడపై గానీ, స్టౌపై, అలాగే కిచెన్‌లో ఇతర ప్రాంతాలపై నూనె, ఇతర మరకలు అవుతుంటాయి. వెంటనే శుభ్రం చేయకపోతే జిడ్డు మరకలు మరింత పేరుకుపోతాయి. అయితే ఇలాంటి నూనె మరకలతో కూడిన జిడ్డును పోగొట్టేందుకు మహిళలు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా జిడ్డు మరకలు అలాగే ఉంటాయి. చాలా మంది ఇళ్లలో కిచెన్ గోడలపై ఇలాంటి నూనె మరకలు కనిపించడం సహజం. మరకలను సులభంగా పోగొట్టే కొన్ని చిట్కాలను చూద్దాం.



- వంటగది గోడపై నూనె మరకలు ఉంటే ఉప్పు నీటితో కడిగితే మరకలు పోతాయి. కిచెన్ వాల్ మరకలను శుభ్రం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. బేకింగ్ సోడాతో శుభ్రపరచడం వల్ల జిడ్డు మరకలు తొలగిపోతాయి.
- తెల్లటి టూత్‌పేస్ట్‌ను ఉపయోగించి మరకలను తొలగించడం సులభం. టూత్‌పేస్ట్‌ని ఆయిల్ మరకలు ఉన్న ప్రదేశంలో అప్లై చేసి ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత రుద్ది కడిగేస్తే మరకలు పోతాయి.
- నిమ్మ, వెనిగర్ కలపడం ద్వారా మిశ్రమాన్ని తయారు చేయండి. గోరువెచ్చని నీళ్లలో వేసి ఈ నీళ్లతో శుభ్రంగా కడిగేస్తే మరక పోయి మెరుస్తుంది.
- లిక్విడ్ డిష్ వాష్‌ను గోడపై స్ప్రే చేసి గంట పాటు వదిలివేయండి. ఆ తర్వాత గుడ్డపై డిష్ వాష్ వేసి తుడిస్తే మరకలన్నీ పోతాయి.

నేను.. మీ సునీతా విలియమ్స్‌ను?

అనుక్షణం ఉత్కంఠం... క్షణక్షణానికి పెరిగిపోతున్న టెన్షన్... రోజులు గడిచే కొద్దీ ఏం జరుగుతుందో తెలియని ఆందోళన... తిరిగి భూమికి ఎప్పుడు చేరుతుందని ఆశగా చూస్తున్న ప్రపంచం. ఆమే సునీతా విలియమ్స్... పరిచయమే అవసరం లేని పేరు. భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి. గతంలో రెండు సార్లు అంతరిక్ష్యంలో పర్యటించి విజయవంతంగా తిరిగొచ్చారు. ఇప్పటి వరకు 322 రోజులకు పైగా అంతరిక్షంలో ఉండి ప్రపంచ రికార్డు సృష్టించారు. ముచ్చటగా మూడో సారి అంతరిక్ష యాత్రకు వెళ్ళిన ఆమె ప్రస్తుతం అక్కడే చిక్కుకుపోయారు. జూన్ 6న తొమ్మిది రోజుల యాత్ర కోసం వెళ్ళిన ఆమె రెండు నెలలు గడిచినా భూమికి తిరిగి రాలేకపోతున్నారు. అసలు అక్కడ ఏం జరిగింది? ఆమె తిరుగు ప్రయాణానికి వచ్చిన అడ్డంకులు ఏమిటో తెలుసుకుందాం...

ప్రపంచంలో అతి పెద్ద ఏరో స్పేస్ కంపెనీల్లో ఒకటైన బోయింగ్ ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి మానవ సహిత రోదసి యాత్రలో సునీత భాగస్వామి అయ్యారు. సహచరుడు బారీ బుచ్ విల్మోర్‌తో కలిసి బోయింగ్ 'స్టార్‌లైనర్' వ్యోమ నౌకలో జూన్ 5న అంతరిక్ష కేంద్రానికి పయనమయ్యారు. 6వ తేదీ అక్కడకు చేరుకుని అక్కడే ఉన్న ఏడుగురు వ్యోమగాములతో కలిసి సంబరాలు చేసుకున్నారు. వాస్తవానికి తొమ్మిది రోజుల తర్వాత తిరిగి వారు భూమికి చేరుకోవల్సి వుంది. కానీ కొన్ని సాంకేతిక అడ్డంకుల వల్ల వాళ్లు తిరిగి భూమికి చేరుకోలేకపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా అందరిలో ఆందోళన మొదలయ్యింది. వాళ్లు కచ్చితంగా భూమిపైకి ఎప్పుడు తిరిగి వస్తారనే దానిపై నాసా శాస్త్రవేత్తలు కూడా సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం.



భారత సంతతికి చెందిన సునీత

సునీతా విలియమ్స్ తండ్రి డాక్టర్ దీపక్ ఎన్.పాండ్యా. ఆయన గుజరాత్ రాష్ట్రంలోని మెహసానా అనే ప్రాంతానికి చెందినవారు. తల్లి బోనీ జలోకర్ పాండ్యా... స్లోవేనియాకు చెందినవారు. సునీతకు ఏడాది వయసున్నపుడు ఆమె తండ్రి అహ్మదాబాద్ నుండి యూఎస్‌ఏలోని బోస్టన్‌కు వలస వెళ్లారు. సునీతకు అన్నయ్య జై థామస్ పాండ్యా, అక్క డయానా ఆన్ పాండ్యా ఉన్నారు. సునీత మసాచుట్స్‌లోని నీధమ్ హైస్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేశారు. తర్వాత యునైటెడ్ స్టేట్స్ నావల్ అకాడమీ నుండి బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ సైన్స్, మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ డిగ్రీని అందుకున్నారు. మైఖేల్‌జెని ఆమె వివాహం చేసుకున్నారు. అతను సునీతా క్లాస్‌మెట్.



అంతరిక్షంతో అనుబంధం

1987లో సునీతా యూఎస్ నేవీలో చేరారు. ఆరు నెలల తాత్కాలిక నియామకం తర్వాత ఆమె ప్రాథమిక డైవింగ్ అధికారిగా నియమితులయ్యారు. 1998లో అంతరిక్ష యాత్రలో శిక్షణ మొదలుపెట్టారు. అమెరికన్ స్పేస్ ఏజెన్సీ నాసా(1998) మిషన్ ఎస్‌టీఎస్ 116, ఎక్స్ పెడిషన్ 14, ఎక్స్ పెడిషన్ 15, ఎస్‌టీఎస్ 117, సోయుజ్ టీఎంఏతో సహా 30 వేర్వేరు అంతరిక్ష నౌకల్లో మొత్తం 2770 విమానాలను నడిపారు. 2006లో తొలిసారి అంతరిక్ష యాత్ర చేశారు. 2012లో మరో సారి అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఇప్పటి వరకు ఆమె 50 గంటల 40 నిమిషాల స్పేస్ వాక్ చేశారు. 322 రోజులు పాటు అంతరిక్షంలోనే గడిపారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయ సంతతికి చెందిన రెండో మహిళ సునీతా విలియమ్స్. 2008లో భారత ప్రభుత్వం ఆమెకు సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేసింది. ఇదే కాకుండా ఆమె మానవతా సేవా పతకం, నేవీ అండ్ మెరైన్ కార్ప్స్ అచీవ్‌మెంట్ మెడల్, నేవీ కమెండేషన్ మెడల్‌లను కూడా అందుకున్నారు.



సాంకేతిక సమస్యలే కారణం

నిజానికి ఇది మానవసహిత యాత్రల సన్నద్ధతను పరీక్షించేందుకు బోయింగ్ చేసిన క్రూ ఫ్లైట్ టెస్ట్. షెడ్యూల్ ప్రకారం సునీత, విల్మోర్ వారం పాటు ఐఎస్‌ఎస్‌లో ఉండి జూన్ 13న బయల్దేరి 14న భూమికి చేరుకోవాలి. కానీ ఐఎస్‌ఎస్‌తో అనుసంధానమయ్యే క్రమంలో హీలియం లీకేజీకి తోడు వ్యోమ నౌకలో మరిన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినట్టు గుర్తించారు. వీటన్నింటినీ సరిచేసే పనిలో నాసా పడింది.

ముందు నుండే సమస్యలు

వాస్తవానికి సునీత మూడో సారి రోదసి యాత్ర ప్రకటించినప్పటి నుండే అడుగడుగునా ఆటంకాలు కొనసాగుతున్నాయి. బోయింగ్ కంపెనీకి చెందిన స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్ వారిద్దరినీ రోదసిలోకి తీసుకెళ్లింది. నిజానికి ఈ ప్రయాణం ప్రారంభంలోనే సాంకేతిక అడ్డంకులు ఎదురయ్యాయి. దీంతో కొంత కాలం వాయిదాపడింది. ఆ తర్వాత లోపాల్ని సవరించిన స్టార్ లైనర్ వారిని జూన్ 5న స్పేస్‌కి పంపించింది. జూన్ 14న రావాల్సిన వారు సాంకేతిక సమస్యల వల్ల జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది. కానీ స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది. ఆ తర్వాత జూలై 6 అన్నారు. అది కూడా దాటి పోయింది. అయితే ఇప్పటి వరకు దీనికి పరిష్కారం దొరకలేదు. సునీత విలియమ్స్ భూమికి తిరిగి వస్తారన్న విషయంపై నాసా స్పష్టత ఇవ్వడంలేదు. అయితే వీరు 2025 ఫిబ్రవరి వచ్చే వరకు తిరిగి భూమికి వచ్చే అవకాశమే లేదనే వార్తలు కూడా వస్తున్నాయి.



ప్రత్యామ్నాయాలు ఉన్నాయి

సునీత, బుచ్ విల్మోర్‌లను వెనుక్కు తీసుకొచ్చేందుకు ప్రత్యామ్నాయాలున్నాయని కొందరు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ ద్వారా, లేదంటే రష్యా సహకారంతో ఆ దేశానికి చెందిన సూయజ్ వ్యోమనౌక ద్వారా వారిని వెనక్కు తీసుకురావచ్చు. నాసా ఆ దిశగా ఆలోచించగలిగితే వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమికి చేరుకునే అవకాశం ఉంది.

- సలీమ

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ నయవంచన

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఆ పేరుతో నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, తెలంగాణ రైతులు మాఫ్ చేస్తారని పేర్కొన్నారు. రుణమాఫీ కాని రైతులు శుక్రవారం నుంచి రోడ్డెక్కడం ఖాయమనీ, నిండాముంచిన కాంగ్రెస్‌ను నిలదీయడం తథ్యమని తెలిపారు. సగానికి సగం మంది రైతులను అనర్హులను చేస్తారా?, ఇంతకన్నా దారుణం, దుర్మార్గం ఉంటుందా?అని ప్రశ్నించారు. కుంటిసాకులతో రైతులను రుణమాఫీకి దూరం చేస్తే అన్నదాతలు కాంగ్రెస్‌ను పరిపాలనకు దూరం చేస్తారని హెచ్చరించారు. వర్షాకాలం సగం సీజన్ అయిపోయినా రైతుబంధుకు దిక్కులేదనీ, రైతుభరోసా ఊసేలేదని విమర్శించారు. రైతుబంధు నిధులనే రుణమాఫీకి మళ్లించి రైతులను మభ్యపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కపట నాటకం అన్నదాతలకు అర్థమైపోయిందని తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను రూ.రెండు లక్షల రుణమాఫీ పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ సర్కారును బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతన్నలతో కలిసి ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

పోరాటం, త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

ఆ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహోన్నత వ్యక్తుల పోరాటం, త్యాగాలు, పట్టుదల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర పోరాటం కుల, మత, వర్గాలన్నింటికీ అతీతంగా జాతి యావత్తును ఒక్క తాటిపై నిలిపిందని పేర్కొన్నారు. బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందేలా చేసేందుకు ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని వివరించారు. వారి పోరాటం కారణంగానే అందరం స్వపరిపాలనతో ఆత్మగౌరవంగా జీవిస్తున్నామని తెలిపారు. అలుపెరగని పోరాటంతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వాన్ని అందించిన మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం పొందటమే కాకుండా, ఆ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు.

కుండపోత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో గురువారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 351 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ఒక్క గ్రేటర హైదరాబాద్ ప్రాంతంలోనే 159 ప్రాంతాల్లో వర్షం కురిసింది. అందులో 80 ప్రాంతాల్లో మూడు సెంటీమీటర్లకుపైగా వాన పడింది. సంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే రెండు రోజుల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షంతో పాటు 30 నుంచి 40 కిలోమీటర్ల మేర గాలులు వీచే సూచనలున్నాయి.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

గుమ్మడిదల (సంగారెడ్డి)	9.6 సెంటీమీటర్లు
ముషీరాబాద్ (హైదరాబాద్)	8.75 సెంటీమీటర్లు
అచ్చంపేట (నాగర్‌కర్నూల్)	8.70 సెంటీమీటర్లు
సికింద్రాబాద్ (హైదరాబాద్)	8.53 సెంటీమీటర్లు
సరూర్‌నగర్(రంగారెడ్డి)	8.38 సెంటీమీటర్లు
తాళ్ల బస్తీ (హైదరాబాద్)	8.05 సెంటీమీటర్లు

ప్రజాస్వామ్యమా..నీవెక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

రాజద్రోహం అవుతుందా? ఇదేనా మన దేశంలో స్వేచ్ఛ పరిధి?

తనకు మనుగడే కష్టంగా మారుతున్న వేళ ఓ వ్యాపారవేత్త రోజుకు వెయ్యి కోట్ల రూపాయలు ఆర్జిస్తుంటే ఏ పౌరుడైనా ఎందుకు ఆశ్చర్యపడడు? జాతీయ పతాకం చుట్టూ ఆడుతూ, పాడుతూ ఉన్నప్పుడు... అమాయక రైతుల ప్రాణాలను పొట్టనపెట్టుకున్న వ్యక్తి తండ్రి కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్నాడన్న విషయం గుర్తుకు రాదా? జాతీయ పతాకాన్ని ధరించి దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పే వేళ...నిరసన వ్యక్తం చేసేందుకు రైతులు దేశ రాజధానిలో ప్రవేశించకుండా నిరోధించేందుకు వివిధ రూపాలలో అడ్డంకులు సృష్టించిన సంగతి జ్ఞప్తికి రాదా? రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తనపై పోలీసులు దాడి చేయడాన్ని ఎవరైనా మరచిపోగలరా? అసమ్మతిని అణచివేయడమంటే గాంధీజీ వారసత్వాన్ని అవమానించడమే అవుతుంది.

స్వాతంత్ర్య పోరాటం వెనుక పడిన వేదనలు, చేసిన త్యాగాలు నేటి యువ తరానికి తెలియకపోవచ్చు. కానీ సినీనటి, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌట్‌కు సైతం దీని గురించి తెలియకపోవడం సిగ్గుచేటు. కానీ త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తించేందుకు ఆర్‌ఎస్‌ఎస్ గట్టిగా అభ్యంతరం తెలిపిన సంగతి వారికి తెలియదు. త్రివర్ణ పతాకం జాతికి గర్వకారణం అయిన తర్వాత కూడా దానిని తిరస్కరించాలని, కాషాయ పతాకాన్ని కొనసాగించాలని ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు కేబీ హెగ్డేవార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన వారసుడైన ఎంఎస్ గోల్వాల్కర్ సైతం భారతీయ సంస్కృతిని 'భగవత్ ధ్వజం' మాత్రమే ప్రతిబింబిస్తుందని చెప్పారు. చివరికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్ ఇలా రాసింది...త్రివర్ణ పతాకాన్ని హిందువులు గౌరవించవచ్చు లేదా అంగీకరించవచ్చు. మూడు రంగుల జెండా దేశానికి హానికరం. అది పౌరులపై ప్రతికూలమైన మానసిక ప్రభావం చూపుతుంది.... ఆ తర్వాత కూడా గోల్వాల్కర్ తన అక్కసు మానలేదు. త్రివర్ణ పతాకం తిరోగమనానికి చిహ్నమని ఆయన చెప్పారు. ఇప్పుడు త్రివర్ణ పతాకాన్ని ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకించనప్పటికీ దానిని తన కార్యాలయాలపై ఎగరేసేందుకు 52 సంవత్సరాలుగా నిరాకరిస్తోంది.

ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల కోసం మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ 173 ప్రసంగాలు చేశారు. వీటిలో 110 ప్రసంగాలు ముస్లిం వ్యతిరేకతతో కూడినవేనని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) బుధవారం తెలిపింది. రాజకీయ వ్యతిరేకతను అణచివేయడానికి, దుష్ప్రచారం ద్వారా మెజారిటీ హిందూ సమాజంలో భయాందోళనలు రేపడానికి ప్రధాని ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని స్పష్టం చేసింది.

అప్పుడు ఈ ఆందోళన ఏమైంది?

బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనారిటీలకు రక్షణ, భద్రత చేకూరుతాయని భావిస్తున్నానని మోడీ ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల ప్రచారం సందర్భంగా దేశంలోని ముస్లింలు, ఇతర మైనారిటీలకు వ్యతిరేకంగా మోడీ తరచూ విద్వేష ప్రసంగాలు చేశారని హెచ్‌ఆర్‌డబ్ల్యు గుర్తు చేసింది. ఈ నెల ఐదవ తేదీన బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత హిందువులు సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి భద్రతపై మోడీ మాట్లాడారు. కాగా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మోడీ చేసిన విద్వేష ప్రసంగాలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఒక సందర్భంలో ఆయన ముస్లింలను చొరబాటుదారులు అని, అధిక సంతతి కలిగిన సమాజమని అవమానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింలకు హిందువుల ఆస్తులను పంపిణీ చేస్తుందని కూడా ఆరోపించారు.

తీరు మారలేదు

మోడీ తన ఎన్నికల ప్రచారంలో ఎన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా ఎన్నికల కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని హెచ్‌ఆర్‌డబ్ల్యు గుర్తు చేసింది. మతపరమైన ప్రసంగాలు చేయకుండా పార్టీ స్టార్ క్యాంపెయినర్లను నిలువరించాలని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ రాసిన ఈసీ, మోడీ పేరును మాత్రం ప్రస్తావించలేదని తెలిపింది. దీంతో ఆయన ప్రచారం ఆసాంతం విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలతో సాగాయని చెప్పింది. మోడీ పాలనలో దశాబ్ద కాలం పాటు మైనారిటీలపై వివక్ష, దాడులు కొనసాగినప్పటికీ ప్రధానితో పాటు ఇతర బీజేపీ నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు మానలేదు. దీంతో ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలపై వేధింపులు మరింతగా పెరిగిపోయాయి.

మోడీ హయాంలో పెరిగిన దాడులు

బీజేపీ నేతలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, పౌర-రాజకీయ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ సంప్రదాయాలను తుంగలో తొక్కారని హెచ్‌ఆర్‌డబ్ల్యు విమర్శించింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశంలోని రచయితలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. దుకాణాలపై యజమానులు తమ పేర్లను ప్రదర్శించాలంటూ కన్వర్ యాత్రకు ముందు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు జారీ చేసిన ఆదేశాలు అగ్నికి ఆజ్యం పోశాయి. గోవధ ఆరోపణల నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లో ఎంపిక చేసుకున్న వ్యక్తుల ఆవాసాలు, దుకాణాలపై దాడులు చేశారు. వాటిని కూల్చివేశారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల దాడులు పెచ్చుమీరిపోయాయని హెచ్‌ఆర్‌డబ్ల్యు తెలిపింది. మోడీ ప్రభుత్వం తన వివక్షాపూరిత విధానాలకు స్వస్తి చెప్పాలని, మైనారిటీలపై జరుగుతున్న దాడులపై చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని హెచ్‌ఆర్‌డబ్ల్యు ఆసియా డైరెక్టర్ పియర్సన్ సూచించారు.

ఇజ్రాయిల్‌పై దాడి విషయంలో వెనుకడుగు వుండదు

స్పష్టం చేసిన ఇరాన్ నేత ఖమేని

టెహరాన్ : ఇజ్రాయిల్‌పై దాడి విషయంలో ఎలాంటి తిరోగమనం లేదా రాజీ వుండబోదని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని స్పష్టం చేశారు. హమాస్ రాజకీయ విభాగం చీఫ్ హనియె హత్య నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగిన వేళ ఆయన దీనిపై స్పందిస్తూ, ఒకవేళ అలాంటి తిరోగమన వైఖరి తీసుకుంటే 'దైవం ఆగ్రహిస్తుంది' అని వ్యాఖ్యానించారు. టెహరాన్‌లో అధికార పర్యటనలో వున్న సమయంలో హనియె హత్య చోటు చేసుకుంది. ఇజ్రాయిల్‌పై తిరుగుబాటు ప్రణాళికలను పున:పరిశీలించుకోవాలంటూ ఇరాన్‌పై ఒత్తిళ్లు తీసుకు రావడాన్ని 'శత్రువు సాగిస్తున్న మానసిక యుద్ధం'గా ఖమేనీ అభివర్ణించారు. సైనికపరంగా లేదా రాజకీయంగా లేదా ఆర్థికంగా ఎలాగైనా ఈ విషయంలో వెనుకడుగు వేస్తే దానివల్ల దేవుడికి ఆగ్రహం కలుగుతుందని, తీవ్రమైన శిక్ష విధిస్తారని హెచ్చరించారు. శత్రువుల శక్తి సామర్ధ్యాల గురించి అతిశయోక్తితో ప్రచారాలు చేసే ధోరణి దీర్ఘకాలంగా వుందని ఖమేని విమర్శించారు. 1979 ఇస్లామిక్ విప్లవ కాలం నుండి ఇరాన్‌ను దెబ్బతీయడానికి అమెరికా, బ్రిటీష్, ఇజ్రాయిల్‌లు చేసిన ప్రయత్నాలకు సంబంధించిన చారిత్రక ఉదాహరణలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ఈనాటి ఆధిపత్య శక్తుల డిమాండ్లకు తలొగ్గే ప్రభుత్వాలు, తమ దేశ బలం లేదా పరిమాణంతో సంబంధం లేకుండా తమకు గల ప్రజాబలంతో, తమ శత్రువుల నిజమైన శక్తి సామర్ధ్యాలను కచ్చితంగా అంచనా వేయగలిగినట్లతే, ఈ ఒత్తిళ్ళను ధిక్కరించగలవు' అని ఖమేని వ్యాఖ్యానించారు.

స్కిల్ యూనివర్సిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

(మొదటిపేజీ తరువాయి)

ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మెన్‌గా ఉన్నారు. ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి చైర్‌పర్సన్‌గా కొనసాగాలని కోరారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మత విభజనతో మళ్లీ చీకటి యుగం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. శాస్త్రీయ స్పృహ క్షీణించడం మతవాద ధోరణులకు చోటు కల్పిస్తుంది. ఇది జాతీయ ఐక్యత, సమగ్రతను దెబ్బతీస్తుంది' అని విజయన్ హెచ్చరించారు. అభివృద్ధిలో సమగ్ర దృక్పథం, సహజ వనరులపై అన్ని ప్రాంతాలు, వర్గాలకు సమాన హక్కులను నిర్ధారించాలని విజయన్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ అసమతుల్యత భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అణగదొక్కే ప్రమాదం ఉందని విజయన్ తెలిపారు. తిరువనంతపురం సెంట్రల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర పారామిలటరీ బలగాలు, కేరళ పోలీసులు, తమిళనాడు పోలీసులు, కేరళ ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్, కేరళ ఎక్సైజ్, జైళ్లు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో సహా అనేక విభాగాలకు చెందిన బెటాలియన్లు కవాతు నిర్వహించాయి. అలాగే ఈ వేడకల్లో వివిధ పోలీసు పతకాలను బహుకరించారు.

కోల్‌కతాలో నిరసనల హోరు

న్యూఢిల్లీ : మహిళలకు, వైద్యులకు రక్షణ కల్పించాలని నినదిస్తూ దేశవ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో ఈ నెల 14న రాత్రి కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు సహా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాయి. స్వాతంత్ర దినోత్సవం రోజున కూడా ఈ ఆందోళనలు అనేక చోట్ల చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ నెల 14న అర్ధరాత్రి (తెల్లవారితే గురువారం) కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో గుర్తు తెలియని దాదాపు 40 మంది దుండగులు లోపలికి చొరబడి విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ విధ్వంస ఘటన పట్ల ఆ రాష్ట్ర గవర్నరు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన కేసులో 9 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల ఇదే ఆస్పత్రిలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ హత్యాచారంపై దేశవ్యాప్తంగా ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మహిళ స్వేచ్ఛగా విధులు కూడా చేయలేని దుస్థితిలో ఉంటే ఇక స్వతంత్ర భారతావనికి అర్థమేంటని నిరసనకారులు ప్రశ్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది విధులను బహిష్కరించి, నిరసనలు, ఆందోళనలకు దిగారు. బుధవారం అర్ధరాత్రి కోల్‌కతాలో వందకు పైగా ప్రాంతాల్లో ప్రదర్శనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు కోల్‌కతా నగర వీధుల్లో బుధవారం అర్ధరాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 'రీ క్లెయిమ్ ది నైట్', 'మాకు న్యాయం కావాలి', రేపిస్టును ఉరి తీయండి, మహిళలను రక్షించండి అన్న నినాదాలతో ఆ ప్రాంతాలన్నీ మార్మోగాయి. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని, తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనేక ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ వారంలో అన్ని వైద్య సేవలు నిలిచిపోయాయి. బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేపట్టారు. మహిళల భద్రత కోసం చట్టాన్ని రూపొందించడంలో ఇబ్బంది ఏమిటని దేశవ్యాప్తంగా డాక్టర్లు ప్రశ్నిస్తున్నారని ఐఎంఏ జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్‌కి చెందిన ధ్రువ్ చరణ్ వ్యాఖ్యానించారు. అన్ని డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 'ఇదేమీ ఒక్క రాత్రికి సంబంధించిన విషయం కాదు. ప్రతి రాత్రి మహిళలకు స్వేచ్ఛ వుండాలి. అవసరమైతే బయటకు వెళ్లగలిగేలా వుండాలి. ఒకవేళ సాయంత్రం తమ కుమార్తె ఇంటికి రావడం ఆలస్యమైతే సురక్షితంగా వస్తుందా లేదా అనే ఆందోళన ఆడపిల్లల తల్లిదండ్రులకు భవిష్యత్తులో వుండకూడదని మరో డాక్టర్ షాలిని దత్తా వ్యాఖ్యానించారు.

వినయ విధేయ మీడియా

- హిండెన్‌బర్గ్ ఆరోపణలకు కానరాని ప్రాధాన్యత • మేమింతే అంటున్న బడా పత్రికలు

సెబీ చీఫ్‌పై ఈగ వాలనివ్వని వైనం



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఏదో అదృష్టం కలిసొస్తోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిసిన మరునాడే హిండెన్‌బర్గ్ బాంబు పేల్చింది. దానికి ఓ రెండు రోజుల ముందు హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదిక వచ్చి ఉంటే పార్లమెంట్ ఉభయసభల్లో ప్రకంపనలు ఎలా ఉండేవో ఊహించుకోండి. ప్రతిపక్ష సభ్యుల్లో ఎవరైనా అదానీ పేరు ప్రస్తావించి ఉంటే ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యేవి. అదానీ గ్రూప్ కంపెనీలపై హిండెన్‌బర్గ్ గత సంవత్సరం జనవరిలో తొలి నివేదికను బహిర్గతం చేసిన సంగతి తెలిసిందే. ఆ నివేదికలో వచ్చిన సంచలన ఆరోపణల దెబ్బకు స్టాక్ మార్కెట్ విలవిలలాడింది. అదానీ గ్రూప్ 150 బిలియన్ డాలర్లు నష్టపోయింది. హిండెన్‌బర్గ్ నివేదికలో వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని సెబీని సుప్రీంకోర్టు కోరింది. అది జరిగి సంవత్సరం దాటిపోయినా నేటి వరకూ దర్యాప్తు పూర్తి కాలేదు. ఈ సంవత్సరం మార్చి నాటికి దర్యాప్తు పూర్తి చేయాలని అత్యున్నత న్యాయస్థానం గడువు విధించినప్పటికీ సెబీలో చలనం లేదు.



ఈ నేపథ్యంలోనే హిండెన్‌బర్గ్ తాజా నివేదికను చూడాల్సి ఉంటుంది. సెబీ ప్రస్తుత ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై అది అనేక తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. అదానీ వ్యవహారాలపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తులో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉండే అవకాశం ఉన్నదని వేలెత్తి చూపింది. హిండెన్‌బర్గ్ తాజా నివేదికపై పరిశోధన జరిపేందుకు దేశంలోని మీడియా సంస్థలు కొంత సమయాన్ని, కొంత డబ్బును ఖర్చు చేసి ఉండాల్సింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో వాస్తవం ఉన్నదా లేదా అనేది నిగ్గు తేల్చి ఉండాల్సింది.

పత్రికల తీరు ఇంతే

కానీ దురదృష్టవశాత్తూ వ్యాపార పత్రికలు సహా ఆంగ్ల పత్రికలు ఆ దిశగా అడుగులు వేసినట్లు కన్పించదు. కేవలం హిండెన్‌బర్గ్ ఆరోపణలను ప్రచురించి ఊరుకున్నాయి. అది కూడా కొన్ని పత్రికలు మొదటి పేజీలో వార్తను అందించగా మరికొన్ని లోపలి పేజీలకే దానిని పరిమితం చేశాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, టెలిగ్రాఫ్ పత్రికలు మాత్రం మొదటి పేజీలో వార్తను ప్రముఖంగా ప్రచురించాయి. ది హిందూ, హిందుస్థాన్ టైమ్స్ పత్రికలు ఆ వార్తకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. లోపలి పేజీల్లో ప్రచురించి మమ అన్పించాయి. ఆ తర్వాత కూడా నివేదికపై ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక తన మొదటి పేజీలో వరుసగా కథనాలు ఇచ్చింది. కొన్ని బిజినెస్ పత్రికలు కూడా అలాగే చేశాయి.

హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త ఇచ్చిన వివరణకు మాత్రం మీడియా విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ప్రభుత్వ స్పందననూ అందించింది. అది సెబీ ప్రకటనకు డిటోలా ఉంది తప్ప అందులో వేరే ఏమీ లేదు. సెబీ, ప్రభుత్వ ప్రకటనలను కార్పొరేట్ మీడియా యథాతథంగా ప్రచురించిందే తప్ప ప్రశ్నలు ఏవీ లేవనెత్తలేదు. కొన్ని పత్రికలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేశాయి. అదానీ వ్యవహారంపై సెబీ కాకుండా మరో సంస్థ విచారణ జరపాలని హిందుస్థాన్ టైమ్స్, మింట్ తమ సంపాదకీయాలలో సూచించాయి. అయితే ఛైర్‌పర్సన్ రాజీనామా చేయాలని అవి కోరలేదు. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మాత్రం ఘాటుగానే స్పందించింది. అదానీ గ్రూపుపై విచారణకు సుప్రీంకోర్టు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయాలని, అది తన నివేదికను ఇచ్చే వరకూ సెబీ చీఫ్ తన నిర్దోషిత్వాన్ని తానే నిరూపించుకోవాలని సూచించింది. సెబీ ఛైర్‌పర్సన్ తన పదవికి రాజీనామా చేయాలని ది హిందూ పత్రిక సంపాదకీయం కోరింది. మరికొన్ని పత్రికలు అధికార, ప్రతిపక్షాల అభిప్రాయాలను పాఠకులకు అందించి వదిలేశాయి.

1992లో స్టాక్ మార్కెట్‌లో జరిగిన కుంభకోణాన్ని వెలికితీసిన సుచేతా దలాల్ అనే పాత్రికేయురాలు మాత్రం సెబీ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. స్క్రోల్, వైర్ పోర్టల్స్ కూడా సెబీ ఛైర్‌పర్సన్ వివరణలోని వాస్తవికతను తెలుసుకునే ప్రయత్నం చేశాయి.

అవంత గ్రూప్ సంస్థలకు చెందిన రూ. 678.48 కోట్లు జప్తు


న్యూఢిల్లీ : అవంత గ్రూప్‌లోని వివిధ సంస్థలకు చెందిన దాదాపు 678.48 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ తాత్కాలికంగా అటాచ్ చేసింది. మనీలాండరింగ్ చట్టం కింద అటాచ్ చేసిన ఆస్తులన్నీ హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌ల్లో భూమి రూపంలో ఉన్నాయి. ఈ సంస్థలకు చెందిన ఆస్తులు, అప్పులు గురించి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఇబిఐ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వంటి మార్కెట్ నియంత్రణ సంస్థలకు తప్పుడు సమాచారం ఇచ్చారనే ఆరోపణలతో సీబీఐ కేసు నమోదు చేసింది.

ఎస్‌బీఐ ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదయింది. సీబీఐ నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ విచారణ ప్రారంభించింది. గతంలో కూడా 14.43 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. ఈ ఏడాది జనవరిలో మాధవ్ ఆచార్య అనే కంపెనీకి కీలక ఉద్యోగిని అరెస్టు చేశారు.



మరికొంత మంది ఉద్యోగులపై విచారణ జరపుతోంది. వివిధ బ్యాంకుల నుంచి రూ. 1,307.06 కోట్ల రుణాలను పొందిన సంస్థలను వాటిని అవంతా గ్రూప్‌నకు మళ్లించారని ఈడీ ఆరోపించింది.

స్టార్ ఆటగాళ్లతో దులీప్ ట్రోఫీ కళ కళ



- కొత్త ఫార్మాట్‌లో నిర్వహణకు బీసీసీఐ సిద్ధం

ముంబయి: దేశవాళీ క్రికెట్‌లో ఒకటైన దులీప్ ట్రోఫీలో ఈసారి టీమిండియా స్టార్ ఆటగాళ్లంతా బరిలోకి దిగుతున్నారు. సెప్టెంబరు 5 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్‌లో విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అశ్విన్‌లకు మినహాయింపు లభించింది. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ సహా ప్రధాన ఆటగాళ్లందరూ బరిలోకి దిగనున్నారు.

కొత్త ఫార్మాట్‌లో...

1961లో మొదలైన దులీప్ ట్రోఫీ ఇంతకుముందు ఆరుజట్లతో జోనల్ ఫార్మాట్‌లో జరిగేది. అయితే, 2024 ఎడిషన్ నుంచి జోనల్ ఫార్మాట్‌కు స్వస్తి పలకాలని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బీసీసీఐ) నిర్ణయించిది. ఈసారి నాలుగు జట్లతో దులీప్ ట్రోఫీని నిర్వహించనుంది. నాకౌట్ మ్యాచ్‌లు లేకుండా రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించనుంది. ప్రతి జట్టు మిగిలిన అన్ని జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. అన్ని మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు విజేతగా నిలుస్తుంది. ఒక్కో మ్యాచ్ నాలుగు రోజులపాటు జరగనుంది. సెప్టెంబరు 19(చెన్నై), 27(కాన్పూర్)న బంగ్లాదేశ్‌తో ప్రారంభమయ్యే రెండు టెస్టులకు దులీప్ ట్రోఫీలో ప్రదర్శన ఆధారంగానే జట్టును ఎంపిక చేస్తామని బీసీసీఐ ప్రకటించింది.

షెడ్యూల్...

సెప్టెంబరు 5 : టీమ్-ఎ x టీమ్-బి (చిన్నస్వామి స్టేడియం, బెంగళూరు)
టీమ్-సి x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
సెప్టెంబరు 12 : టీమ్-ఎ x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
టీమ్-బి x టీమ్-సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
సెప్టెంబరు 19 : టీమ్-బి x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
టీమ్-ఎ x టీమ్-సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
(గమనిక: మ్యాచ్‌లన్నీ ఉ.9.30గం॥లకు ప్రారంభమౌతాయి)

పారిస్ పారా ఒలింపిక్స్‌కు అర్షద్, నారాయణ



పారిస్ : ఈనెల 28నుంచి పారిస్ వేదికగా జరిగే పారా ఒలింపిక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అర్షద్ షేక్, కె. నారాయణ ప్రాతినిధ్యం వహించనున్నారు. అథ్లెటిక్స్ విభాగంలోని సైక్లింగ్‌లో అర్షద్ షేక్ బరిలోక దిగుతుండగా.. రోయింగ్‌లో కె. నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఆసియా రోడ్ పారా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ ఎలైట్ వ్యక్తిగత ట్రయల్ సి-2లో రజత పతకం సాధించి అర్షద్ పారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. అంతకుముందు ఆసియా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ సి-2 కేటగిరీ 15కి.మీ. స్క్రాచ్ ఫైనల్లో స్వర్ణం కూడా సాధించాడు. అర్షద్ జమ్ము కాశ్మీర్‌లో మందుపాతర పేలుడు కారణంగా భారత ఆర్మీలో ఉన్న నారాయణ తన ఎడమకాలు మోకాలి క్రింది భాగాన్ని కోల్పోయాడు. ఇక నారాయణ 2022 హాంగ్జౌ వేదికగా జరిగిన పారా ఆసియా క్రీడల్లో పిఆర్-3 మిక్స్‌డ్ డబుల్స్ స్కల్స్‌లో రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యాడు. పారాలింపిక్స్ పారిస్ వేదికగా ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరగనున్నాయి.


రియల్ మాడ్రిడ్‌కు తొలి టైటిల్



మాంచెస్టర్: ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు కిలియన్ ఎంబాపే ప్రాతినిధ్యం వహించిన రియల్ మాడ్రిడ్ క్లబ్ తొలి టైటిల్ సాధించింది. బుధవారం జరిగిన యూఈఎఫ్ఏ సూపర్ కప్ ఫైనల్లో రియల్ మాడ్రిడ్ క్లబ్ 2-0గోల్స్ తేడాతో అట్లాంటాపై విజయం సాధించింది. దాంతో ఎంబాపే.. 'అది నిజంగా గొప్ప రాత్రి. నాకైతే చాలా గొప్ప క్షణం. అన్నిటికంటే ముఖ్యమైనది మాడ్రిడ్ తరఫున మేము టైటిల్ గెలిచాం. నాకు చాలా సంతోషంగా ఉంది. మ్యాచ్‌లో నేను గోల్ కొట్టడం ఇంకా తృప్తినిచ్చింది. నాలాంటి స్ట్రయికర్‌కు అది చాలా ప్రధానం. ఏది ఏమైనా ఈ జట్టుతో ఆడడం చాలా బాగుంది. జట్టుగా మరింత పరిణితి చెందడం ఎంతో ఇంపార్టెంట్. ఎందుకంటే జట్టగానే కదా మేము గెలిచేది' అని ఎంబాబే తెలిపాడు. ప్రపంచ ఫుట్‌బాల్‌లో సంచలనంగా మారిన ఎంబాపే 2007లో మొనాకో క్లబ్ నుంచి పారిస్ సెయింట్ జర్మనీ చేరాడు. అప్పటి నుంచి ఏడేండ్లు ఆ క్లబ్‌కు ఆడాడు. పిఎస్‌జి తరఫున 306 మ్యాచ్‌లు ఆడిన ఎంబాపే 255గోల్స్ కొట్టడమే కాకుండా 108గోల్స్ చేయడంలో సహచరులకు సహాయం చేశాడు. కొత్త సీజన్‌కు ముందు పిసిజితో ఏడేళ్ల బంధానికి ఎంబాపే బై బై చెప్పేశాడు.

ఆ మ్యాజిక్ ఏమైంది?


'మిస్టర్ బచ్చన్'లో రవితేజ


'డబుల్ ఇస్మార్ట్'లో రామ్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రేజీ కాంబినేషన్‌లో రూపొందిన 'మిస్టర్ బచ్చన్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చాయి. క్రేజీ కాంబోలో ఈ సినిమాలు రూపొందడంతో సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

'షాక్', 'మిరపకాయ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత రవితేజ, హరీష్ శంకర్ కలయికలో తెరకెక్కిన చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఇది బాలీవుడ్‌లో అజయ్‌దేవగన్ నటించిన 'రైడ్' చిత్రానికి రీమేక్‌గా రూపొందింది. రీమేక్‌లను హిట్ సినిమాలుగా మలచటంలో దర్శకుడు హరీష్‌శంకర్ దిట్ట. దీనికి 'గబ్బర్‌సింగ్', 'గద్దలకొండ గణేష్' చిత్ర విజయాలే ప్రత్యక్ష ఉదాహరణ.

అయితే ఒరిజినల్ 'రైడ్' చిత్రంలోని లైన్‌ని మాత్రమే తీసుకుని దర్శకుడు హరీష్‌శంకర్ తనదైన శైలిలో ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశాడు. నిజాయితీగల ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌గా రవితేజ తన మార్క్ యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసినప్పటికీ, కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అందాలు, హరీష్‌శంకర్ శైలి డైలాగ్స్, కళ్ళు చెదిరే విజువల్స్, రిచ్ నిర్మాణాత్మక విలువలు, వినసొంపైన సంగీతం.. ఉన్నప్పటికీ కథలో బలమైన కంటెంట్ లేకపోవడం బిగ్గెస్ట్ మైనస్ అయ్యింది. మాతృకలోని ఆత్మ మిస్ కావడంతోపాటు పేలవంగా పేర్చుకుంటూ పోయిన సన్నివేశాలతో సినిమా అందర్నీ నిరాశపర్చింది. ఇక 'డబుల్ ఇస్మార్ట్' విషయంలోనూ ఇదే పంథా నడిచింది.


పూరి జగన్నాథ్


హరీష్ శంకర్

రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా విశేష ప్రేక్షకాదరణతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీనికి సీక్వెల్‌గా ఇదే కాంబోలో 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. అయితే ఈ సినిమా కూడా కథ విషయంలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. దీనికీ కారణం ఒకటే..బలమైన కంటెంట్ లేకపోవడమే. 'ఇస్మార్ట్‌శంకర్'లో రామ్ నట విశ్వరూపాన్ని చూశాం. ఇందులోనూ ఆయన పాత్ర తీరుతెన్నులు అదే స్థాయిలో ఉన్నాయి. రామ్ తన నటనతో మరోమారు స్క్రీన్‌పై మ్యాజిక్ చేశాడు. ఇక ఇందులోనూ నాయిక కావ్యాథాపర్ అందాలు, పూరి మార్క్ డైలాగులు, సాంకేతిక నిపుణుల పని తీరు బాగున్నప్పటికీ కథలోని లోపం కారణంగా రంజింపజేయ లేకపోయింది. 'మిస్టర్ బచ్చన్', 'డబుల్ ఇస్మార్ట్' ఈ రెండు సినిమాల విషయంలో ఉన్న కామన్ పాయింట్ ఒకటే.. పేలవమైన కథా, కథనాలు.

ఈ విషయంలో దర్శకులు పూరి జగన్నాథ్, హరీష్‌శంకర్ కథలపై పూర్తి కసరత్తు చేయకుండా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో సినిమాలను చేశారని ఫలితం తేల్చి చెప్పింది. దీంతో వీరి గత సినిమాల్లో కనిపించిన హిట్ మ్యాజిక్ వీటిల్లో అసలు కనిపించకుండా పోవడంతో అటు దర్శక, హీరోల అభిమానులకు, ఇటు ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.

- రెడ్డి హనుమంతరావు

నవచిత్రం

జీరోగా విజయ్ రాజా

శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా హీరోగా లక్ష్మీనారాయణ.సి దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామా రూపొందుతోంది. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాని సాయి విలా సినిమాస్ బ్యానర్ పై ఆర్.లక్ష్మణ్ రావు, ఆర్.శ్రీను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి 'జీరో' అనే ఆసక్తికర టైటిల్‌ని ఖరారు చేసిన మేకర్స్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. నటుడు, రచయిత తనికెళ్ళ భరణి ఈ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"జీరో' గ్లింప్స్ చూశాను. చాలా బావుంది. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ చాలా ఎమోషనల్‌గా తీశారు. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా నిర్మించారు' అని అన్నారు.

"జీరో' గ్లింప్స్ నాకు చాలా నచ్చింది. సాయి కార్తిక్ చాలా మంచి పాటలు ఇచ్చారు. సినిమా చాలా బావొచ్చింది' అని శివాజీ రాజా చెప్పారు. హీరో విజయ్ రాజా మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం అందరం చాలా కష్టపడ్డాం' అని చెప్పారు. 'మన స్పోర్ట్స్‌లో ఉండే పాజిటివ్స్, నెగిటివ్స్‌ని బేస్ చేసుకొని ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమాని తీశాం' అని డైరెక్టర్ లక్ష్మీనారాయణ చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఇది మా ప్రొడక్షన్ నెంబర్ 2. ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉంది' అని తెలిపారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886